
మంగళవారం 11, నవంబర్ 2025
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

50 ఎంఎస్ఎంఈ పార్కులకు శ్రీకారం
నేడు కనిగిరినుంచి వర్చువల్‌గా ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

6

తెలుగు సాహితీలోకానికి తీరని లోటు
అందెశ్రీ మృతిపై సీఎం నివాళి

5

# రూ.లక్ష కోట్ల పెట్టుబడులు



- ప్రతిపాదనలకు మంత్రిమండలి గ్రీన్ సిగ్నల్
- పలు సంస్థలకు భూకేటాయింపులకూ ఓకే
- ఇక ప్రతి మండలంలో వర్క్ స్టేషన్లు..
- వర్క్ స్టేషన్లు పెట్టేవారికి ప్రభుత్వం ఆర్థిక సాయం
- క్వాంటం కంప్యూటింగ్‌కు ఏపీ కేంద్రస్థానం
- విశాఖలో ఐటీ పార్క్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్
- ఉండవల్లి వద్ద ఫ్లడ్ పంపింగ్ స్టేషన్ -2కి ఓకే
- సీఐఐ సమ్మిట్‌లోనే సింగపూర్‌తో ఒప్పందాలు
- డేటా లేక్ ప్రాజెక్టుపై 'టాటా'కు క్లియరెన్స్
- అజెండాలోని 70 అంశాలపై చర్చ, ఆమోదం
- కేబినెట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

2



## విశాఖకు.. ఎకనామిక్ మాస్టర్ ప్లాన్

- ఆర్థిక ప్రాంత అభివృద్ధిపై సర్కారు స్పెషల్ ఫోకస్
- క్లస్టర్లుగా ఈ ప్రాంత ప్రాజెక్టుల అభివృద్ధికి బ్లూప్రింట్
- వీఈఆర్‌కు అవసరమైన పాలసీల రూపకల్పన
- విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై సమీక్షలో సీఎం చంద్రబాబు

3

## ముందు అవగాహన... తర్వాతే చలానా

- ట్రాఫిక్ నిబంధనల్లో సరికొత్త విధానం అమలు
- ప్రమాదాలు, తొక్కిసలాటల నివారణపై బిగ్ ఫోకస్

3



- ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు

## వందేమాతరం స్ఫూర్తితో దేశాభివృద్ధికి కృషిచేద్దాం

- భారత్‌ను ప్రమోట్ చేసేలా ప్రధాని మోదీ ఆలోచనలు
- నాలుగు దశల్లో ఏడాదిపాటు వందేమాతరం 150 వసంతాల వేడుకలు
- వందేమాతరం 150 వసంతాల ఆరంభోత్సవంలో ముఖ్యమంత్రి పిలుపు
- ప్రజలతో కలిసి వందేమాతర గేయాన్ని ఆలపించిన చంద్రబాబునాయుడు

4

## పీఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

- పుట్టపర్తికి ప్రధాని మోదీ రాకపై సీఎం సమీక్ష
- రాష్ట్రపతి ముర్ము పర్యటనపైనా భద్రతా జాగ్రత్తలు
- మహాసమాధి దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు
- శతజయంతి వేడుకలపై సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

5

## నిరుపేదకు నీడనివ్వాలి

- గృహ సదుపాయం కల్పించే బాధ్యత మంత్రులు, ఎమ్మెల్యేలదే
- త్వరితగతిన రెవిన్యూ సమస్యల పరిష్కారానికి కృషి
- కేబినెట్ భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు

5

టార్గెట్ ట్రిలియన్ డాలర్లు

# కసిగా పెట్టుబడుల వేట..!



- వేగం మా ప్రత్యేకత
- రాష్ట్రాలు పోటీ పడితే చివరికి గెలిచేది ఇండియానే
- మేమంతా సీఎం చంద్రబాబు నేతృత్వంలో పనిచేస్తున్న క్షిపణులం
- జాతీయ మీడియాలో సంచలనంగా మారిన మంత్రి లోకేష్ ఇంటర్వ్యూ
- మా రాష్ట్రానికీ లోకేష్‌లాంటి మంత్రి కావాలంటూ సోషల్ మీడియాలో నెటిజన్ల పోస్ట్‌లు

7

## తిరుమల పవిత్రతను మంటగలిపారు

- నెయ్యి కల్తీని సిట్ నిర్ధారించింది
- ఇది హిందువుల విశ్వాసాలపై ఉద్దేశపూర్వక దాడి
- దోషులు తప్పించుకోలేరు : ఎక్స్‌లో మంత్రి లోకేష్

అమరావతి (చైతన్యరథం): తిరుమల శ్రీవారి ప్రసాదాల తయారీకి వినియోగించిన నెయ్యిలో కల్తీ జరిగిన దారుణాన్ని సుప్రీంకోర్టు నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నిర్ధారించిందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు. ఇది కేవలం నెయ్యి కల్తీ మాత్రమే కాదు. హిందువుల విశ్వాసాలపై ఉద్దేశపూర్వకంగా జరిగిన దాడి. మన నమ్మకాలను అపవిత్రం చేయడం. భారత ఆత్మపై జరిగిన ఘోరమైన నేరం. తిరుమల పవిత్రతతో ఆటలాడిన వారు మూల్యం చెల్లించక తప్పదు. దోషులు ఎంతటివారైనా చట్టం నుంచి తప్పించుకోలేరని మంత్రి లోకేష్ ఉద్ఘాటించారు.

# ఢిల్లీలో భారీ పేలుడు

- 10 మంది మృతి, 30 మందికి గాయాలు
- రెడ్ సిగ్నల్ వద్ద ఆగిన కారునుంచి పేలుళ్లు
- పోలీసుల అదుపులో కారు యజమాని
- కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ప్రధాని ఫోన్
- ఆసుపత్రిలో క్షతగాత్రులకు అమిత్ షా పరామర్శ

8







### దిగ్భ్రాంతికరం.. బాధాకరం - సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు సంభవించింది. ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో కారులో పేలుడు చోటుచేసుకున్న ఘటనలో 10మంది మృతి చెందారు. 24మంది గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఎల్ఎన్‌పీ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. పేలుడు దాటికి మృతదేహాలు ఛిద్రమయ్యాయి. పేలుడు ఘటన సమాచారం తెలుసుకున్న సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఘటనలో పదిమంది మృత్యువాత పడ్డారన్న సమాచారం తీరని బాధకు లోను చేసిందన్నారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. "ఢిల్లీలో చోటుచేసుకున్న పేలుడు ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. పలువురు ప్రాణాలు పోగొట్టుకున్న సమాచారం తీవ్రమైన బాధకు లోనుచేసింది. ప్రియమైన వారిని కోల్పోయిన వారి కుటుంబాలకు నా బాధాతప్త సంతాపం తెలియచేస్తున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను. విపత్కర సమయంలో బాధితులు, వారి కుటుంబాలు ధైర్యంగా ఉండాలని కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు.

### మంత్రి లోకేష్ దిగ్భ్రాంతి

ఢిల్లీలో జరిగిన భారీ పేలుడు ఘటనపై విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ వార్త విని తీవ్రంగా కలత చెందానన్నారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తన ఆందోళన మొత్తం బాధితులు, వారి కుటుంబ సభ్యుల గురించేనన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆ ప్రాంత ప్రశాంతత, అక్కడి ప్రజల భద్రత కోసం ప్రార్థిస్తున్నానని ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు.

చైతన్యరథం



# రూ.లక్ష కోట్ల పెట్టుబడులు

- ప్రతిపాదనలకు మంత్రిమండలి గ్రీన్ సిగ్నల్
- పలు సంస్థలకు భూకేటాయింపులకూ ఓకే
- ఇక ప్రతి మండలంలో వర్క్ స్టేషన్లు..
- వర్క్ స్టేషన్లు పెట్టేవారికి ప్రభుత్వం ఆర్థిక సాయం
- క్వాంటం కంప్యూటింగ్‌కు ఏపీ కేంద్రస్థానం
- విశాఖలో ఐటీ పార్క్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్
- ఉండవల్లి వద్ద ఫ్లడ్ పంపింగ్ స్టేషన్ -2కి ఓకే
- సీఐఐ సమ్మిట్‌లోనే సింగపూర్‌తో ఒప్పందాలు
- డేటా లేక్ ప్రాజెక్టుపై 'టాటా'కు క్లియరెన్స్
- అజెండాలోని 70 అశాలపై చర్చ, ఆమోదం
- కేబినెట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి




అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపినట్టు మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు. క్వాంటం కంప్యూటింగ్ విధానానికి క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఆమోదించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలను సచివాలయ నాల్గవ భవనం ప్రచార విభాగంలో సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు. కేంద్ర ప్రభుత్వ పాలసీలతో ఇంటిగ్రేట్ చేసుకుంటూ అనేక నూతన పాలసీలను రూపొందించిన ఫలితంగా ప్రపంచంలోని అనేక దిగ్గజాలు రాష్ట్రంవైపు చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం క్యాబినెట్ సమావేశంలో అనేక నిర్ణయాలు తీసుకున్నట్టు మంత్రి పార్థసారథి వెల్లడించారు. దాదాపు మూడున్నర గంటలపాటు సాగిన మంత్రిమండలి సమావేశంలో.. అజెండాలోని 70 అంశాలపై చర్చించారు. క్వాంటం కంప్యూటింగ్ సంస్థలు, నిపుణులు, క్వాంటం కంప్యూటింగ్ విడిభాగాల సంస్థలకు ఏపీ కేంద్రంగా మారుతోందని మంత్రి స్పష్టం చేస్తూ.. బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించడమే క్వాంటమ్ కంప్యూటింగ్ మిషన్ లక్ష్యమన్నారు. 5 వేలమంది నిపుణులు, స్టార్టప్‌లు రాష్ట్రానికి వస్తాయని అంచనా వేస్తున్నట్టు మంత్రి వెల్లడించారు.

దాదాపు లక్ష కోట్ల పెట్టుబడులు వచ్చే ప్రతిపాదనలను ఏపీ క్యాబినెట్ ఆమోదించింది. క్వాంటం కంప్యూటింగ్ విధానానికి క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇస్తూ.. నేషనల్ క్వాంటం మిషన్‌తో మేధావులను అనుసంధానించుకుంటూ సాగే విధానం అమలుకు ఆమోదం తెలిపింది. క్వాంటం కంప్యూటింగ్ విడిభాగాలు తయారు చేసే సంస్థలు, నిపుణులకు ఏపీని కేంద్రంగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది. క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడంవల్ల, స్టార్టప్‌లు పెద్దఎత్తున రాష్ట్రానికి వస్తాయని మంత్రిమండలి ఆశాభావం వ్యక్తం చేసింది. ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడమే క్వాంటం కంప్యూటింగ్ మిషన్ అమలు లక్ష్యంగా నిర్దేశించింది. 5 వేలమందికి పైగా నైపుణ్యం కలిగిన నిపుణులు రాష్ట్రానికి రానున్నారని అంచనా వేస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ అనుసంధాన స్పేర్ వర్క్ స్టేషన్లు ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.

ప్రతి మండలంలో 20 నుంచి 30 వర్క్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయిస్తూ.. వర్క్ స్టేషన్లను ఏర్పాటు చేసేవారికి ప్రభుత్వ ఆర్థిక సాయం అందించాలన్న ప్రతిపాదనను మంత్రిమండలి ఆమోదించింది. అలాగే, విశాఖలో పలు ఐటీ సంస్థల ఏర్పాటు ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విశాఖలో రియాల్టీ లిమిటెడ్.. 30 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఐటీ పార్క్ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. విశాఖలో రహేజా సంస్థ పరిశ్రమ ఏర్పాటుకు, రుషికొండ, కాపులుప్పాడలో పలు పరిశ్రమల ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. తిరుపతి, ఓర్వకల్‌లో పలు పరిశ్రమల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదిస్తూ.. ఓర్వకల్లు డ్రోన్ సిటీలో 50 ఎకరాల్లో డెడికేటెడ్ డ్రోన్ ఇండస్ట్రియల్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బిర్లా గ్రూప్‌నకు నెల్లూరులో ఫైబర్ సిమెంట్ ప్లాంట్ ఏర్పాటు కోసం భూమి కేటాయింపు ప్రతిపాదనను మంత్రిమండలి ఆమోదించినట్టు మంత్రి పార్థసారథి వెల్లడించారు. ఓర్వకల్లులో సిగాచి ఇండస్ట్రియల్ లిమిటెడ్ సింథటిక్ ఆర్గానిక్ ప్లాంట్ కోసం 100 ఎకరాల భూమి కేటాయింపునకు ఓకే చెప్పింది.

నెల్లూరులో ఫైబర్ సిమెంట్ ప్లాంటు కోసం బిర్లా గ్రూప్‌నకు భూమి కేటాయింపు, అనకాపల్లి జిల్లాలో డోస్కో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు 150 ఎకరాల భూమి కేటాయింపు, కృష్ణా జిల్లా బాపులపాడులో 40 ఎకరాల్లో వేద ఇన్నోవేషన్ పార్క్ ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. సుగుణ గ్రూప్ ఆధ్వర్యంలో అనంతపురంలో టీఎంటీ బార్స్ తయారు చేసే ప్లాంట్ కోసం 300 ఎకరాల భూమి కేటాయింపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అసైన్డ్ భూముల (బదిలీ నిషిద్ధ) చట్టం సవరణ బిల్లుకు ఆమోదం తెలుపుతూ.. అసైన్డ్ భూములను అవసరాల కోసం 99 ఏళ్లపాటు లీజుకు ఇచ్చేందుకు వీలు కల్పిస్తూ సవరణ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఏపీ విమానాశ్రయాల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్‌కు.. హడ్కో ద్వారా బ్యాక్-టు-బ్యాక్ రుణ మద్దతు అందించడానికి ఏపీఎంబీ బోర్డు తీర్మానం, ఏపీఏడీసీఎల్ కోసం ఆర్థిక సహాయం అందించేందుకు 'లెటర్ ఆఫ్ కంఫర్ట్' జారీ చేసే అధికారం ఇవ్వడానికి, అలాగే సహాయక ప్రభుత్వ సంస్థ ద్వారా ఏదైనా లోటు ఏర్పడితే చెల్లింపులు చేసే హామీతో ప్రభుత్వ 'లెటర్ ఆఫ్ కంఫర్ట్' జారీ చేయడానికి అనుమతి ఇచ్చేందుకు చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. కుప్పం, దగదర్తిలో విమానాశ్రయాల ఏర్పాటుకు వెయ్యి కోట్లు రుణం తీసుకునేందుకు హామీ ఇవ్వాలని నిర్ణయించింది.

విశాఖలో జరగనున్న పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌కు సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందం ప్రతిపాదనను ఆమోదించింది. 14-15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించనున్న 30వ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ సందర్భంగా పర్యావరణ అనుకూల పట్టణ పరిపాలన, డిజిటల్ పరిపాలన, రియల్-టైమ్ పరిపాలన, మానవ వనరుల అభివృద్ధి, సుస్థిర ఆర్థిక అభివృద్ధి రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సింగపూర్ ప్రభుత్వం మధ్య సంస్థాగత సామర్థ్యాలను పెంపొందించేందుకు అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడానికి మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అమరావతి క్యాపిటల్ సిటీలో ముఖ్యమైన మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేయడానికి ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ నుంచి రూ.1,500 కోట్ల రుణం పొందేందుకు సీఆర్‌డీఏ కమిషనర్‌కు అనుమతి ఇచ్చేందుకు చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

అమరావతిలో ఉండవల్లి వద్ద మరో పంపింగ్ స్టేషన్ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అమరావతిలో ఉండవల్లి వద్ద ఫ్లడ్ పంపింగ్ స్టేషన్-2 (సామర్థ్యం 8400 క్యూసెక్స్) డిజైన్, నిర్మాణం, పరీక్ష మరియు కమీషనింగ్, అలాగే పదిహేనేళ్ల నిర్వహణకు రూ.595.01 కోట్లకు పరిపాలన ఆమోదం ఇచ్చేందుకు, ఈ పనులకు ప్రపంచ బ్యాంక్, ఎడీబీ బ్యాంక్ ద్వారా నిధులు సమకూర్చి టెండర్లు ఆహ్వానించేందుకు చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

కృష్ణయ్యపాలెం, వెంకటపాలెం, పెనుమాకలో రోడ్లు, డ్రైనేజీలు, సదుపాయాల కల్పనకు రూ.1863 కోట్లతో కాంట్రాక్ట్ ఇచ్చేందుకు మంత్రిమండలి అంగీకరించింది. జీవిత ఖైదు పడిన ముగ్గురు ఖైదీ (మధిరి సువర్ణ రాజు, కటికిరెడ్డి నాగేశ్వరరావు, వడ్డే శ్రీనివాసులు)లకు క్షమాభిక్ష ప్రసాదించే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జీవిత ఖైదీలకు ప్రత్యేక ఉపశమనం కల్పించినపుడు పునరావాసం, సమాజంలో తిరిగి విలీనమయ్యే అవకాశం పెరుగుతుందని మంత్రిమండలి అభిప్రాయపడింది.

సంతమాగలూరులో 1000 ఎకరాల స్థలంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదిస్తూ.. కర్నూలు జిల్లా హొళగుంద, ఆలూరులో 2 మెగావాట్‌ల సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎపీపీఎఫ్‌సీఎల్‌కు పలు సంస్థల ద్వారా రూ.5 వేల కోట్ల రుణాలు పొందేందుకు క్యాబినెట్ ఆమోదిస్తూ.. ధర్మవరం ప్రాంతంలో "మెగా హ్యాండ్‌లూమ్ క్లస్టర్" ఏర్పాటుకు 9.84 సెంట్ల ప్రభుత్వ భూమిని మార్కెటింగ్ శాఖ నిర్ణయించిన దాని ప్రకారం నెలకు రూ.10,000/- స్థిర అద్దె చెల్లింపుతో 25 ఏళ్లకు యాజమాన్య హక్కులు బదిలీ చేయకుండా హ్యాండ్‌లూమ్ శాఖకు అద్దెకు ఇచ్చే ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. దీనివల్ల ధర్మవరం ప్రాంతంలోని పేద చేనేత కార్మికుల అభ్యున్నతి, స్థిరమైన అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని మంత్రిమండలి అభిప్రాయపడింది. రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ డేటా లేక్ ప్రాజెక్ట్ యొక్క డిజైన్, అభివృద్ధి, అమలు, ఆపరేషన్లు, నిర్వహణకు సిస్టమ్ ఇంటిగ్రేటర్‌గా నియామకానికి మెస్సర్స్ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ మూడేళ్ల కాలానికి షెడ్యూల్ విలువ రూ.181కోట్లమేర కోట్ చేసిన సింగిల్ బిడ్ ఆమోదానికి చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులు, కౌలు రైతులకు ఆర్థిక సాయం కింద రాష్ట్రం రూ.14 వేలు, కేంద్రం రూ.6 వేలు ఇచ్చే ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనివల్ల -రాష్ట్రవ్యాప్తంగా రైతుల సంక్షేమానికి ప్రాముఖ్యత దక్కుతుందని, ఈ పథకం హామీ ఇవ్వబడిన ఆదాయ మద్దతును అందించడం ద్వారా సాగు, జీవనోపాధి అవసరాలను తీర్చడానికి వీలు కలిగి వ్యవసాయ కుటుంబాలను బలోపేతం చేయడానికి అవకాశం ఉంటుందని మంత్రిమండలి అభిప్రాయపడింది. 2025-26 ఖరీఫ్‌లో కనీస మద్దతు ధర కింద వరి ప్రొక్యూర్‌మెంట్ ఆపరేషన్ల కోసం ఏపీఎస్‌సీఎస్సీఎల్‌కు ప్రభుత్వ గ్యారెంటీ గరిష్ఠ పరిమితిని రూ.39,000 కోట్ల నుంచి రూ.44,000 కోట్లకు పెంచేందుకు చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

తిరుపతి రూరల్ వావిలాల గ్రామంలో 2 ఎకరాలను టీడీపీ పార్టీ కార్యాలయం నిర్మాణానికి లీజు ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 2.0లో 100 ఎకరాల భూమిని ఎపీ టిడ్కోకి ఇచ్చే ప్రతిపాదనకు ఓకే చెప్పింది. మచిలీపట్నం సమీపం మాచవరంలో 1.60 ఎకరాల భూమిని తెలుగుదేశం పార్టీ కృష్ణ జిల్లా శాఖకు కేటాయింపునకు ఆమోదం తెలిపింది. నియోజకవర్గాల్లో పార్టీ కార్యాలయాలకు ఇచ్చిన భూమిని లీజు 33నుంచి 66 లేదా 99ఏళ్లకు పెంచే సవరణకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రెవెన్యూ వ్యవస్థలో ఫిర్యాదులు లేకుండా పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రిమండలిని ఆదేశించారని మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. మొంథా తుఫానులో ప్రజా ప్రతినిధులు కష్టపడి పనిచేశారని సీఎం చంద్రబాబు కితాబునిచ్చారన్నారు.

# ముందు అవగాహన... తర్వాతే చలానా

- ట్రాఫిక్ నిబంధనల్లో సరికొత్త విధానం అమలు
- ప్రమాదాలు, తొక్కిసలాటల నివారణపై బిగ్ ఫోకస్
- ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు





అమరావతి (చైతన్య రథం): రోడ్డు ప్రమాదాల నివారణపై పూర్తిస్థాయిలో ఫోకస్ పెట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. నిబంధనల ఉల్లంఘనలపై అవగాహన కల్పించిన తర్వాతే చలానా విధించే అంశాన్ని పరిశీలించాలని స్పష్టం చేశారు. సచివాలయంలో సోమవారం ఆర్టీజీఎస్‌పై ముఖ్యమంత్రి సమీక్షించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారికి దాని ఆవశ్యకతను వివరించాలని సూచించారు. భారీఎత్తున చలానాలు వేయాలన్న అధికారుల ప్రతిపాదనలను సీఎం సున్నితంగా తిరస్కరించారు. చలానాలు వేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం సరికాదన్నారు. ఈక్రమంలో హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడంవల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. ముందుగా హెల్మెట్లు, సీట్ బెల్ట్ లేకుండా వాహనాలు నడిపే వారికి అవగాహన కల్పించడంతోపాటు... వారు నిబంధనలను ఉల్లంఘిస్తున్నారనే విషయాన్ని వారి ఫోన్లకు మెసేజీలు పంపాలని సూచించారు. ఆ తర్వాత కూడా వారి నిబంధనలు ఉల్లంఘిస్తుంటే అప్పుడు చలానాలు వేయాలని స్పష్టం చేశారు. దీనివల్ల నిబంధనలు ఉల్లంఘించిన వారికి తాను తప్పు చేసినందువల్లే చలానాలు వచ్చాయనే భావన కలుగుతుందని సూచించారు. ఇందులో కేరళ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఇటీవల కాలంలో జరిగిన వరుస రోడ్డు ప్రమాదాలు, తొక్కిసలాట, అగ్ని ప్రమాదాలువంటి అంశాలను సీఎం ప్రస్తావించారు. ఇలాంటివి జరగకుండా ఉండేలా పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి... నిర్మాణాత్మక ప్రణాళిక తయారు చేయాలని నిర్దేశించారు. దీనికి సంబంధించి ఎస్‌ఓపీలను సిద్ధంచేసి వారం రోజుల్లోగా అందివ్వాలని సీఎం అధికారులను ఆదేశించారు. జన సమూహాల్లో తొక్కిసలాటలు జరగకుండా క్రౌడ్ మేనేజ్మెంట్‌ను పటిష్టంగా అమలు చేయాలన్నారు. సీసీ కెమెరాల ద్వారా రోడ్డు ప్రమాదాలను ఏమేరకు నియంత్రించగలమనే అంశాన్ని కూడా విశ్లేషించాలని చెప్పారు.

**రహదారులపై గుంతలు కన్పించకూడదు**

పాలనలో తన ప్రాధాన్యతలను ముఖ్యమంత్రి అధికారులకు వివరించారు. రాష్ట్రంలో గుంతలులేని రహదారులు, డ్రైనేజీలు, నీటి నిర్వహణ, ఉద్యోగ, ఉపాధి కల్పన, పంటలకు మద్దతుధర... ఇవే తన ప్రాధాన్యతలని స్పష్టంగా చెప్పారు. అధికారులు ఈ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రాధాన్యతలకు అనుగుణంగా పని చేయాలని సూచించారు. ఇప్పటికీ రోడ్లు సరిగా లేవనే ఫీడ్ బ్యాక్ వస్తోందని, అలా జరగకుండా చూసుకోవాలని చెప్పారు. గత పాలనలో రహదారుల నిర్వహణ కూడా పట్టించుకోలేదని... ఆ నిధులను వేరే కార్యక్రమాలకు మళ్లించారని.. అందువల్లే రహదారులు దారుణంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. కారణలేమైనా.. రోడ్లపై గుంతల్లేకుండా చూడాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందని... తక్షణం ఈ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇదేవిధంగా డ్రైనేజీల నిర్వహణ కూడా సరిగ్గా చేపట్టాలని... నిర్వహణ సరిగాలేక నీళ్లు నిలిచిపోయే పరిస్థితులు ఉత్పన్నం కాకూడదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జాబ్ మేళాలు నిర్వహించాలని... వాటిగురించి నిరుద్యోగ యువతకు తెలిసేలా విస్తృతంగా ప్రచారం చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇక రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని, రైతులకు సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు.

**అవినీతి ఉండకూడదు... పనితీరు మెరుగవ్వాలి**

ప్రభుత్వం అందిస్తున్న వివిధ పౌరసేవలపైనా ముఖ్యమంత్రి సమీక్షలో చర్చించారు. రిజిస్ట్రేషన్ సేవలు, పారిశుద్ధ్యం, రేషన్ పంపిణీ, దీపం-2.0 వంటి పథకాల పనితీరుపై అధికారులతో సమీక్షించారు. గతంతో పోల్చుకుంటే రిజిస్ట్రేషన్ల సేవల విషయంలో పనితీరు కొంతమేర మెరుగైందన్నారు. కొన్నిచోట్ల కొందరు అధికారుల పనితీరుపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోందని... దీన్ని సరిచేసుకునేలా ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని చెప్పారు. రెండున్నర నెలల్లో రిజిస్ట్రేషన్ సేవల్లో తాను ఆశించిన మార్పులు కన్పించాలని అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్యం విషయంలో ఎలాంటి ఫిర్యాదులు లేకుండా చూడాలన్నారు. సమీక్షా సమావేశంలో మంత్రి పార్థసారథి, సీఎస్ విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విశాఖకు.. ఎకనామిక్ మాస్టర్ ప్లాన్

- ఆర్థిక ప్రాంత అభివృద్ధిపై సర్కారు స్పెషల్ ఫోకస్
- క్లస్టర్లుగా ఈ ప్రాంత ప్రాజెక్టుల అభివృద్ధికి బ్లూప్రింట్
- వీఈఆర్‌కు అవసరమైన పాలసీల రూపకల్పన
- విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై సమీక్షలో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): శ్రీకాకుళంనుంచి కోనసీమ వరకూ ఉన్న విశాఖ ఆర్థిక ప్రాంత అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో వచ్చే పెట్టుబడులు, పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం అవసరమైన పాలసీలను రూపొందించాలని సూచనలు జారీ చేశారు. సోమవారం సచివాలయంలో జరిగిన విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై సీఎం సమీక్ష నిర్వహించారు. సమీక్షా సమావేశానికి సీఎస్ కే విజయానంద్, ఆర్థిక, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన, పర్యాటక, ఐటీ, మున్సిపల్, పరిశ్రమలు, వ్యవసాయ, ప్రణాళికా శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. వీఈఆర్ ప్రాంతం రాష్ట్రానికి గ్రోత్ హబ్‌గా తీర్చిదిద్దే అంశంపై ముఖ్యమంత్రి వివిధ శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. శ్రీకాకుళంనుంచి కోనసీమ వరకూ ఉన్న వివిధ జిల్లాలను విశాఖ ఎకనామిక్ రీజియన్‌గా అభివృద్ధి చేసే విషయంలో స్థానికంగా ఉన్న ఆర్థిక వ్యవస్థ, పెట్టుబడులు, ప్రజల జీవన ప్రమాణాలు, సుస్థిరాభివృద్ధి తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. దీనికి సంబంధించిన ఎకనామిక్ మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని సీఎం స్పష్టం చేశారు. మొత్తం ఏడు అంశాల ఆధారంగా వీఈఆర్ గ్లోబల్ ఎకనామిక్ హబ్‌గా మారుతుందని సీఎం వ్యాఖ్యానించారు. పోర్టుల ద్వారా కార్గో హ్యాండ్లింగ్‌తో పెద్దఎత్తున లావాదేవీలు జరగాల్సి ఉందన్నారు. శ్రీకాకుళం మూలపేట పోర్టునుంచి రీజియన్‌లోని కాకినాడ పోర్టు వరకూ హింటర్ ల్యాండ్‌లోని ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, ఒడిశా, మధ్యప్రదేశ్‌లాంటి ప్రాంతాలకు చెందిన కార్గోను కూడా రవాణా జరిగేలా చూడాలని సూచించారు. మూలపేట పోర్టునుంచి దుగరాజపట్నం పోర్టు వరకూ షిప్ బిల్డింగ్ కేంద్రాలు ఏర్పాటయ్యేలా చర్యలుండాలని సీఎం పేర్కొన్నారు. ప్రస్తుతం ఉత్తర దక్షిణాది రాష్ట్రాలను కలుపుతున్న ఏపీ ఇక ఈస్ట్ వెస్ట్ కారిడార్‌గానూ మారాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 12-15 మాన్యుఫాక్చరింగ్ నోడ్స్ కలిగిన ప్రాంతంగా విశాఖ ఎకనామిక్ రీజియన్ మారుతుందన్నారు.

ప్రత్యేకించి ఈ రీజియన్‌లో క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి ప్రాజెక్టులపై దృష్టి సారించాలని సీఎం సూచించారు. విశాఖలాంటి ప్రాంతాలు నెక్స్ట్ జెన్ ఐటీ డేటా సెంటర్, ఏఐ ఇన్నోవేషన్ మారుతున్నాయని.. ఈ రీజియన్‌లోని ఇతర ప్రాంతాలు జాతీయ, అంతర్జాతీయ హెల్త్ కేర్ హబ్‌గా మార్చాల్సి ఉందన్నారు. అలాగే ప్రణాళికాబద్ధంగా పట్టణీకరణ- హౌసింగ్ ప్రాజెక్టులు రావాల్సి ఉందన్నారు. పట్టణ ప్రాంతాల్లో స్లమ్ క్లస్టర్ రీడెవలప్మెంట్ కోసం ప్రత్యేకంగా విధానాన్ని తీసుకురావాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**సుస్థిరాభివృద్ధికి దీపస్థంభంగా విశాఖ రీజియన్**

విశాఖ ఎకనామిక్ రీజియన్ ప్రాంతంలో 100నుంచి 115 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చేందుకు ఆస్కారం ఉందని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు ప్రకటించిన వివిధ ప్రాజెక్టుల ద్వారా 15 బిలియన్ డాలర్లమేర, ప్రైవేటు కార్పొరేట్లు, సంస్థల ద్వారా 85 బిలియన్ డాలర్లమేర పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నట్టు సీఎం తెలిపారు. ఈ ప్రాంతంలోని పోర్టులను రైల్వే లైన్లతో అనుసంధానం చేయనున్నట్టు వెల్లడించారు. త్వరలోనే ఈ మార్గంలో రైల్వేమార్గాలు నాలుగు లేన్లుగా విస్తరించేందుకు కేంద్రం ప్రణాళికలు చేస్తోందన్నారు. ఈ జిల్లాల్లో వచ్చే ప్రాజెక్టులను క్లస్టర్ అప్రోచ్‌తో ప్రాజెక్టులను గుర్తించి అభివృద్ధి చేయాలని ఆయా శాఖల అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. స్టేట్ హెల్త్ కేర్ పాలసీతో మెడికల్ టూరిజంను లింక్ చేయాలని సూచనలు చేశారు. ఇదే తరహాలో వివిధ పాలసీలను ఆయా ప్రాజెక్టులకు అనుసంధానించాలన్నారు. మరోవైపు సీఎం అధ్యక్షతన విశాఖ ఎకనామిక్ రీజియన్ అథారిటీ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులు ముఖ్యమంత్రికి ప్రతిపాదించారు. దీనిపై స్పందించిన సీఎం విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధికి సమగ్రమైన యాక్షన్ ప్లాన్ తయారు చేసి అమలు చేయాలని ఆదేశించారు.

చైతన్యరథం

## వందేమాతరం స్ఫూర్తితో

# దేశాభివృద్ధికి కృషిచేద్దాం



- భారత్‌ను ప్రమోట్ చేసేలా ప్రధాని మోదీ ఆలోచనలు
- నాలుగు దశల్లో ఏడాదిపాటు వందేమాతరం 150 వసంతాల వేడుకలు
- వందేమాతరం 150 వసంతాల ఆరంభోత్సవంలో ముఖ్యమంత్రి పిలుపు
- ప్రజలతో కలిసి వందేమాతర గేయాన్ని ఆలపించిన చంద్రబాబునాయుడు





విజయవాడ (చైతన్య రథం): వందేమాతరం స్ఫూర్తితో దేశాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. సోమవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సాంస్కృతిక శాఖ నిర్వహించిన వందేమాతరం 150 వసంతాల వేడుకల్లో సీఎం పాల్గొన్నారు. ఈ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనను తిలకించారు. ప్రజలతో కలిసి వందేమాతరం గేయాన్ని ముఖ్యమంత్రి ఆలపించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "వందేమాతరం నినాదంతో స్వాతంత్ర్యోద్యమం చేపట్టారు.. అందర్నీ ఏకతాటి మీదకు తెచ్చిన గేయం వందేమాతరం. బెంగాల్‌లోని కంతలపారా గ్రామంలో ఈ వందేమాతర గేయం పుట్టింది. బంకిమ్‌చంద్ర ఛటర్జీ ఈ గేయాన్ని రచించారు.

మాతృభూమిని దేవతలా భావించి 'వందేమాతరం' పాట రాశారు. అది జాతీయ భావానికి తొలి జ్యోతి అయ్యింది. తన రచన 'ఆనందమఠం' నవల ద్వారా దీనిని ప్రజల్లోకి తీసుకొచ్చారు. ఆ తర్వాత కాలంలో వందేమాతరం గేయం స్వాంతంత్ర్యోద్యమ సంగ్రామంలో జాతీయభావాన్ని రగిలించింది. వందేమాతరం ఉద్యమ గేయంగా మారింది... ప్రజలందర్నీ ఏకం చేసింది. 1950 జనవరి 24న వందేమాతరానికి జాతీయ గేయం హెూదా ఇచ్చారు. ఏడాదిపాటు వందేమాతరం ఉత్సవాలు జరపాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. నాలుగు దశలుగా ఈ ఉత్సవాలు జరుపుకుంటున్నాం. ప్రతి భారతీయుడు అనునిత్యం ఈ గేయాన్ని నెమరువేసుకోవాలి. లాలా లజపతిరాయ్, బాల గంగాధర్ తిలక్, భగత్‌సింగ్ వంటివారికి ఈ గేయం స్ఫూర్తినిచ్చింది. వందేమాతరం గీతానికి బ్రిటీష్ వాళ్లు భయపడ్డారు, నిషేధించారు. అయినా ప్రజలు వెనుకడగు వేయలేదు. లాఠీఛార్జీలు, అరెస్టులు, తూటాలను ఎదుర్కొంటూ 'వందే మాతరం' అంటూ నినదిస్తూ వీధులలోకి వచ్చారు. ఉప్పెనలా ఉద్యమం సాగింది. స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా దేశం కోసం ఆ నినాదాన్ని వీడలేదు. చనిపోయేటప్పుడు కూడా వందేమాతరం అని నినదిస్తూ ప్రాణాలు వదిలారు. 1907లో బిపిన్ చంద్రపాల్ తెలుగు నేలపైనా వందేమాతర నినాదాన్ని వినిపించారు. అలాంటి విశిష్ట గేయానికి 150 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా వేడకలు జరుపుకుంటున్నాం. ఏడాది పాటు వందేమాతరం ఉత్సవాలు జరపాలని ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షించారు. ఈ వేడుకలు 2025 నవంబర్ 7నుంచి 2026 నవంబర్ 7వరకు ఏడాదిపాటు జరుగుతాయి. మొత్తం నాలుగు దశలుగా ఉత్సవాలు నిర్వహించుకుంటున్నాం. మొదటి దశ నవంబర్ 7నుంచి 14 వరకు ప్రారంభ వారోత్సవంగా జరుపుతున్నాం. రెండో దశ 2026 జనవరి 19నుంచి 26 వరకు... మూడో దశ 2026 ఆగస్టు 7నుంచి 15 వరకు... నాలుగో దశ 2026 నవంబర్ 1నుంచి 7 వరకు జరుపుకుందాం. 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వాతంత్ర్య ఉద్యమంలో ఈ గేయం ఇచ్చిన స్ఫూర్తిని అనునిత్యం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు.

### దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేలా ప్రధాని ఆలోచనలు

"ప్రతి భారతీయుడు గర్వించేలా ప్రధాని పాలన సాగిస్తున్నారు. మేకిన్ ఇండియా కార్యక్రమాలు ఓవైపు, యోగావంటి కార్యక్రమాలు మరోవైపు చేపట్టి భారత దేశ కీర్తిని ప్రపంచం నలుదిక్కులా చాటారు. విశిష్టమైన ఈ గేయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కార్యక్రమం ప్రకటించిన ప్రధానికి ధన్యవాదాలు. మన సంస్కృతీ సాంప్రదాయాలను, మన పోరాటాలను, చరిత్రను ప్రపంచానికి తెలుపుతున్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రధాని ఆలోచనలు సాగిస్తున్నారు. ప్రపంచస్థాయి ఉత్పత్తులను మనం తయారు చేసుకోవాలి. 11వ స్థానంలో ఉన్న భారత దేశం.. ప్రస్తుతం నాలుగో అతిపెద్ద వ్యవస్థగా మారింది. మరికొన్ని రోజుల్లో 3వ వ్యవస్థగా మారుతుంది. 2047నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మారుస్తాం. పేదరికం పోవాలి.. అందరూ ఆరోగ్యంగా ఉండాలి. అందుకే హెల్దీ.. వెల్దీ.. హ్యాపీ ఆంధ్రప్రదేశ్ పాలసీని ప్రభుత్వం అమలు చేస్తోంది. దేశం నాకేమి ఇచ్చిందని కాదు, దేశానికి నేనేం చేశానని ఆలోచిస్తే సమస్యలు పరిష్కారమవుతాయి. ప్రతి ఒక్క పౌరుడూ బాధ్యతగా ఉండాలి" అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వరరావు, ఏపీ సృజనాత్మకత-సాంస్కృతిక సమితి ఛైర్‌పర్సన్ పొడపాటి తేజస్విని, కల్చరల్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.












# పీఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

- పుట్టపర్తికి ప్రధాని మోదీ రాకపై సీఎం సమీక్ష
- రాష్ట్రపతి ముర్ము పర్యటనపైనా భద్రతా జాగ్రత్తలు
- మహాసమాధి దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు
- శతజయంతి వేడులపై సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి (చైతన్య రథం): శ్రీ సత్యసాయి శత జయంత్యుత్సవాలను పురస్కరించుకుని ఈనెల 19న పుట్టపర్తికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, 22న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రానున్న నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రపతి సహా వివిధ రంగాల ప్రముఖులు హాజరుకానున్న దృష్ట్యా ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. సత్యసాయిబాబా జయంతి వేడుకల నిర్వహణపై సచివాలయంలో మంత్రులు, సీఎస్ విజయానంద్, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. పుట్టపర్తికి ప్రముఖులు రానున్న నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని, పట్టణాన్ని సుందరంగా అలంకరించాలని సీఎం సూచించారు. ఏర్పాట్ల పర్యవేక్షించేందుకు మంత్రుల కమిటీ పుట్టపర్తిలో పర్యటించాలని ఆదేశించారు. శ్రీ సత్యసాయి శత జయంత్యుత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు.

**భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయండి**

సత్యసాయిబాబా మహాసమాధి దర్శన నిమిత్తం పుట్టపర్తి నిలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. వచ్చే వాహనాలకు పార్కింగ్‌తోపాటు పట్టణంలో రాకపోకల ఇబ్బంది లేకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు. బాబా మహాసమాధి దర్శనానికి ఎంతమంది భక్తులు రావచ్చునేదానిపై అంచనా వేసి అందుకు తగ్గట్లుగానే ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తుల కోసం అవసరమైన మేరకు ఆర్టీసీ బస్సులను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ముందుస్తు జాగ్రత్తగా మెడికల్ క్యాంపులు సైతం ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించారు. పుట్టపర్తిలోని వేర్వేరు ప్రాంతాల్లో 10 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్టు అధికారులు సీఎంకు తెలియజేశారు. పారిశుద్ధ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

**10 రోజులు.. 682 రైళ్లు**

పుట్టపర్తికి వచ్చే భక్తులకు చిన్నపాటి ఇబ్బందీ తలెత్తకుండా చర్యలు చేపట్టినట్టు అధికారులు సీఎంకు వివరించారు. పారిశుద్ధ్య నిర్వహణకు 250మంది సిబ్బంది, వచ్చే భక్తులకు తాగునీరు, ఆహారం, మరుగుదొడ్లు వంటి సదుపాయాలను కల్పిస్తున్నట్టు అధికారులు సీఎంకు తెలిపారు. జయంతి వేడుకల నేపథ్యంలో 65 ప్రత్యేక రైళ్లతోపాటు ఈనెల 13నుంచి డిసెంబర్ 1వరకు 682 రైళ్లు పుట్టపర్తికి రైల్వే శాఖ నడుతోందని వివరించారు. పుట్టపర్తి బస్‌స్టేషన్ నుంచి రైల్వే స్టేషన్‌కు రోజుకు 20 బస్సులు భక్తుల రవాణా కోసం ఏర్పాట్లు చేసినట్టు అధికారులు వివరించారు. సమీక్షలో మంత్రులు సవిత, సత్యకుమార్ యాదవ్, ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, సీఎస్ విజయానంద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తెలుగు సాహితీలోకానికి తీరని లోటు


### అందెశ్రీ మృతిపై సీఎం చంద్రబాబు నివాళి



అమరావతి (చైతన్య రథం): ప్రముఖ కవి, రచయిత, తెలంగాణకు రాష్ట్ర గీతాన్ని అందించిన డాక్టర్ అందెశ్రీ మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "ఆయన మరణం.. తెలుగు సాహితీ లోకానికి తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ... అందెశ్రీ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని పేర్కొన్నారు.

# నిరుపేదకు నీడనివ్వాలి

- గృహ సదుపాయం కల్పించే బాధ్యత మంత్రులు, ఎమ్మెల్యేలదే
- త్వరితగతిన రెవిన్యూ సమస్యల పరిష్కారానిక్క కృషి
- కేబినెట్ భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో విస్తృతంగా సాగుతోన్న అభివృద్ధి పనులను మంత్రులు ఎప్పటికప్పుడు పర్యావేక్షించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పేదలందరికీ గృహ సదుపాయం కల్పించే విషయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు బాధ్యత తీసుకోవాలన్నారు. త్వరితగతిన రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సోమవారం కేబినెట్ భేటీ జరిగింది. సమావేశంలో పలు అభివృద్ధి పనుల పురోగతిపై సీఎం ఆరా తీశారు. రాష్ట్రంలోని పేదలందరికీ గృహ సదుపాయం కల్పించే విషయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు బాధ్యత తీసుకోవాలంటూనే.. నివాస స్థలంలేని వారందరి అర్హుల జాబితా రూపొందించి అందరికీ హౌస్ సైట్స్ దక్కేలా చూడాలన్నారు. ఏడాదిలోగా నివాస స్థలం లేనివారికి లబ్ది చేకూరేలా ప్రభుత్వ చర్యలుండాలని సూచించారు. ప్రభుత్వం చేసే మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లే విషయంలో మంత్రులతోపాటు ఎమ్మెల్యేలు కూడా బాధ్యత తీసుకునేలా ఇన్చార్జ్ మంత్రులు చొరవ చూపాలని సీఎం దిశానిర్దేశం చేశారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం విషయంలో జాప్యం తగదని సూచించారు.


త్వరితగతిన సమస్యల పరిష్కారానికి సరైన విధానం రూపొందించాలని సూచించారు. సమావేశంలో పలు అంశాలపై మంత్రులతో సుదీర్ఘంగా చర్చలు జరిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి పనులపై మంత్రులకు దిశానిర్దేశం చేశారు. వైజాగ్ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ ద్వారా యువతకు మనం ఏం చేస్తున్నామో తెలియజేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. పాఠశాలల్లో వాళ్లకు ఎవరికైనా ఆసక్తివుంటే వాళ్ళు ఈ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ చూసేలా ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందుకోసం మంత్రులు పనిచేయాలన్నారు. పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌కు ఉప రాష్ట్రపతి వస్తున్నారని.. పుట్టపర్తిని ఆధ్యాత్మిక కేంద్రంగా చేయాలని సూచించారు.

ఈ సమ్మిట్‌కు ప్రెసిడెంట్, ప్రధాని, వైస్ ప్రెసిడెంట్, గవర్నర్లు, ముఖ్యమంత్రులు, చాలామంది వస్తున్నారని చెప్పారు. కూటమి ఎమ్మెల్యేలు ఎవరైనా తప్పు చేస్తుంటే.. ఇన్‌చార్జి మంత్రులు జోక్యం చేసుకుని సరిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ విషయాన్ని కూటమి ఎమ్మెల్యేలకు మంత్రులే వివరంగా చెప్పాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారు. రాష్ట్రంలో రెవెన్యూ సమస్యల పరిష్కారమే అజెండాగా పెట్టుకుని ఇంచార్జి మంత్రులు సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. ఎర్ర చందనం విషయంలో పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందర్భంగా అభినందించారు.

# 50 ఎంఎస్ఎంఈ పార్కులకు శ్రీకారం

## నేడు కనిగిరినుంచి వర్చువల్‌గా ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 50 ఎంఎస్ఎంఈ పార్కుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా జరుగనున్నాయి. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పెదఈర్లపాడు నుంచి ముఖ్యమంత్రి వీటికి వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటులో రెండో దశ కింద 329 ఎకరాల్లో రూ.134 కోట్ల విలువైన 15 పారిశ్రామిక పార్కులను సీఎం ప్రారంభించనున్నారు. వీటితోపాటు 587 ఎకరాల్లో అభివృద్ధి చేసేలా 32 ప్రభుత్వ ఎంఎస్ఎంఈ పార్కులు, 3 ప్రైవేటు ఎంఎంస్ఈ పార్కులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేయనున్నారు. అనంతపురం, కాకినాడ, తూర్పుగోదావరి, ప్రకాశం, కడప, విజయనగరం, పార్వతీపురం మన్యం, సత్యసాయి, ఏలూరు, శ్రీకాకుళం, విశాఖ, కర్నూలు, అన్నమయ్య, గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో ఈ పారిశ్రామిక పార్కులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరగనున్నాయి. రాష్ట్రంలో మొత్తంగా 17 జిల్లాల్లో ఎంఎస్ఎంఈ పార్కులకు శ్రీకారం చుట్టనున్నారు. 900 ఎకరాల విస్తీర్ణంలో రూ.810 కోట్ల పెట్టుబడులతో ఈ పారిశ్రామిక పార్కులకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. తద్వారా 12 వేలమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు రానున్నాయి. ఇందులో భాగంగా ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గంలోని పెదఈర్లపాడులో 20 ఎకరాల్లో రూ.7 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసిన ఎంఎస్ఎంఈ పార్కును ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ లక్ష్యంగా ఏర్పాటు చేస్తున్న పారిశ్రామిక పార్కుల ద్వారా స్థానికంగా నైపుణ్యం ఉన్న మానవ వనరులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ పారిశ్రామిక పార్కుల్లో ఇప్పటికే నిర్మాణం పూర్తి చేసుకుని ఉత్పాదనకు సిద్ధంగా ఉన్న 28 కంపెనీలను ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. రూ.25,696 కోట్ల విలువైన పెట్టుబడితో ఈ సంస్థలు పారిశ్రామిక పార్కుల్లో యూనిట్లను ఏర్పాటు చేశాయి. ఉత్తరాంధ్రలో 8, కోస్తాంధ్రలో 6, దక్షిణ కోస్తాలో 6, రాయలసీమలో 8 సంస్థల చొప్పున మొత్తం 28 సంస్థలను నేడు సీఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు.



# పండుగ వాతావరణంలో కమిటీల ప్రమాణ స్వీకారం

- పార్టీ నాయకులకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా పిలుపు
- కమిటీ సభ్యులు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడాలి
- ప్రజాసేవ పట్ల నిబద్ధతతో పమాణస్వీకారం చేయాలి
- స్థానిక ప్రజలు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలి
- మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి
- పార్టీ ముఖ్య నేతలతో పల్లా టెలికాన్ఫరెన్స్



అమరావతి (చైతన్యరథం): టీడీపీ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని నాయకులను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం నుంచి జరుగనున్న కమిటీల ప్రమాణస్వీకారం కార్యక్రమాలపై పార్టీ ముఖ్య నాయకులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, జిల్లా అధ్యక్షులతో సోమవారం పల్లా టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మంగళవారం నుంచి మూడు రోజుల పాటు జరిగే మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవాలను ప్రతి నియోజకవర్గం, మండలం, గ్రామ స్థాయిలో పండుగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. కొత్తగా నియమితులైన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. పార్టీ సిద్ధాంతాలను కాపాడుతూ ప్రజలకు సేవ చేయాలన్న నిబద్ధతతో కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేయాలని కోరారు. ఈ వేడుకల్లో భాగంగా మొదట పార్టీ జెండా ఆవిష్కరించాలని, ప్రమాణస్వీకారం అనంతరం కేక్ కటింగ్‌లు, సన్మానాలు, గ్రూప్ ఫోటో సెషన్‌లు, హోర్డింగ్‌లు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని మండలాలు ఒకే విధమైన యూనిఫామ్ శైలిలో వేడుకలు నిర్వహించాలి. స్థానిక ప్రజలు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని ఇన్‌ఛార్జులను ఆదేశించారు. ఈ వేడుకల ద్వారా పార్టీ కేడర్‌లో నూతన ఉత్సాహం రేకెత్తి, బలమైన సంస్థాగత నిర్మాణానికి దోహదం చేస్తుందని అన్నారు. పార్టీ ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు తప్పక హాజరై, కొత్త కమిటీ సభ్యులను ప్రోత్సహించాలని కోరారు. ప్రతి నియోజకవర్గ ఇన్‌చార్జ్ తమ మండలాల్లో జరిగే వేడుకల వివరాలు, ఫోటోలు, వీడియోలు అధికారిక బృందాలకు పంపాలని ఆదేశించారు. వేడుకల ముఖ్య ఘట్టాలను సోషల్ మీడియాలో CommitteeCelebration2025 #TDP హ్యాష్‌ట్యాగ్‌లతో ప్రచారం చేయాలని సూచించారు. ప్రతి నాయకుడు తన అధికారిక సోషల్ మీడియా పేజీలో వేడుకల ఫోటోలు, వీడియోలను షేర్ చేయాలని పిలుపునిచ్చారు. కొత్త కమిటీలతో తెలుగుదేశం పార్టీ గ్రామం నుండి రాష్ట్ర స్థాయి వరకు మరింత బలపడుతోందని, ఈ వేడుకలు కేవలం ఆచారపరమైనవి కాదు, అవి మన కేడర్‌లో ఐక్యత, ఉత్సాహం, నిబద్ధతకు ప్రతీక అని పల్లా స్పష్టం చేశారు.

**జయప్రదం చేయండి**

ఈ నెల 11న జరగబోయే మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి కార్యక్రమాలను రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో అధికారికంగా, వేడుకగా నిర్వహించాలని పల్లా సూచించారు. ప్రతి నియోజకవర్గంలో ప్రజలతో కలిసి తెలుగుదేశం పార్టీకి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు తప్పనిసరిగా ఈ వేడుకల్లో పాల్గొని మహానేతకు నివాళి అర్పించాలన్నారు.

### కొండపి మండలం నెన్నూరుపాడులో..

# ఎంఎస్ఎంఈ పార్క్ శుభ పరిణామం

- యువతకు భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- నేడు పలు ఎంఎస్ఎంఈ పార్కులకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన
- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



అమరావతి (చైతన్యరథం): ప్రకాశం జిల్లా కొండపి మండలం నెన్నూరుపాడులో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు శుభ పరిణామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. రాష్ట్ర యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ దేశ విదేశాలు తిరిగి పరిశ్రమలు పెట్టుబడులు తీసుకొస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం ప్రకాశం జిల్లా కనిగిరి పర్యటనలో రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. అందులో భాగంగా ప్రకాశం జిల్లా కొండపి మండలం నెన్నూరుపాడులో రూ.7 కోట్ల పెట్టుబడులతో ఎంఎస్ఎంఈ పార్కుకి శంకుస్థాపన చేయనున్నారు. ఈ ఎంఎస్ఎంఈ పార్క్ ద్వారా కొండపి నియోజకవర్గంలోని యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా వందలాది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి తెలిపారు. ఈ ప్రాంతంలో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి, మంత్రి లోకేష్‌కి కొండపి నియోజకవర్గ ప్రజల తరపున మంత్రి డా.డోలా స్వామి ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

# నిత్య స్ఫూర్తి మంత్రం వందేమాతరం గీతం

**150 ఏళ్ల ఉత్సవాల్లో మంత్రి కందుల దుర్గేష్ - బంకించంద్ర చటర్జీకి ఘన నివాళులు**



విజయవాడ (చైతన్యరథం): భవిష్యత్ దేశ, రాష్ట్ర సమగ్రాభివృద్ధి కి ప్రేరణ దాయకమైన మంత్రం వందేమాతర గీతమని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో సోమవారం ఏపీ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ, ఎన్టీఆర్ జిల్లా ప్రభుత్వ యంత్రాంగం సంయుక్త నిర్వహణలో ఏర్పాటు చేసిన 150 వసంతాల వందేమాతరం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. దేశ స్వాతంత్ర్య సాధన సంకల్పానికి బలమైన ఊపిరులూదిన గీతాన్ని రాసిన బంకించంద్ర చటర్జీకి మంత్రి కందుల ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రతిధ్వనించిన గీతం వందేమాతరమని, ఆ గీతాన్ని రచించి నేటికి 150 వసంతాల సుందర స్వప్నం మనముందుందన్నారు. ఎందరిలోనో చైతన్యాన్ని రగిలించిన ఈ గీతం నేటికి 150 వసంతాలు పూర్తిచేసుకోవడం గర్వించాల్సిన విషయమన్నారు. 2025 నవంబరు 10 నుంచి 2026 నవంబరు 10 వరకు సంవత్సరం పాటు ఈ గీతాన్ని ప్రతి పాఠశాల, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సామూహికంగా పాడి అభిమానాన్ని, గౌరవాన్ని చాటేందుకు పిలుపునిచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమానికి జవజీవాలు అందించిన వందేమాతరం గీతాన్ని వినగానే దేశభక్తి ఉప్పొంగుతుందని, రోమాలు నిక్కబొడుచుకుంటాయ న్నారు. జాతిని జాగృతపరిచిన ఈ వందేమాతరం అజరామరంగా చరిత్రలో నిలిచిపోతుందన్నారు. స్వాతంత్ర్య సమరం ప్రారంభిం చిన తొలినాళ్లలో బాలగంగాధర్ తిలక్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ లాంటి అతివాద నాయకులకు, గోపాలకృష్ణ గోఖలే, మహాత్మా గాంధీ లాంటి మితవాదులకు జీవగర్రగా నిలిచిన ప్రధాన గీతం వందేమాతరం అని వివరించారు. నెల్సన్ మండేలా లాంటి విప్లవ నాయకులు సైతం మహాత్ముడు రూపొందించిన సత్యాగ్రహాన్ని స్ఫూర్తిగా తీసుకున్నారన్నారు. యావద్భారతం స్వరాజ్య సాధనకు మూకుమ్మడిగా వేసిన అడుగులకు సరికొత్త ఉద్యమ వేదిక, స్ఫూర్తి గీతిక 'వందేమాతరం' అన్నారు. స్వాతంత్ర్యానంతరం కూడా 'వందేమాతరం' నిత్య స్ఫూర్తిని రగిలిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పించిన ఆత్మనిర్భర భారత నిర్మాణానికి మార్గదర్శిగా నిలుస్తోందని పేర్కొన్నారు. అటువంటి వందేమాతరం గీతం కోసం కార్యక్రమం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు అందించిన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## టార్గెట్ ట్రిలియన్ డాలర్లు

# కసిగా పెట్టుబడుల వేట..!

- వేగం మా ప్రత్యేకత
- రాష్ట్రాలు పోటీ పడితే చివరికి గెలిచేది ఇండియాయే
- మేమంతా సీఎం చంద్రబాబు నేతృత్వంలో పనిచేస్తున్న క్షిపణులం
- జాతీయ మీడియాలో సంచలనంగా మారిన మంత్రి లోకేష్ ఇంటర్వ్యూ
- మా రాష్ట్రానికీ లోకేష్‌లాంటి మంత్రి కావాలంటూ సోషల్ మీడియాలో నెటిజన్ల పోస్టులు







అమరావతి (చైతన్యరథం): ఏపీకి పెట్టుబడులు రప్పించేందుకు రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి చూపిస్తున్న వేగం, చొరవ, నిరంతర కృషికి దేశవ్యాప్తంగా ప్రశంసలు వస్తున్నాయి. ఆయనలాంటి మంత్రి తమ రాష్ట్రంలో కూడా ఉంటే బాగుండేదని పలువురు సోషల్ మీడియా వేదికగా వారి అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

వాస్తవానికి 2014లో రాష్ట్ర విభజన తర్వాత పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలతో పోలిస్తే కొంచెం ఆలస్యంగా తమ ప్రయాణాన్ని ప్రారంభించింది. అయినప్పటికీ ఇటీవలి కాలంలో ఏపీ తన సామర్థ్యాన్ని మించి భారీ పెట్టుబడులను ఆకర్షిస్తోంది. ముఖ్యంగా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్, డేటా సెంటర్ కోసం గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి ఒప్పందం ఒక ప్రధాన మైలురాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనయుడు నారా లోకేష్.. పెట్టుబడుల ఆకర్షణకు అమలు చేస్తున్న ప్రత్యేక వ్యూహం, రాష్ట్రాల మధ్య పోటీ, కర్ణాటక మంత్రులతో జరిగిన మాటల యుద్ధంపై ప్రముఖ జాతీయ మీడియా సంస్థ "మింట్"కు ఇచ్చిన ఇంటర్వ్యూ సంచలనంగా మారింది. ఆ ఇంటర్వ్యూ సారాంశం ఇలా ఉంది.

**పెట్టుబడులపరంగా ఇప్పటివరకు ఎలాంటి పురోగతి సాధించారు?**

ఈ సారి మాది అద్భుతమైన ప్రయాణం. గత 17 నెలల్లో సుమారు 120 బిలియన్ డాలర్ల స్థిరమైన పెట్టుబడి కమిట్‌మెంట్లు తెచ్చుకోగలిగాం. ఇది భారతదేశంలో చాలా అరుదైనది. కానీ నేను ఇంకా సంతృప్తిగా లేను. నా లక్ష్యం ట్రిలియన్ డాలర్ల పెట్టుబడుల సాధన. ఆంధ్రప్రదేశ్‌కు ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులకు కమిట్‌మెంట్ సాధించేవరకు నాకు నిద్ర పట్టదు.

**రాష్ట్రాల మధ్య పోటీని ఎలా చూస్తున్నారు?**

రాష్ట్రాలు పోటీ పడితే ఇండియా గెలుస్తుంది.. ఇదే నా నమ్మకం. ప్రతి రాష్ట్రానికి కొన్ని ప్రత్యేక పరిస్థితులు ఉంటాయి. కొందరు ఎక్కువ ప్రోత్సాహకాలు ఇస్తారు, మరికొందరు మంచి ఎకో సిస్టమ్ ఇస్తారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకత వేగం. "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్".. అదే మా రాష్ట్రంలో పెట్టుబడిదారులకు ఇస్తున్న ప్రత్యేక ప్రోత్సాహకం.

**ఈ పోటీ కొన్నిసార్లు మాటల యుద్ధంగా మారుతోంది...**

అవును (నవ్వుతూ). ఒక పొరుగురాష్ట్రంలో కొందరు వాడిన పదజాలం ఈ వివాదానికి కారణం. మా పొరుగు రాష్ట్రంలో నేతలు మాట్లాడిన మాటలు మమ్మల్ని రెచ్చగొట్టాయి. అలా మాట్లాడాల్సిన అవసరం లేదు. మేము చాలా గౌరవంగా వ్యవహరించాం, ఇక కూడా అలాగే వ్యవహరిస్తాం. రాజకీయంగా చిన్న చిన్న వ్యాఖ్యలు ఉంటాయి, కానీ హద్దులు దాటి మాట్లాడటం సబబుకాదు.

**అతి ఎక్కువ ప్రోత్సాహకాలపై ఆరోపణలు వస్తున్నాయి**

అన్ని రాష్ట్రాలూ ప్రోత్సాహకాలు ఇస్తాయి. ఎవరు ఒక రూపాయి ఎక్కువ ఇచ్చారు, ఎవరు తక్కువ ఇచ్చారు అనేదే వ్యత్యాసం. అసలు విషయం.. మా సంబంధాల నిర్మాణం, వారి అవసరాలను అర్థం చేసుకోవడం, అద్భుత వేగంతో వాటిని అమలు చేయడం. ఉదాహరణకు ఆర్సెలర్ మిట్టల్ పెట్టుబడి కేవలం ప్రోత్సాహకాల వల్ల రాలేదు. మేము నిజాయితీగా, పారదర్శకంగా పని చేస్తున్నాం. అందుకే గెలుస్తున్నాం. "చాలా ప్రోత్సాహకాలు ఇస్తున్నారు" అని చెప్పడం సమంజసం కాదు. నిజంగా అలా జరిగితే ఇతర రాష్ట్రాలకు పెట్టుబడులు ఎలా వెళ్తాయి?


**99 పైసలకే భూమి ఇస్తున్నారని అంటున్నారు...?**

అవును, ఇస్తాం. ఎకో సిస్టమ్ లేని ప్రాంతాల్లో పెట్టుబడులను ఆకర్షించడానికి ఇదొక మార్గం. ఇందుకు ఐటీ రంగ పెట్టుబడులు ఉదాహరణ. అలా చేయకపోతే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చేవి కావు. అవి బెంగళూరు, హైదరాబాద్ లేదా చెన్నైలోనే తమ కార్యకలాపాలను విస్తరిస్తాయి.

**ఉద్యోగాల కల్పన కోసం మీరు ఏం చేస్తున్నారు?**

అది మా ప్రధాన లక్ష్యం మాత్రమే కాదు... ఎన్నికల మేనిఫెస్టోలో మేం ఇచ్చిన మొదటి హామీ.. యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన. పెట్టుబడులు మాత్రమే కాదు, అవసరమైన నైపుణ్యాలు ఉన్న వారిని పరిశ్రమలతో అనుసంధానించేలా వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం. నైపుణ్యాల లోపాలను గుర్తించి వాటిని భర్తీచేస్తున్నాం. రాష్ట్ర విభజన తర్వాత ఏర్పడిన ఆర్థిక ఒత్తిడిని తగ్గించడానికి ఉద్యోగాలు, పెట్టుబడులను ఒక మార్గంగా భావిస్తున్నాం. మా అనుభవజ్ఞుడైన నేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో దీనిని సాధిస్తాం. ఈసారి ఆయన ఒక యువ బృందాన్ని నడుపుతున్నారు. మేమంతా ఆయన నేతృత్వంలో పని చేస్తున్న క్షిపణులం, ఆయన మా జీపీఎస్.. మా లక్ష్యాలకు చేరేందుకు ఆయన దారి చూపిస్తున్నారని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

ఇలా ఉంటే ఈ ఇంటర్వ్యూను కోట్ చేస్తూ లోకేష్ లాంటి మంత్రి మా రాష్ట్రంలో కూడా ఉంటే బాగుండును అంటూ నెటిజన్లు ట్వీట్లు, ఫేస్ బుక్‌లో పోస్టులు పెట్టడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.



## సాహితీలోకంలో చిరస్మరణీయుడు అందెశ్రీ

**- మంత్రి నారా లోకేష్**

అమరావతి (చైతన్యరథం): ప్రజాకవి అందెశ్రీ మృతి పట్ల విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. "మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు" అనే పాటతోపాటు ఎన్నో ఉద్యమ గీతాలు రాసిన ప్రజాకవికి హృదయపూర్వక శ్రద్ధాంజలి ఘటించారు. సాహిత్యానికి అందెశ్రీ అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులకు మంత్రి లోకేష్ సానుభూతి తెలియజేశారు.




## పాఠశాలను అద్భుతంగా తీర్చిదిద్దారు

**మీ కృషి అభినందనీయం - సెకండరీ గ్రేడ్ టీచర్ రమణారెడ్డికి మంత్రి లోకేష్ ప్రశంసలు**


అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వ పాఠశాలను అత్యద్భుతంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడిని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అభినందించారు. వైఎస్సార్ కడప జిల్లా కలశపాడు మండలం కరణంవారిపల్లి పాఠశాలను గ్రామస్తుల సహకారంతో అందంగా తీర్చిదిద్దిన సెకండరీ గ్రేడ్ టీచర్ గానుగపెంట రమణారెడ్డి అందరిలో స్ఫూర్తి నింపుతున్నారని ప్రశంసించారు. సింగిల్ టీచర్‌గా ఆయన అడుగుపెట్టే నాటికి నలుగురు విద్యార్థులున్న పాఠశాల నేడు 26 మందికి చేరడం అభినందనీయం. పూర్వవిద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తుల సహకారంతో బడిని అందమైన గుడిలా మార్చారు. ప్రతీ బడి ఇలాగే అందరి సహకారంతో కార్పొరేటుకి దీటుగా తయారు కావాలని ఆకాంక్షిస్తున్నాను. దాతల సహకారంతో పాఠశాలకు స్మార్ట్ టీవీ, ప్రింటర్, కంప్యూటర్, సౌండ్ సిస్టమ్, లక్ష రూపాయలతో లైబ్రరీ పుస్తకాలు, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ సమకూర్చారు. బడిని బాగుచేసి, పిల్లలకు బంగారు భవిష్యత్తు చూపే సమగ్రవిద్యను అందిస్తున్న టీచర్ రమణారెడ్డి కృషి ప్రశంసనీయమని మంత్రి లోకేష్ అభినందించారు.



చైతన్యరథం



# ఢిల్లీలో భారీ పేలుడు





- 10 మంది మృతి, 30 మందికి గాయాలు
- రెడ్ సిగ్నల్ వద్ద ఆగిన కారునుంచి పేలుళ్లు
- పోలీసుల అదుపులో కారు యజమాని
- కేంద్ర హెూంమంత్రి అమిత్ షాకు ప్రధాని ఫోన్
- అసుపత్రిలో క్షతగాత్రులకు అమిత్ షా పరామర్శ

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు సంభవించింది. ఎర్రకోట మెట్రో స్టేషన్ గేట్ నంబర్– 1 వద్ద పార్కింగ్ స్థలంలో నిలిపి ఉంచిన ఓ కారులో సోమవారం సాయంత్రం పేలుడు జరిగింది. ఈ ఘటనలో 10 మంది మృతి చెందగా.. 30 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. పేలుడు ధాటికి మృతదేహాలు ఛిద్రమయ్యాయి. సోమవారం సాయంత్రం 6.55 గంటలకు పేలుడు సమాచారం అందినట్లు అగ్నిమాపక శాఖ తెలిపింది. ప్రమాదం అనంతరం ఏడు అగ్నిమాపక వాహనాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఢిల్లీ పోలీసు విభాగానికి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం సహా క్లూస్ టీమ్, ఎన్ఐఏ రంగంలోకి దిగాయి. ఈ పేలుడుపై కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమయింది. ఢిల్లీ సహా దేశంలోని ప్రధాన నగరాల్లో హై అలర్ట్ ప్రకటించింది. ఆయా నగరాల్లో సెక్యూరిటీని కట్టుదిట్టం చేశారు. పేలుడుపై స్పందించిన ఢిల్లీ పోలీసులు.. ఉగ్రవాద చర్యలను తోసిపుచ్చలేమంటున్నారు.

### అమిత్‌షాకు ప్రధాని ఫోన్

ఎర్రకోట సమీపంలో చోటుచేసుకున్న పేలుడు ఘటనపై ప్రధాని మోదీ ఆరా తీశారు. కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు ప్రధాని సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మరోవైపు ఈ పేలుడు ఘటనకు సంబంధించిన వివరాలను ఢిల్లీ పోలీస్ కమిషనర్ వెల్లడించారు. సాయంత్రం 6.52 గంటలకు ఓ వాహనం ఎర్రకోట సమీపంలోని రెడ్ సిగ్నల్ వద్దకు వచ్చి ఆగిందని, ఆ వెంటనే పేలుడు సంభవించిందని తెలిపారు. పేలుడు ధాటికి పలు వాహనాలకు మంటలు అంటుకున్నట్లు పేర్కొన్నారు.

### ఐబీ చీఫ్‌తో మాట్లాడిన అమిత్ షా..

పేలుడు ఘటనపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఢిల్లీ పోలీస్ కమిషనర్‌తో మాట్లాడారు. పేలుడు ఘటన వివరాలను అమిత్ షాకు కమిషనర్ వివరించారు. మరోవైపు, ఈ ఘటనకు సంబంధించి ఎప్పటికప్పుడు ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ నుండి హెూంమంత్రి వివరాలు తెలుసుకున్నారు. పేలుడు ఘటనపై దర్యాప్తు ముమ్మరం చేశామని అమిత్ షా చెప్పారు. ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. బాధితుల పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

### పోలీసుల అదుపులో కారు యజమాని

పేలుడు జరిగిన కారు యజమానిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కారు హర్యానా నెంబర్ ప్లేటుతో ఉండగా, నదీమ్ ఖాన్ పేరుతో కారు రిజిస్టర్ అయింది. పేలుడు సమయంలో కారులో ముగ్గురు వ్యక్తులున్నట్లు పోలీసులు గుర్తించారు.

### భీతావహం..

భారీ పేలుడుతో ఘటనా స్థలంలో భీతావహ వాతావరణం నెలకొంది. పేలుడు ధాటికి చుట్టుపక్కల ఉన్న పలు కార్లు, ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. ఆరు కార్లు, రెండు ఇ–రిక్షాలు, ఒక ఆటో రిక్షా మంటల్లో కాలి బూడిదయ్యాయి. కారులో ఉంచిన పేలుడు పదార్థాలను దూరం నుంచి ఎవరైనా రిమోట్ కంట్రోల్ సాయంతో పేల్చి ఉంటారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఓ ప్రత్యక్ష సాక్షి మాట్లాడుతూ ఈ పేలుడు జరిగినప్పుడు నేను గురుద్వారా వద్ద ఉన్నాను.. భారీ శబ్దం వినిపించింది. అదేంటో మాకు అర్థంకాలేదు. అంత పెద్దగా వినిపించింది. ఆ వాహనానికి సమీపంలో ఉన్న మరికొన్ని వాహనాలూ పూర్తిగా దగ్ధమయ్యాయని వెల్లడించారు. ఇంత పెద్ద పేలుడు నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. పేలుడు ధాటికి మూడుసార్లు పడిపోయా. నేను కూడా చనిపోబోతున్నానని అనిపించిందని స్థానిక వ్యాపారి ఒకరు వెల్లడించారు. పేలుడు సమయంలో ఆ సమీపంలోనే ఉన్న మరో ప్రత్యక్ష సాక్షి తనకెదురైన భయంకర అనుభవాన్ని చెప్పారు. రోడ్డుపై శరీర భాగాలు చెల్లాచెదురుగా పడివుండటం తాను చూశానని, అసలు ఏం జరిగిందో అప్పుడు తమకు అర్థం కాలేదని చెప్పారు. పేలుడు ధాటికి పలు కార్లు కూడా దెబ్బతిన్నాయని తెలిపారు. రోడ్డుపై ఒక వ్యక్తి చెయ్యి కనిపించడంతో తాను షాక్ అయ్యానిని, ఈ ఘోరాన్ని మాటల్లో చెప్పలేకపోతున్నానని అన్నారు. పేలుడు ఘటనపై స్థానిక యువకుడు రాజ్‌ధార్ పాండే వివరిస్తూ, పెద్ద ఎత్తున మంటలు చెలరేగడం తాను ఇంట్లోంచి చూశానని, ఏం జరిగిందో తెలుసుకునేందుకు బయటకు వచ్చానని చెప్పారు. చాలా పెద్ద పేలుడు సంభవించినట్టు తెలిపారు.

### అంతటా అప్రమత్తం

పేలుడు నేపథ్యంలో ఢిల్లీ సహా పలు నగరాల్లో హైఅలర్ట్ ప్రకటించారు. హర్యానాలోని ఫరీదాబాద్‌లో సోమవారం ఉదయం భారీగా పేలుడు సామగ్రి పట్టుబడటం.. సాయంత్రమే ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలోని కారులో భారీ పేలుడు ఘటన నేపథ్యంలో పోలీసులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఢిల్లీ, హర్యానా, యూపీలను కలిపే అన్ని సరిహద్దు పాయింట్ల వద్ద పోలీసు నిఘాను పెంచారు. రైల్వే స్టేషన్లు, మెట్రోస్టేషన్లు వంటి సున్నితమైన ప్రాంతాల్లో భద్రతను పెంచారు. స్పెషల్ సెల్, క్రైం బ్రాంచ్ సహా అన్ని విభాగాలను అప్రమత్తం చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఢిల్లీ– హర్యానా సరిహద్దు సమీపంలో వాహనాలు, లాడ్జీలను తనిఖీ చేయాలని బృందాలను ఆదేశించినట్లు తెలిపారు. ముఖ్యంగా సింఘు, టిక్రీ, బదర్‌పూర్ సరిహద్దుల వద్ద అదనపు పికెట్లను ఏర్పాటు చేసి గస్తీని ముమ్మరం చేశారు.





# రాష్ట్రంలో హై అలర్ట్

- పోలీసు ఉన్నతాధికారులతో హెూంమంత్రి అనిత సమీక్ష
- ఢిల్లీ పేలుడు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

అమరావతి (చైతన్యరథం): ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటనపై రాష్ట్ర హెూంమంత్రి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఆమె ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.

ఢిల్లీ పేలుడు నేపథ్యంలో రాష్ట్రంలోని భద్రతా పరిస్థితిపై పోలీసు ఉన్నతాధికారులతో హెూంమంత్రి అనిత సమీక్ష సమావేశం నిర్వహించారు. తీర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన తనిఖీలు చేపట్టాలని, అన్ని ప్రాంతాల్లో పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రద్దీగా ఉండే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని అన్ని జిల్లాల పోలీసులను ఆదేశించారు. మెరైన్ పోలీసులు తీర ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి, అనుమానితులుగా అనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని హెూంమంత్రి అనిత పిలుపునిచ్చారు.

### మంత్రి అచ్చెన్నాయుడు దిగ్భ్రాంతి

ఢిల్లీ ఎర్రకోట మెట్రోస్టేషన్ సమీపంలో జరిగిన భారీ పేలుడు ఘటనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రమైన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అమాయక ప్రజలు మృతి చెంది, పలువురు తీవ్రంగా గాయపడిన వార్త మానసికంగా కలచివేసిందని మంత్రి అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, పరిస్థితిని అదుపులోకి తీసుకునేందుకు వేగంగా స్పందించిన సహాయక సిబ్బందిని మంత్రి అభినందించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు మరింత కఠినమైన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు.

# వర్షపు నీటిని ఒడిసి పడదాం

- చెరువుల పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి
- వాటర్‌షెడ్ పథకాలకు ప్రాధాన్యం అవసరం
- కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్
- గుంటూరులో వాటర్‌షెడ్ మహోత్సవ్ సదస్సు



గుంటూరు(చైతన్యరథం): వర్షపు నీటిని ఒడిసి పడదాం.. జీవనాధారం పెంచుదాం అని కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పిలుపు నిచ్చారు. వాటర్‌షెడ్ మహోత్సవ్‌పై రెండురోజుల జాతీయ సదస్సు గుంటూరు వెల్కమ్ గ్రాండ్ హోటల్లో సోమవారం ప్రారం భమైంది. ఈ కార్యక్రమాన్ని పెమ్మసాని ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరులో మూడవ సదస్సు నిర్వహిస్తున్నామన్నా రు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం మంచి పథకాలు అమలు చేస్తుందని, ముఖ్యమంత్రి మంచి విజన్‌తో ఆ పథకాలను చక్కగా ఉపయోగించుకుని దేశంలోనే ఆదర్శంగా ఉండాలని, ముందు వరసలో నిలబడాలనే ఆశయం తో అడుగులు వేస్తున్నామని చెప్పారు. అభివృద్ధికి మన రాష్ట్రం, మన ప్రాంతం నుంచి మంచి భాగస్వామ్యం ఉండాలని ఆశిస్తున్నా నని తెలిపారు. జూలై నుంచి సెప్టెంబరు వరకు మంచి వర్షాలు కురుస్తాయని, ఆ వర్షపు నీటిని ఒడిసి పట్టి అభివృద్ధికి, జీవనో పాధికి అడుగులు వేయాలని పేర్కొన్నారు. ప్రతి ఏడాది 1700 క్యూబిక్ మీటర్ల నీటి అవసరం ఉందని గుర్తించడం జరిగిందని, అంతకంటే తక్కువ నీరు ఉంటే నీటి కొరతగా పరిగణించడం జరుగుతుందన్నారు. నీటి భద్రత - జాతీయ భద్రతగా ప్రధాని పరిగణిస్తున్నారని తెలిపారు. ఇందుకుగాను వాటర్ షెడ్ పథకాల ను అమలు చేస్తున్నారని చెప్పారు. నీటిని సద్వినియోగం చేసు కోవడం వల్ల వివిధ రంగాల్లో ఆరు రెట్ల ఉత్పాదకత సాధించ వచ్చని చెప్పారు. రెండు, మూడు పంటలు వేసుకునే అవకాశం ఉందని, భూగర్భ జలాలు కనీసం మూడు మీటర్ల పెరుగుదల ఉంటుందని తెలిపారు. 2021 నుంచి 26 సంవత్సరం వరకు వాటర్‌షెడ్ 2.0ను రూ.13 వేల కోట్లతో అమలు చేయడం జరు గుతుందని చెప్పారు. ప్రతి గ్రామంలో పెద్దఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం సమీకృత విధా నంలో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందు కు మేథో మదనం జరగాల్సిన అవసరం ఉందని వివరించారు. శాఖల మధ్య సమన్వయం, సహకారం అవసరమని, అలా కాక పోతే అమలులో జాప్యం జరిగే అవకాశాలు ఉంటాయని చెప్పారు. ప్రజలకు, సమాజానికి అవగాహన లేకపోవడం వలన ప్రయోజనా లు కోల్పోయే అవకాశాలు ఉంటాయని చెప్పారు. ప్రభుత్వ పరంగా చేపట్టిన పనులు నిర్వహణ అంశాలను కూడా పరిగణన లోకి తీసుకోవలసిన అవసరాన్ని గుర్తుచేశారు. వాటర్ షెడ్ పథకా ల అమలు ప్రాధాన్యతను నొక్కి చెపుతూ కరువు తాండవించే ప్రాంతాలకు ఎక్కువ ప్రాధాన్యత అవసరమని స్పష్టం చేశారు. ప్రతి ఏడాది కనీసం 25 వేల వరకు చెరువులు పునర్నిర్మాణం చేసేందు కు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యం, సమన్వయం, అవగాహనతో అద్భుత ఫలితాలు సాధించవచ్చని, జీవనోపాధులకు బాటలు వేయవచ్చని అన్నారు. వెంగళాయ పాలెంలో వాటర్ షెడ్ మహోత్సవ్‌లో భాగంగా అమృత్ సరోవర్ కింద 21 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువును ఆహ్లాదకరంగా తయారు చేయడమే కాకుండా చుట్టూ చక్కటి ఉద్యాన వనంగా తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. చిన్నారులకు క్రీడా పరికరాలు యోగ, వ్యాయామానికి అనువుగా పనులు చేపట్టామని, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసినట్లు వివరించారు.

**కేంద్ర ప్రభుత్వ భూ సంస్కరణల విభాగం**

కార్యదర్శి మనోజ్ జోషి మాట్లాడుతూ ప్రభుత్వం దేశంలో నలుమూలలకు నీటి వసతులు కల్పనకు వాటర్‌షెడ్ ద్వారా నిధులు సమకూర్చుతుందన్నారు. ఇందుకు స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేస్తున్నామని చెప్పారు. కొన్ని రాష్ట్రాలు త్వరగా మంచి పనులు పూర్తి చేస్తున్నాయని ప్రశంసించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం. శశిభూషణ్ కుమార్ మాట్లాడుతూ నీటి వసతులను పునరుద్ధరిస్తు న్నామన్నారు. అనంతరం "ఎన్స్యూరింగ్ వాటర్ సెక్యూరిటీ, నర్చరింగ్ వేస్ట్ ల్యాండ్, ఎంపవరింగ్ రూరల్ లైవ్లీ హుడ్స్ రాజస్థాన్" అనే పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ జాయింట్ సెక్రెటరీ నితిన్ కడే, రాష్ట్ర పంచాయతీరాజ్ సంచాలకులు మైలవరపు కృష్ణతేజ, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ అదనపు కమిషనర్ సి.పి.రెడ్డి, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, గ్రామీణ అభివృద్ధి శాఖ వాటర్ షెడ్ విభాగం సంచాల కులు వై.వి.కె.షణ్ముఖకుమార్, వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# సీపీ బ్రౌన్ సేవలు చిరస్మరణీయం

**ఆయన శ్రమ వల్లే తెలుగు భాషకు కొత్త జీవం - టీడీపీ కార్యాలయంలో జయంతి వేడుకలు**

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమ వారం సీపీ బ్రౌన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు, శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యుడు ఏవీ రమణ, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ బ్రౌన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నేతలు నివాళు లర్పించారు. అనం తరం నేతలు మాట్లాడుతూ తెలుగుభాషా ప్రాచుర్యానికి పదకోశ అభివృద్ధికి అపార కృషి చేసిన సీపీ బ్రౌన్ సేవలు చిరస్మ రణీయ మని పేర్కొన్నారు. ఆయన శ్రమ వల్ల తెలుగు భాషకు కొత్త జీవం లభించిందని, టీడీపీ ప్రభుత్వం తెలుగు అభ్యున్నతికి నిరంతర కృషి చేస్తుందని అన్నారు. సీపీ బ్రౌన్ చూపించిన మార్గం కొత్త తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

# కల్తీ నెయ్యిని ప్రసాదానికి వాడి సమర్థించుకుంటారా?

- సుబ్బారెడ్డి పాత్ర లేకపోతే ఎందుకు కోర్టుకు వెళ్లారు?
- కమీషన్ల కక్కుర్తి కోసమే వైసీపీ పెద్దలు కల్తీ చేశారు
- భోలే బాబా డైరెక్టర్లతో వ్యవహారాన్ని నడిపారు
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్



మంగళగిరి (చైతన్యరథం): రసాయనాలతో తయారు చేసిన నెయ్యిని శ్రీవారి ప్రసాదంలో ఉపయోగించి ఇంకా సమర్థించు కుంటారా అని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహిం చారు. ధన దాహంతో, కమీషన్లకు కక్కుర్తి కోసం ఎంతో పవిత్ర మైన శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేస్తారా అని ప్రశ్నించారు. కల్తీ నెయ్యి గురించి తెలిసి ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది భక్తులు బాధపడ్డారని, ప్రసాదాన్ని కల్తీ చేయడం మహాపాపమని దుయ్యబట్టారు. వైసీపీ హయాంలో ప్రభుత్వ పెద్దలు నిస్సిగ్గుగా వ్యవహరించారని విమర్శలు గుప్పించారు. వైసీపీ హయాంలో టీటీడీ చైర్మన్లగా పనిచేసిన జగన్‌రెడ్డి కుటుంబసభ్యులు శ్రీవారి సొమ్మును దోచుకోవటమే కాకుండా ప్రసాదాన్ని కల్తీ చేసి తిరుమల పవిత్రత దెబ్బ తీసి మహా పాపానికి ఒడిగట్టారని విచారం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో జరిగిన కల్తీ వ్యవహారంపై క్రైమ్.నెం 470/2024 ఎఫ్ఐఆర్‌తో సీబీఐ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు సిట్ విచారణ కొనసాగుతోందని తెలిపారు. సిట్ అరెస్ట్ చేసిన ఏ-16 సుగంధ ఆయిల్ అండ్ కెమికల్స్ సంస్థ యజమాని అజయ్ కుమా ర్ సుగంధ్ రిమాండ్ రిపోర్టులో సంచలన వాస్తవాలు బయట పడ్డాయని వివరించారు. ఈ అజయ్‌కుమార్ భోలే బాబా డైరెక్టర్ల కు అత్యంత సన్నిహితుడని, ఈ సుగంధ ఆయిల్ అండ్ కెమికల్స్ సంస్థ రూ.8 కోట్లకు పైగా విలువైన రసాయనాలు 2022-2024 కు మధ్య సరఫరా చేయగా భోలే బాబా డెయిరీకి ప్రమాదకర రసాయనాలు సరఫరా చేసి టీటీడీకి 68.17 లక్షల కిలోల కల్తీ నెయ్యిని సరఫరా చేసి రూ.251 కోట్లు దోచుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హర్ష్ ఫ్రెష్ ఫుడ్స్, హర్ష్ డెయిరీ పేరుతో భోలే బాబా పామాయిల్ పేరుతో తప్పుడు బిల్లులతో 6.5 లక్షల కిలోల మోనోగ్లిసరైడ్, అసిటిక్ యాసిడ్ ఎస్టర్‌లతో నెయ్యి తయారు చేశా రని దుయ్యబట్టారు. 68.17 లక్షల కిలోల కల్తీ నెయ్యితో తిరుమల ప్రసాదాలను అపవిత్రం చేసి పారదర్శకంగా ఉన్నామని సిగ్గు లేకుండా చెప్పుకుంటారా అని ధ్వజమెత్తారు. లడ్డూ కల్తీ చేసి వైసీపీ నేతలు పచ్చి అబద్ధాలు చెబుతున్నారని, పారదర్శకంగా నెయ్యి కొనుగోలు చేశామని బుకాయిస్తున్నారని ఆగ్రహించారు. పారద ర్శకం అంటున్న వైసీపీ అజయ్ సుగంధ్ రిమాండ్ రిపోర్టులోని అంశాలపై ఏం సమాధానమిస్తారు అని ప్రశ్నించారు. నెయ్యి కల్తీయే కాలేదంటూ సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబ ట్టారు. కల్తీపై భక్తుల నుంచి ఫిర్యాదులే రాలేదంటూ రాతలు రాస్తున్నారని, మరి 2022లో వైవీ సుబ్బారెడ్డి చైర్మన్‌గా ఉన్నప్పుడు నెయ్యిలో పామాయిల్ కలిసినట్టు నివేదికలు వచ్చినా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. భోలేబాబా డెయిరీ ఓనర్ హైద రాబాద్‌లో మే నెలలోనే వైవీ సుబ్బారెడ్డిని కలిసింది వాస్తవం కాదా అని సూటిగా ప్రశ్నించారు. చిన్న అప్పన్నని అడ్డం పెట్టుకుని భోలే బాబా డైరెక్టర్లతో రాయబేరాలు జరిపింది నిజం కాదా అని మండి పడ్డారు. సుబ్బారెడ్డికి కమీషన్లు ముట్టింది కాబట్టే కల్తీ నెయ్యి అని తెలిసి కూడా కాంట్రాక్టులు కొనసాగించారు, వాళ్లతో సెటిల్‌మెంట్ చేసుకున్నారని దుయ్యబట్టారు. భోలేబాబా డెయిరీలో డైరెక్టర్లుగా ఉన్న విపిన్ జైన్, పొమిల్ జైన్‌లే వైష్ణవి డెయిరీ స్పెషాలిటీస్‌లోనూ డైరెక్టర్లుగా ఉన్నారని వివరించారు. నెయ్యిలో నాణ్యత లేదని.. నెయ్యిలో కల్తీ జరిగిందని ఫిర్యాదులొచ్చినా కంపెనీ ఓనర్‌పై చర్యలు తీసుకోలేదని విమర్శించారు. వైసీపీ హయాంలో కమీషన్ల కోసం తెలిసే ప్రమాదకర రసాయనాలతో తయారు చేసిన నెయ్యిని ధన దాహంతో, కమీషన్లకు కక్కుర్తి కోసం వైసీపీ పెద్దలు ప్రసాదం లో వాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ నెయ్యి కేసులో సుబ్బారెడ్డి పాత్ర లేకపోతే, బ్యాంకు ఖాతాలు, లావాదేవీల వివరాలు ఇవ్వమని సిట్ అడిగితే ఎందుకు కోర్టుకు వెళ్లారు అని ప్రశ్నిం చారు. మార్చి 12, 2024 తేదీన టెండర్లు పిలిచి భోలే బాబా డైరెక్టర్లే పేరు మార్చుకుని నడిపిస్తున్న ఏఆర్ డెయిరీకి అనుగు ణంగా మే 8, 2024 తేదీన టెండర్ నిబంధనలు మార్చి, మే 15, 2024 తేదీన 10 లక్షల కిలోల నెయ్యి సరఫరా ఆర్డర్ కేవలం రూ.319లకు ఇచ్చింది వైసీపీ ప్రభుత్వంలో కాదా అని దుయ్యబ ట్టారు. ఒక్క లీటర్ కొనుగోలు చేయకుండా ప్రమాదకర రసాయ నాలతో చేసిన నెయ్యిని రూ.319కి టెండర్ ఫైనల్ చేసింది వైసీపీ పెద్దలే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెయ్యిని కల్తీ చేసింది భోలే బాబా డైరెక్టర్లు అయితే కల్తీ గురించి తెలిసి మొత్తం వ్యవహారాన్ని నడిపించింది వైసీపీ పెద్దలే అని ప్రజలు వాస్తవం తెలుసుకోవాలని కోరారు.

చైతన్యరథం

### శంకరగుప్తం డ్రైయిన్ సమస్య పరిష్కారానికి..

# రూ.21 కోట్లతో ప్రతిపాదనలు

**- మంత్రి నిమ్మల రామానాయుడు**



అమరావతి (చైతన్యరథం): డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలోని శంకరగుప్తం డ్రైన్ సమస్య పరిష్కారానికి రూ. 21 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ సమస్యపై ఇరిగేషన్ అధికారులతో మంత్రి నిమ్మల సోమవారం సమీక్షించారు. శంకరగుప్తం డ్రైన్ ద్వారా సముద్రపు నీరు చొచ్చుకువచ్చి వేలాది ఎకరాల్లో కొబ్బరి పంటను రైతాంగం నష్టపోయింది. గతంలో శంకరగుప్తం డ్రైన్‌ను ఇరిగేషన్ ఉన్నతాధికారులతో కలసి మంత్రి నిమ్మల పరిశీలించారు. స్థానిక కొబ్బరి రైతుల సమస్యలు అడిగి తెలుసుకుని, సమస్య పరిష్కారానికి ఉన్నత స్థాయి నిపుణుల కమిటీని పంపిస్తానని హామీ ఇచ్చారు. మంత్రి ఆదేశాల మేరకు ఆ ప్రాంతాన్ని నిపుణుల బృందం పరిశీలించింది. శంకరగుప్తం డ్రైన్ స్థితిగతులు, ముంపునకు గల కారణాలు, పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేసింది. సముద్రపు అలలతో ముంపుకు గురవుతున్న కేశవదాసుపాలెం, శంకరగుప్తం, పడమటిపాలెం, కేశనపల్లి, తూర్పుపాలెం, గొల్లపాలెం, కరవాక గ్రామాలను పరిశీలించి నివేదికను మంత్రికి అందజేసింది. నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా శంకరగుప్తం డ్రైన్ సమస్యను పరిష్కరించేలా రూ.21 కోట్ల మంజూరు చేయాలంటూ ఆర్థిక శాఖకు జలవనరుల శాఖ నుంచి ప్రతిపాదనలు పంపుతున్నట్లు మంత్రి నిమ్మల తెలిపారు. ఈ సమీక్షకు ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహామూర్తి, గోదావరి డెల్టా సీఈ, ఈఈలు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# టీడీపీతోనే బీసీల అభ్యున్నతి

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీతోనే బీసీలకు గుర్తింపు లభించిందని, రాజకీయ, ఆర్థిక, సామాజికంగా బీసీల అభ్యున్నతి సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను నూతన ఎన్నికైన అమరావతి కురుమ సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా శాఖ ప్రతినిధులు సోమవారం మర్యాపూర్వకంగా కలిశారు. పలు సమస్యల పరిష్కారానికి మంత్రికి వినతిపత్రం అందజేశారు. దీనిపై మంత్రి సవిత సానుకూలంగా స్పందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, వచ్చే ఆదరణ 3.0లో కురమలకు ప్రాధాన్యమిస్తున్నట్లు వెల్లడించారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి పథకాల అమలుకు శ్రీకారం చుడుతున్నామని, వాటిలోనూ కురమలకు ప్రాముఖ్యతనిస్తున్నట్లు తెలిపారు. బీసీల అభ్యున్నతే లక్ష్యంగా అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు సైతం బీసీల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. బీసీలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక గుర్తింపు లభించింది టీడీపీ ప్రభుత్వాల హయాంలోనేనన్నారు. బీసీలను జగన్ అణచివేస్తే, సీఎం చంద్రబాబు భుజాన పెట్టుకున్నారని తెలిపారు. నూతనంగా ఎన్నికైన అమరావతి కురుమ సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా శాఖ ప్రతినిధులను మంత్రి సవిత అభినందించారు. ఈ కార్యక్రమంలో నూతన కురమ గుంటూరు జిల్లా శాఖ అధ్యక్షుడు మర్రి వెంకట సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు బక్కా ఉమమాహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బి.రామకృష్ణ, ట్రెజరర్ కేవీ సత్యనారాయణ, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# మరో 10 కార్పొరేషన్లకు డైరెక్టర్ల నియామకం

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో మరో 10 కార్పొరేషన్లకు సంబంధించి బోర్డు డైరెక్టర్లను నియమిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 10 కార్పొరేషన్లలో మొత్తం 122 మందిని డైరెక్టర్లుగా నియమించారు. కొత్తగా నియమించిన వారిలో కూటమి ప్రభుత్వంలో భాగమైన టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నేతలు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డులో 13 మంది, రాష్ట్ర ఎస్సీ కమిషన్‌లో 5 గురు, రాష్ట్ర మైనార్టీ కమిషన్‌లో ముగ్గురు, లేబర్ వెల్ఫేర్ బోర్డులో 11 మంది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, కళింగ కోమటి / కళింగ వైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ బోర్డు, దాసరి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ, ముదలియార్ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, నాగవంశం వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, సగర/ఉప్పర వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్లలో 15 మంది చొప్పున డైరెక్టర్లను నియమించారు.

**1.ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు**

| | పేరు | నియోజకవర్గం | పార్టీ |
|---|---|---|---|
| 1 | బండారు రవికాంత్ | తెనాలి | జనసేన |
| 2 | భూలక్ష్మిఅంబటి | గన్నవరం (తూ.గో) | టిడిపి |
| 3 | భూమే వెంకట నారాయణ | రాప్తాడు | టిడిపి |
| 4 | డా. చిన్నరాజు గుడిపూడి | పెదకూరపాడు | టిడిపి |
| 5 | జగన్నాధరావు రాపర్ల | వినుకొండ | టిడిపి |
| 6 | కౌశిక్ వాయుగండ్ల | కర్నూలు | టిడిపి |
| 7 | మురళీమోహన్ | చంద్రగిరి | టిడిపి |
| 8 | నల్లే వీర ప్రసన్న కుమార్ | కాకినాడ రూరల్ | జనసేన |
| 9 | నీలపు విజయానంద రెడ్డి | విశాఖపట్నం | బిజెపి |
| 10 | ప్రదాన విజయరామ్ | శ్రీకాకుళం | టిడిపి |
| 11 | రాజారావు ముగడ | విశాఖపట్నం ఈస్ట్ | టిడిపి |
| 12 | రావిళ్ళ వీరేందర్ కుమార్ | కోవూరు | టిడిపి |
| 13 | వి.వి.సత్యనారాయణమూర్తి పోతుల | పాలకొల్లు | టిడిపి |

**2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్**

| | | | |
|---|---|---|---|
| 1 | ఆదినారాయణ ముక్కు | ఎచ్చెర్ల | టిడిపి |
| 2 | బాబు శ్రీపతి | సుళ్లూరుపేట | టిడిపి |
| 3 | భిక్షం మేకల | మాచర్ల | టిడిపి |
| 4 | డా. పాకనాటి గౌతం రాజ్ | యర్రగొండపాలెం | జనసేన |
| 5 | రాచపూడి సురేష్ | నందికొట్కూరు | టిడిపి |

**3. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ కమిషన్**

| | | | |
|---|---|---|---|
| 1 | బి. షఫియుల్లా | హిందూపురం | టిడిపి |
| 2 | జమీర్ పటాన్ | గుంటూరు ఈస్ట్ | టిడిపి |
| 3 | కఫీల్ బాషా షేక్ | ఒంగోలు | టిడిపి |

**4.ఆంధ్రప్రదేశ్ లేబర్ వెల్ఫేర్ బోర్డు**

| | | | |
|---|---|---|---|
| 1 | ఆరా. మహేశ్వరి | చంద్రగిరి | టిడిపి |
| 2 | అర్వరాజు నీలపాల | రాజానగరం | టిడిపి |
| 3 | దాడెం నారపరెడ్డి | పుట్టపర్తి | టిడిపి |
| 4 | జోగులు మోసియా | అరకు వ్యాలీ | టిడిపి |
| 5 | లోమద చంద్రమోహన్ రెడ్డి | కడప | టిడిపి |
| 6 | చింతా రేణుకా రాజు | ప్రత్తిపాడు | జనసేన |
| 7 | నల్లగోపుల వెంకటచలపతిరావు | కైకలూరు | జనసేన |
| 8 | పిడుగు వెంకట శివారెడ్డి | ప్రకాశం | బిజెపి |
| 9 | సాయిబాబు గడుల్లు | కాకినాడ సిటీ | టిడిపి |
| 10 | వెంకట రమణి ఏడుపాటి | విజయవాడ వెస్ట్ | టిడిపి |
| 11 | విశ్వనాథనాయుడు | కుప్పం | టిడిపి |

**5. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్**

| | | | |
|---|---|---|---|
| 1 | చల్లా లక్ష్మీ | పిఠాపురం | జనసేన |
| 2 | చిరంజీవిర్ మాజి | సాలూరు | టిడిపి |
| 3 | కొండనాయుడు రాజన | చోడవరం | టిడిపి |
| 4 | నరసింహారావు పాలూరి | నరసాపురం | టిడిపి |
| 5 | పసుపులాటి మురళీ కృష్ణ | తెనాలి | జనసేన |
| 6 | పుష్పావతి సాయన | గుడివాడ | టిడిపి |
| 7 | రమేష్ రత్నం | విజయవాడ ఈస్ట్ | టిడిపి |
| 8 | శివప్పారావు మామిడి | యలమంచిలి | టిడిపి |
| 9 | స్వరూప శనపాటి | అనకాపల్లి | టిడిపి |
| 10 | టి.డి. వరప్రసాద్ | తిరుపతి | బిజెపి |
| 11 | వి.సత్యనారాయణమూర్తి పెదిరెడ్డి | పాయకరావుపేట | టిడిపి |
| 12 | వి.వి.సూర్యసత్యనారాయణ గంగిశెట్టి | రాజానగరం | టిడిపి |
| 13 | వాసుదేవ తోట | తిరుపతి | టిడిపి |
| 14 | విన్నకోట శ్రీనివాసరావు | మంగళగిరి | టిడిపి |
| 15 | వీరేంద్రకుమార్ మల్లిపూడి | కాకినాడ సిటీ | టిడిపి |

**6. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కోమటి / కళింగ వైశ్య వెల్ఫేర్ అండ్డెవలప్ మెంట్ బోర్డు**

| | | | |
|---|---|---|---|
| 1 | బి. శ్రీకాంత్ | ఇచ్ఛాపురం | టిడిపి |
| 2 | దంప గోవిందరావు | టెక్కలి | టిడిపి |
| 3 | జామి వెంకటరావు | నరసన్నపేట | టిడిపి |
| 4 | మల్లేశ్వరరావు వర్ణశి | విజయనగరం | టిడిపి |
| 5 | పొట్నూరు అప్పారావు | విశాఖపట్నం | బిజెపి |
| 6 | పోట్నూరు కృష్ణమూర్తి | శ్రీకాకుళం | టిడిపి |
| 7 | పోట్నూరు రమేష్ | అముదాలవలస | టిడిపి |
| 8 | రమేష్ తూముల | పాలకొండ | టిడిపి |
| 9 | రవిశంకర్ గుప్తా | పలాస | టిడిపి |
| 10 | సాయిరమేశ సుంకరి | బొబ్బిలి | టిడిపి |
| 11 | సంతోష్ కుమార్ తంగుడు | విశాఖపట్నం ఈస్ట్ | టిడిపి |
| 12 | సతీష్ పాలకుర్తి | పెద్దాపురం | టిడిపి |
| 13 | శ్రీనివాసరావు కోరాడ | విశాఖపట్నం వెస్ట్ | టిడిపి |
| 14 | వారణాసి శివకుమార్ | కురుపాం | జనసేన |
| 15 | వూన సంతోష్ | ఇచ్ఛాపురం | టిడిపి |

**7. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రదాసరి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ**

| | | | |
|---|---|---|---|
| 1 | ఆనంద్ చెన్నూరి | రాయచోటీ | టిడిపి |
| 2 | చెన్నూరి బ్రహ్మయ్య | చిలకలూరిపేట | టిడిపి |
| 3 | గణివాడ బంగారునాయుడు | శృంగవరపుకోట | టిడిపి |
| 4 | కంచర్ల భవానీ శంకర్ | పిఠాపురం | జనసేన |
| 5 | కోల లోకయ్య | సత్యవేడు | టిడిపి |
| 6 | కొలపర్తి సురేష్ | కొత్తపేట | --- |
| 7 | కొండేటి ప్రేమ్ కుమార్ | తిరుపతి | బిజెపి |
| 8 | ఎం. ఆనంద్ కృష్ణ | మడకశిర | జనసేన |
| 9 | మామిడాల గిరిబాబు | నరసరావుపేట | టిడిపి |
| 10 | మనబోతుల శ్రీరామ | నందిగామ | టిడిపి |
| 11 | పడాల రామకృష్ణ | పెందుర్తి | టిడిపి |
| 12 | పెద్దింటి గోవిందరావు | పార్వతీపురం | --- |
| 13 | రంగుముద్రి సంజీవ్‌నాయుడు | పార్వతీపురం | టిడిపి |
| 14 | సుబ్బయ్య గోవిందు | మైదుకూరు | టిడిపి |
| 15 | వి.కె.బి.యు.రమణాజీ నానిగిరి | శృంగవరపుకోట | టిడిపి |

**8. ఆంధ్రప్రదేశ్ ముదలియర్ వెల్ఫేర్ అండ్డెవలప్ మెంట్ కార్పోరేషన్**

| | | | |
|---|---|---|---|
| 1 | ఎ. నాగరాజు | పూతలపట్టు | టిడిపి |
| 2 | బి.డి. బాలాజీ | తిరుపతి | బిజెపి |
| 3 | జి. మణికంఠ | పుంగనూరు | జనసేన |
| 4 | కె. నమశివాయం | సత్యవేడు | టిడిపి |
| 5 | ఎం. మణి | కుప్పం | టిడిపి |
| 6 | ఎం. శ్రీకాంత్ | పుంగనూరు | టిడిపి |
| 7 | ఎన్.ఎన్. ధనపాల్ | నగరి | టిడిపి |
| 8 | ఎన్. భాస్కరన్ | సత్యవేడు | టిడిపి |
| 9 | పెరుమాళ్ మధుబాబు | తిరుపతి | టిడిపి |
| 10 | ఎస్. ముత్తయ్య | నగరి | టిడిపి |
| 11 | ఎస్. శరవణ | చంద్రగిరి | టిడిపి |
| 12 | ఎస్కే. శ్రీధర్ | తిరుపతి | టిడిపి |
| 13 | ఎస్.ఎస్. నటరాజన్ | గంగాధర నెల్లూరు | టిడిపి |
| 14 | వి. గోపాలకృష్ణన్ | చిత్తూరు | టిడిపి |
| 15 | వినోద్ కుమార్ | కుప్పం | టిడిపి |

**9.ఆంధ్రప్రదేశ్ నాగవంశం వెల్ఫేర్ అండ్డెవలప్ మెంట్ కార్పోరేషన్**

| | | | |
|---|---|---|---|
| 1 | ఆకంద సన్యాసిరావు | పాతపట్నం | టిడిపి |
| 2 | అంకేపల్లి విజయలక్ష్మి | అముదాలవలస | టిడిపి |
| 3 | అప్పికొండ అనంతకుమార్ | భీమిలి | జనసేన |
| 4 | బోని కుమార్ స్వామి | విజయనగరం | టిడిపి |
| 5 | బుర్లే లలిత కుమారి | పాతపట్నం | టిడిపి |
| 6 | గాదు అప్పలనాయుడు | విశాఖపట్నం ఈస్ట్ | టిడిపి |
| 7 | గాదు సన్యాసినాయుడు | భీమిలి | టిడిపి |
| 8 | హనుమంతు శంకరరావు | పార్వతీపురం | టిడిపి |
| 9 | జరజపు దిలీప్ | సాలూరు | జనసేన |
| 10 | కళ్ల సత్యవతి | నెల్లిమర్ల | టిడిపి |
| 11 | కొండల శ్రీనివాస్ | విజయనగరం | బిజెపి |
| 12 | లక్ష్మణరావు కళ్ల | నిడదవోలు | టిడిపి |
| 13 | మొకర ఆదిబాబు | విజయవాడ ఈస్ట్ | టిడిపి |
| 14 | రమణ దోకర్ | విశాఖపట్నం సౌత్ | టిడిపి |
| 15 | సురాల సత్యవర ప్రసాద్ | భీమిలి | టిడిపి |

**10. ఆంధ్రప్రదేశ్ సగర/ఉప్పర వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్**

| | | | |
|---|---|---|---|
| 1 | ఆనందరాజు | రాయదుర్గం | టిడిపి |
| 2 | ఆరేపల్లి మల్లికార్జునరావు | గిద్దలూరు | టిడిపి |
| 3 | చందర్‌శేఖర్ పెట్ట | ప్రొద్దుటూరు | టిడిపి |
| 4 | దలవటం మణిప్రియ | హిందూపురం | జనసేన |
| 5 | దుంపాల సుబ్బారావు | బాపట్ల | టిడిపి |
| 6 | గజ్జెల గణేశ్ | కైకలూరు | టిడిపి |
| 7 | గంటా సత్యనారాయణ | విశాఖపట్నం | బిజెపి |
| 8 | గుర్రం నూకరాజు | గాజువాక | టిడిపి |
| 9 | ఎల్.వి. ప్రసాద్ | పత్తికొండ | టిడిపి |
| 10 | మొగిలి అప్పారావు | పిఠాపురం | జనసేన |
| 11 | ములికి సూరిబాబు | తుని | టిడిపి |
| 12 | నంగన రాంబాబు | ఉండి | టిడిపి |
| 13 | పి. మాదన్న | పాణ్యం | టిడిపి |
| 14 | తడిశెట్టి వీరస్వామి | పెనమలూరు | టిడిపి |
| 15 | యు. సురేశ్ కుమార్ | నంద్యాల | టిడిపి |

చైతన్యరథం

# రాష్ట్రంలో అపెక్స్ యోగా నేచురోపతి రీసెర్చ్ సెంటర్

- దేశంలోనే తొలిసారిగా రూ.750 కోట్లతో నిర్మాణం
- భూమి కేటాయించాలని కేంద్ర ఆయుష్ శాఖ లేఖ
- 450 పడకలతో అందుబాటులో ప్రకృతి వైద్యసేవలు
- యూజీలో వంద, పీజీలో 20 చొప్పున సీట్లు రాక
- పరిశోధనలు, శిక్షణ కార్యక్రమాలకు ప్రత్యేక కేంద్రం
- కేంద్రానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ కృతజ్ఞతలు

అమరావతి (చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వం దేశంలోనే తొలిసా రిగా అపెక్స్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ ఫర్ యోగా అండ్ నేచురోపతి (ఆర్వైఎస్)ను రాష్ట్రంలో రూ.750 కోట్లతో ఏర్పాటుచేసేందుకు ముందుకొచ్చిందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఎయిమ్స్ తరహాలో కేంద్ర ప్రభుత్వం ద్వారానే ఈ సంస్థ కార్యకలాపాలు కొనసాగుతాయని పేర్కొన్నారు సెంట్రల్ కౌన్సెల్ ఫర్ రీసెర్చి అండ్ యోగా అండ్ నేచురోపతి (మినిస్టరీ ఆఫ్ ఆయుష్) ద్వారా ఏర్పాటుకానున్న ఈ ప్రముఖ విద్యా సంస్థలో యూజీ (బ్యాచులర్ ఆఫ్ నేచురోపతి అండ్ యోగా సర్జరీ)లో తొలి ఏడాదిలో వంద సీట్లు, పీజీలో 20 సీట్ల చొప్పున భర్తీ జరుగుతుందని ప్రకటించారు. ఇందుకు అనుగుణంగా 450 పడకలతో అన్ని రకాల వసతులతో నేచురోపతి (ప్రకృతి) ఆసుపత్రి అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ సంస్థలో రీసెర్చి అండ్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు అవుతుందని పేర్కొన్నారు. ప్రఖ్యాత విద్యా సంస్థ ఏర్పాటుకు 40 ఎకరాలను కేటాయించాలని కేంద్ర ఆయుష్ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసిందని చెప్పారు. కొత్త వైద్య కళాశాల రాకతో నేచురోపతి వైద్యం మరింత విస్తరిస్తుం దని, నేచురోపతి వైద్యులు పెరుగుతారని మంత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాను చేసిన విజ్ఞప్తి మేరకు కేంద్ర ఆయుష్ శాఖ సానుకూలంగా స్పందించి అతున్నత సంస్థ ఏర్పాటుకు ముందుకు రావడంపై ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. కొన్ని రాష్ట్రాల్లో ఆయుష్ శాఖ తరపున జాతీయ వైద్య సంస్థలు నడుస్తున్నాయి. వీటికంటే ఉన్నత స్థాయిలో రాష్ట్రంలో రాబోయే ఈ సంస్థ ద్వారా కార్యకలాపాలు కొనసాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

**ప్రత్తిపాడు మండలంలో రీసెర్చి ఇనిస్టిట్యూట్**

గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం నడింపాలెం (కాటూరు వైద్య కళాశాల వద్ద) సమీపంలో రూ.100 కోట్లతో కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ ఆఫ్ యోగా, నేచురోపతి సంస్థను ఏర్పాటు చేయబోతుంది. దీనికి అనుగుణంగా కూటమి ప్రభుత్వం 12.96 ఎకరాల భూమిని కేటాయించింది. ఇక్కడ కేవ లం వైద్యసేవలు మాత్రమే అందుబాటులోకి వస్తాయి. ఈ సంస్థ కూడా కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోనే నడుస్తుంది. విశాఖలో నేచు రోపతి కళాశాల నిర్మాణాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో నడుస్తున్నాయి. 2026-27 విద్యా సంవత్సరం నుంచి ఈ కళాశా లలో నేచురోపతి కోర్సులో వంద సీట్ల భర్తీకి కేంద్రం నుంచి ఆమో దం లభించనుంది.

**తొలిసారిగా రూ.165.65 కోట్లు**

గతంలో ఎన్నడూలేని విధంగా కేంద్ర ఆయుష్ శాఖ 2025-26 బడ్జెట్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.165.65 కోట్లను కేటా యించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో ఇందుకు సంబంధించిన నిధులు కేటాయించనున్నాయి. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే తొలివిడత కింద తన వాటా కింద 50 శాతం నిధులు మంజూరు చేసింది. దీనికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను కూడా విడు దల చేసింది. కేంద్రం ఆమో దం తెలిపిన ప్రకారం రాష్ట్రంలో కొత్తగా ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆసుపత్రులు ఏర్పాటుకానున్నాయి. అలాగే ధర్మ వరంలో ఆయుర్వే ద వైద్యకళాశాల కొత్తగా రాబోతుంది. ముఖ్యమైన పట్టణంలో యూనాని వైద్య కళాశాల కూడా ఏర్పాటుకానుంది. మంత్రి సత్యకుమార్ చూపుతున్న చొరవతో ఆయుష్ వైద్యానికి మహర్దశ పట్టింది.

# విశాఖలో అతిపెద్ద పీసీబీ తయారీ కేంద్రం

- రూ.1,595 కోట్లతో సిర్మా రావడం శుభపరిణామం
- సీఐఐ సదస్సుతో గ్లోబల్ దృష్టికి ఆంధ్రప్రదేశ్
- లోకేష్ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చారు
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఏమిటో చూపించారు
- జగన్ పెట్టుబడిదారులను పారిపోయేలా చేశారు
- విశాఖ సమ్మిట్‌ను డైవర్ట్ చేసేందుకే 12న వైసీపీ ధర్నా
- ఏపీ బయోడైవర్సిటీ బోర్డ్ చైర్మన్ ఎన్.విజయ్‌కుమార్

మంగళగిరి(చైతన్యరథం): ఏపీ ప్రజల దశ దిశను మార్చేందుకు 17 నెలలుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చేసిన కృషి అంతా ఈ నెల 14, 15న విశాఖలో ఆవిష్కృతం కానుందని ఏపీ బయోడైవర్సిటీ బోర్డ్ చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్ తెలిపారు. ఏపీలో అతిపెద్ద పీసీబీ తయారీ కేంద్రాన్ని పెట్టబడానికి సిర్మా ఎస్‌బీఎస్ ముందుకు రావడం శుభ పరిణామమని సంతోషం వ్యక్తం చేశారు. సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడా రు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రత్యేక వారంగా ఈ వారం నిలవనుంది. విశాఖలో 14, 15న సీఐఐ భాగస్వామ్యంతో సదస్సు జరగనుంది. మన దశ దిశను మార్చేందుకు గత 17 నెలలుగా కూటమి ప్రభుత్వం చేసిన కృషి అంతా విశాఖలో ఆవిష్కృతం కానుంది. జగన్‌రెడ్డి చేసిన అంకెల గారడిలా ఈ సమ్మిట్ ఉండ దు. ముందుగానే ప్రతి కంపెనీతో ప్రత్యక్షంగా భేటీ అయ్యి పూర్తి అవగాహనతో సమ్మిట్ జరగనుంది. ఈ సమ్మిట్ కోసం గత మూడు నెలల నుండే ప్రతి మంత్రి కృషి చేస్తున్నారు. వివిధ దేశాలకు వెళ్లి అక్కడ అనేకమంది దిగ్గజ పారిశ్రామికవేత్తలతో భేటీలు, రోడ్ షోలు నిర్వహించారు. ముఖ్యంగా మంత్రి నారా లోకేష్ పర్యటనలు పారిశ్రామికవేత్తలకు రాష్ట్రంపై బలమైన నమ్మకాన్ని పెంచింది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాల ను, మానవ వనరులను వివరించి రాష్ట్రానికి ఆహ్వానించారు. వాటి ఫలితాలే నేడు విశాఖలో చూడనున్నాం. ఆంధ్రప్రదేశ్ దిశను మార్చే చారిత్రాత్మక వేదికగా విశాఖ సదస్సు నిలవనుంది.



వీటి ఫలితాలు రాబోయే 3, 4 సంవత్సరాల్లోనే అందరూ చూస్తారు. ఈ సదస్సు ద్వారా పెట్టుబడుల యుగానికి పునాది పడటం మాత్రమే కాదు, నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్‌ను గ్లోబల్ దృష్టికి ఎలా పరిచయం చేశారో నేడు ఆంధ్రప్రదేశ్‌పై గ్లోబల్ దృష్టిని చంద్రబాబు ఆకర్షించనున్నారు. పెట్టుబడులకు మరోసారి ఏపీని గమ్యస్థా నంగా చంద్రబాబు నిలపనున్నారు.

2014-19లో కూడా ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చిన నాయకుడు చంద్రబాబేనని అధికార రికార్డులే చెబుతున్నాయి. 2014-19 మధ్య రాష్ట్రానికి రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, దీని ద్వారా 5.13 లక్షల మంది యువతకు ఉద్యోగా లు వచ్చాయని నాటి పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి అసెంబ్లీలో సాక్షిగా సమాధానం ఇచ్చారు. ఇప్పుడు అదే అభివృద్ధి శకాన్ని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లే నాందిగా విశాఖలో జరుగనున్న ఈ సీఐఐ సమ్మిట్ ఉండబోతోంది. రాష్ట్ర అభివృద్ధి మళ్లీ ట్రాక్‌పైకి వచ్చిందని ప్రపంచానికి చూపించే వేదికగా ఇది నిలుస్తోంది. ఈ సమ్మిట్‌లో సుమారు రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులకు 410 ఒప్పందాలు కుదరబోతున్నాయి. దీని ద్వారా రాష్ట్ర యువతకు 7.5 లక్షల ఉద్యోగాలు లభించే అవకాశ ముంది. 20 దేశాల నుంచి పారిశ్రామికవేత్తలు హాజరవుతున్నారు. ఇది ఆంధ్రప్రదేశ్‌కు గ్లోబల్ పెట్టుబడిదారుల నమ్మకం తిరిగి వచ్చిన సంకేతంగా భావించవచ్చు. గతంలో జగన్‌రెడ్డి కూడా సీఐఐ భాగస్వామ్యంతో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ అంటూ డ్రామాలు అడాడు. నాడు ఒప్పందాలు చేసుకున్న రూ.13 లక్షల కోట్ల పెట్టుబడుల్లో రూ.9 లక్షల కోట్ల వరకు బినామీ ఒప్పందాలే. మిగిలిన పెట్టుబడులు ఎక్కడికి వెళ్లాయో తెలియదు. కాలేజీ విద్యార్థులకు కోటులు వేసి బ్రోచర్లనే ఒప్పందాలుగా చూపించారని దుయ్యబట్టారు.

**డిస్ట్రక్షన్ నుంచి డెవలప్‌మెంట్ వైపుకు ఏపీ అడుగులు**

యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుంది. ఐటీ రంగానికి కేంద్రంగా విశాఖను మారుస్తున్నారు. రాష్ట్రాన్ని ఏఐ హబ్‌గా నిలుపుతున్నారు. మౌలిక సదుపాయాలను అభివృద్ధి పరుస్తున్నాం. పరిశ్రమలను ఆకర్షిస్తున్నాం. గ్రీన్ ఎనర్జీ పాలసీ ప్రకటనతో రాయలసీమ వెలిగిపోతుంది. ఉత్తరాంధ్రలో కొన్ని జిల్లాలతో పోలిస్తే రాయలసీమ జిల్లా జీడీపీ అధికంగా ఉంది. అది కేవలం చంద్రబాబు విజన్‌తోనే సాధ్యమైంది. విశాఖ, అనంతపురం, తాడేపల్లిగూడెం, కర్నూలు, గన్నవరం ప్రాంతాలు పారిశ్రామిక కేంద్రాలు అభివృద్ధి చెందుతున్నాయి. ఓర్వకల్లు, కొప్పర్తి నాడ్‌లు కేంద్ర సహకారంతో అభివృద్ధి చెందుతుంది. ఇది కేవలం చంద్ర బాబు, లోకేష్ శ్రమ వలనే సాధ్యమైంది. ప్రపంచ ఆర్థిక వేదికలో ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ హబ్‌గా మన మంత్రులు నిలిపారు. టీసీ ఎస్ కంపెనీ విశాఖలో బిల్డింగ్ నిర్మాణం దాదాపు పూర్తి అయింది. త్వరలో ప్రారంభం కానుంది. 15 బిలియన్ డాలర్లతో గూగుల్ ఏఐ సిటీని నిర్మించనుంది. దీని ద్వారా 1.80 లక్షల మంది యువ తకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందనున్నాయి. అనకాపల్లిలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను రూ.1.35 లక్షల కోట్లతో ఆర్సెలార్ మిట్టల్, నిప్పాన్ కంపెనీలు పెట్టనున్నాయి. అమరావతిలో క్వాంటం వ్యాలీని ఐబీఎం, టీసీఎస్ నెలకొల్పనుంది.

వీటితో పాటు ఎంఎస్ఎంఈలు, మహిళా పారిశ్రామికవేత్తలను ప్రభుత్వం ప్రోత్స హిస్తుంది. ఇలా అభివృద్ధిని ఒకే ప్రాంతానికి పరిమితం చేయకుం డా అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరిచేందుకు పెట్టుబడుల వికేంద్రీకరణకు ప్రభుత్వం పూనుకుంది. వీటన్నింటినీ, సీఐఐ సమ్మిట్ నుంచి ప్రజలను డైవర్ట్ చేసేందుకే జగన్‌రెడ్డి 12న పీపీపీ విధానంపై ధర్నాకు పిలుపునిచ్చాడు. విశ్వామిత్రుని యాగంలో ఉంటే మారీచులు సారాయి పోసినట్లు జగన్‌రెడ్డి పెట్టుబడులను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు. విశ్వామిత్రుని యజ్ఞాన్ని రామ లక్ష్మణులు ఏ విధంగా నిర్విఘ్నంగా కొనసాగించారో అలానే పెట్టు బడుల వరద అనే యజ్ఞాన్ని చంద్రబాబు, లోకేష్‌లు ఉన్నంత కాలంగా మారీచుడులాంటి జగన్‌రెడ్డి ఏమి చేయలేడు. పెట్టుబడు లను అడ్డుకోవడం జగన్‌రెడ్డి తరం కాదు. రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి అభివృద్ధి దిశగా ముందుకువెళుతుందని తెలిపారు.

**దేశంలోనే అతిపెద్ద తయారీ కేంద్రం**

దేశంలోనే అతిపెద్ద పీసీబీ తయారీ కేంద్రం మన ఏపీలో పెట్టనుంది. సిర్మా ఎస్‌జీఎస్ రాష్ట్రానికి రావడానికి కారణం వేగంగా అన్ని అనుమతులు ఇవ్వడమే. ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో దేశీ దిగ్గజం అయిన సిర్మా ఎస్‌జీఎస్ టెక్నాలజీ లిమిటెడ్ మన రాష్ట్రాన్ని ఎంచుకుంది. రూ.1,595 కోట్లతో భారీ పెట్టుబడి పెట్టడానికి నిర్ణయించుకోవడం మన రాష్ట్ర ప్రభుత్వం యొక్క దార్శనికతకు, చిత్తశుద్ధికి తిరుగులేని నిదర్శనం.

ఈ ప్రాజెక్ట్ ద్వారా 2,170 మంది స్థానిక యువతకు అత్యంత నైపుణ్యం కలిగిన ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. పరిశ్రమలకు అవసరమైన భూమి, నీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల సమస్యలకు ప్రభుత్వం తరపున 'రెడీమేడ్ టైలర్‌మేడ్ సొల్యూషన్స్' తక్షణమే అందించి, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటే ఏమిటో తెలియజేసింది. ఏటా సైన్స్, టెక్నాలజీ, ఇంజ నీరింగ్ నైపుణ్యం కలిగిన యువత మన రాష్ట్రంలో అందుబా టులో ఉండడం, ఎగుమతులు, దిగుమతులు సులభతరం చేసే పోర్ట్‌లకు దగ్గరగా ఉండటం కూడా కలిసి వచ్చింది. "మాకు వేగం కావాలి. అందుకే ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్నాం" అని సెర్మా ఎస్‌జీఎస్ మేనేజింగ్ డైరెక్టర్ జేఎస్ గుజ్రాల్ స్పష్టంగా తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకులలో దేశంలో సత్తా చూపిన తరువాత, 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అని మన మంత్రి లోకేశ్ అన్న మాటలు దిగ్గజ సంస్థలను మంత్రం లా ఆకర్షించాయి. పరిశ్రమలకు మన ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ఫలితాలు వస్తున్నాయి. ఈ పెట్టుబడి ద్వారా దేశం ఏటా సుమారు $70 బిలియన్ల ఎలక్ట్రానిక్స్ దిగుమతి బిల్లును తగ్గించుకోవడానికి దోహదపడుతుంది. స్వదేశంలోనే తయా రీ(Backward Integration) జరగడం ద్వారా, ఆంధ్రప్రదేశ్‌లో ఒక పటిష్టమైన ఎలక్ట్రానిక్స్ తయారీ ఎకోసిస్టమ్ ఏర్పడుతుంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా మారి వేగంగా రాష్ట్రం అభివృద్ధి చెందు తుంది. ప్రీమియర్ ఎనర్జీస్ తెలంగాణ నుంచి మన రాష్ట్రానికి వస్తున్నట్లు ప్రకటించడం అభినందనీయమని సంతోషం వ్యక్తం చేశారు. విశాఖ సీఐఐ సమ్మిట్‌లో అందరూ పాల్గొనాలని, వీలైతే వారిని ఘనంగా స్వాగతించాలని వైసీపీ నేతలను కోరారు. సమ్మి ట్ విశాఖలోనే జరుగుతుంది, కానీ పెట్టుబడులు రాష్ట్రం మొత్తం వస్తాయని, అందువల్ల ఇది రాజకీయంగా వాడుకోవద్దని వైసీపీ నేతలను హెచ్చరించారు. పెట్టుబడులకు సహకరించండి.. విషం చిమ్మడం మానుకోండని హితవుపలికారు.

# కలిసి పనిచేద్దాం..పర్యాటకాభివృద్ధి సాధిద్దాం

- పెట్టుబడుల సాధనకు కృషి చేస్తే భరోసా కల్పిస్తాం
- రాష్ట్ర ఆర్థిక పురోగతికి దేశ, విదేశాల్లో పర్యటిద్దాం
- యువతకు ఉపాధి కల్పించడమే తొలి ప్రాధాన్యం
- టూరిజం స్టేక్‌హోల్డర్స్‌కు మంత్రి కందుల పిలుపు
- విజయవాడ-సింగపూర్ నాన్‌స్టాప్ ఫ్లైట్ పోస్టర్ ఆవిష్కరణ




విజయవాడ(చైతన్యరథం): ఆర్థిక పురోగతి, ఉపాధి అవకాశాలు, రాష్ట్రానికి ప్రాచుర్యం కల్పించడమే లక్ష్యంగా కలిసి దేశ, విదేశాల్లో పర్యటిద్దామని తద్వారా పర్యాటక పెట్టుబడులు సాధించి ఆకాశమే హద్దుగా పర్యాటకాభివృద్ధి చేద్దామని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. సోమవారం విజయవాడలోని గుణదలలో ఉన్న హయత్ హోటల్‌లో ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో టూరిజం స్టేక్ హోల్డర్లతో జరిగిన చర్చా వేదికలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా నవంబరు 15న విజయవాడ నుంచి సింగపూర్ ఇండిగో నాన్ స్టాప్ ఫ్లైట్‌కు సంబంధించిన పోస్టర్‌ను మంత్రి దుర్గేష్ ఆవిష్కరించారు. నవంబర్ 15న 6ఈ 1029 నెంబర్ గల విమాన సర్వీస్ ఉదయం 10.05కు విజయవాడలో బయలుదేరుతుందని అదేరోజు సాయంత్రం 4.40 గంటలకు సింగపూర్ చేరుతుందన్నా రు. అదేరోజు 6ఈ 1030 నెంబర్ గల మరో విమాన సర్వీస్ సింగపూర్ నుంచి అక్కడి కాలమానం ప్రకారం ఉదయం 6.10కు బయలుదేరి 7.45కు విజయవాడకు చేరుతుందన్నారు. నూతన పర్యాటక రంగ పాలసీతో అభివృద్ధికి అడుగులు పడ్డాయని, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల భాగస్వామ్యంతో పర్యాటకం పరుగులు పెడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ వారు దానికి అనుబంధంగా టూరిజంకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి అందులో వివిధ విభాగాలకు కార్యవర్గ సభ్యులను నియమించి వారిని సమావేశ పరచడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని తెలిపారు. కామన్ ప్లాట్ ఫామ్ తీసుకు రావడంలో చొరవ చూపిన ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు, ఏపీ హోటల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.వి.స్వామిలను ప్రత్యేకంగా అభినందించారు. అదే విధంగా హయత్ హోటల్ ఫైవ్ స్టార్ రేటింగ్ పొందిన సందర్భంగా ఆ హోటల్ యజమాని ఆర్. స్వామిని అభినందించారు. పీపీపీ విధానంలో ఇన్వెస్టర్లు ముందు కొస్తే ప్రభుత్వం తరపున ల్యాండ్ పార్సల్, రాయితీలు, ప్రోత్సా హకాలు తదితర అవసరమైన సహకారం అందిస్తామన్నారు. మంచి గ్రూప్‌లతో టైఅప్ అవ్వాలని సూచిస్తూ ఆకాశమే హద్దుగా అభివృద్ధి సాధనకు కలిసిరవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పరంగా ఏ ఇబ్బందులు లేకుండా సింగిల్ విండో విధానంలో త్వరితగతిన అనుమతులు జారీ చేస్తామన్నారు. కేరళ కంటే అద్భుతమైన ప్రకృతి సౌందర్యం ఆంధ్రప్రదేశ్ సొంతమని అన్నారు. రాష్ట్ర ప్రకృతి సౌందర్యాలను సరైన రీతిలో ప్రచారం చేసుకోలేక పోయామని, ఇకపై అద్భుతంగా ప్రమోషన్స్ కల్పించడమే ధ్యేయం గా పనిచేస్తామని పేర్కొన్నారు. అందరం కలిసి సరైన కార్యాచరణ ఏర్పాటు చేసుకుని దేశ, విదేశాల్లో పర్యటించి సరైన ప్రచారం కల్పించేందుకు చొరవ తీసుకుందామని పిలుపునిచ్చారు. ఈ సమా వేశంలో ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజి, పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ శ, ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొట్లూరి భాస్కర రావు, సుబ్బారావు రావూరి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ బి.రాజ శేఖర్, ఏపీ హోటల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.వి. స్వామి, పర్యాటక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బియ్యం నిల్వలకు గోడౌన్లు సిద్ధం చేసుకోవాలి

- ప్రతి దానిలో ఏఐ కెమెరాలు ఏర్పాటు చేయాలి
- మిల్లర్ల బ్యాంకు గ్యారంటీలకు చర్యలు తీసుకోవాలి
- పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశం
- రైస్‌మిల్లర్ల ప్రతినిధులు, అధికారులతో సమీక్ష



విజయవాడ (చైతన్యరథం): ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు అనంతరం సీఎంఆర్ రైస్ నిల్వ కోసం అవసరమైన స్టోరేజ్ గోడౌ న్‌లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. సచివాల యం రెండో బ్లాక్‌లోని తన ఛాంబరులో సోమవారం రైస్ మిల్లర్స్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. గత ఏడాది కూటమి ప్రభు త్వం రైతులకు న్యాయం చేయడంతో పాటు ధాన్యం కొనుగోలులో చరిత్ర సృష్టించిందన్నారు. ఈ సీజన్‌లో పౌర సరఫరాల శాఖకు 20 లక్షల మెట్రిక్ టన్నులు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు 14 లక్షల మెట్రిక్ టన్నులు సీఎంఆర్ రైస్ నిల్వల కోసం గోడౌన్ల ను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. డ్రైయర్లు సౌక ర్యాలు ఉన్న రైస్ మిల్లులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి గోడౌన్ వద్ద నిరంతర నిఘా ఉండేలా ఏఐ కెమెరాలు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. జిల్లాల వారీగా రైస్ మిల్లర్లు 1:2 బ్యాంక్ గ్యారంటీలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచిం చారు. ఇందుకు సుమారు 35 బ్యాంకులు సేవలు అందిస్తున్నాయ ని తెలిపారు. ఈ సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సివిల్ సప్లయిస్ మేనేజింగ్ డైరెక్టర్ ఢిల్లీరావు హాజరయ్యారు. ఈ కార్యక్ర మంలో సివిల్ సప్లయిస్ సెక్రటరీ సౌరభ్‌గౌర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, సెక్రటరీ సూరిబాబు, నాయకులు సత్యనారాయణరాజు, వీరయ్య, లలిత శ్రీనివాస్, పట్టాభి శ్రీనివాస్, పౌరసరఫరాల అధికారులు పాల్గొన్నారు.

# గోపిరెడ్డి అనుచరుల భూమి కబ్జా

- అక్రమాలపై గ్రీవెన్స్‌లో బాధితుల ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన ప్రభుత్వ విప్ అనురాధ



మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమ వారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, మాజీ మంత్రి, ఏపీ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ సుజయ్‌కృష్ణ రంగారావు అర్జీలు స్వీకరించారు. పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం బుచ్చిపాపన్నపాలెం గ్రామానికి చెందిన అంజిరెడ్డి సమస్యను వివరిస్తూ తమ గ్రామంలో సర్వే నెం. 152/1 లో 0.50 సెంట్ల భూమి ఉండగా పోతురెడ్డి సుబ్బారెడ్డి సుమారు 0.20 సెంట్లను కబ్జా చేశారు. సుబ్బారెడ్డికి, తమకు ఉన్న పొలం హద్దు గట్టును ట్రాక్టరుతో పగులగొట్టి అక్రమంగా దున్నుకుని సాగుచేసుకుంటున్నాడు. రెండు సార్లు సర్వేయర్‌ను తీసుకు వచ్చి హద్దు రాళ్లు వేయించుకున్నా వాటిని అక్రమంగా తొలగించి తమ దుర్భషలాడి చంపుతామని బెదిరిస్తున్నాడు. దీనిపై రొంపిచర్ల పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే ఇప్పటివరకు న్యాయం జరగలేదు. అలాగే 04-10-2025న పి.వెంకటేశ్వరరెడ్డి అనే వ్యక్తి య.1.55 సెంట్ల పొలంలో గట్టు పగులగొట్టి భూమిని ధ్వంసం చేశాడు. దీని వెనుక మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అనుచరుల ప్రోత్సా హం ఉంది. రాజకీయ కక్షతో తాము ఇబ్బందులు ఎదుర్కొంటు న్నాం. స్థానిక ఎస్ఐ కూడా న్యాయం చేయకుండా బెదిరింపులకు గురిచేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని భూమి సమస్యను పరి ష్కరించాలని కోరారు.

### భూమి సమస్యను పరిష్కరించండి

ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం అక్కపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో తనకు ప్రభుత్వం 1993లో అసైన్‌మెంట్ కింద సర్వే నం.634/2లో 4.94 సెంట్ల భూమిను మంజూరు చేసింది. తనకు ఐదుగురు అన్నదమ్ములు ఉన్నప్పటికీ వారిలో ముగ్గురికి ఇప్పటికే ప్రభుత్వం వేరువేరు సర్వే నంబర్లలో (634/1, 634/2, 634/3) భూములు మంజూరు చేసింది. అయితే తాను పొందిన భూమిని కూడా పంచాలని అన్నదమ్ములు ఒత్తిడి చేస్తూ ఇంటికి వచ్చి గొడవపడి గ్రామ సర్పంచ్ సహకారంతో అసైన్‌మెంట్ భూమిపై పంచాయతీ పత్రాలు తయారు చేసుకున్నారు. దీంతో తనకు ఉన్న 4.94 సెంట్ల భూమిలో ప్రస్తుతం 1.70 సెంట్లు మాత్రమే తన ఆధీనంలో ఉంది. మిగతా భూమిని వీఆర్వో చట్ట విరుద్ధంగా ఇతరులకు సంక్రమింపజేశారు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### ఎంపీడీవో అక్రమాలు

గుంటూరు జిల్లా తాడికొండ మండలం గరికపాడు గ్రామానికి చెందిన బ్రహ్మేశ్వరరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గత ప్రభుత్వ హయాంలో ప్రజల కోసం పనిచేయాల్సిన ఎంపీడీవో తన పదవిని, కులాన్ని ఉపయోగించి స్వప్రయోజనార్థం అక్రమాలకు పాల్పడ్డారు. ఈ విషయంపై తాడికొండ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైనప్పటికీ మూడేళ్లు గడిచినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అలాగే తన బావ పిన్నక వెంకటకృష్ణ 2004లో లాం పంచాయతీ అమరావతి మెయిన్ రోడ్ ఫేసింగ్‌తో 314 చ.గజాల స్థలం కొని అందులో 182 చదరపు గజాల స్థలం మల్లికార్జునకు విక్రయించ గా అందులో అతను షాపులు నిర్మించుకున్నాడు. మిగిలిన 132 చదరపు గజాల స్థలాన్ని ఎంపీడీవో పొన్నరుసు శ్రీనివాస పద్మాకర్ అధికార దుర్వినియోగం చేసి అక్రమంగా ఆక్రమించి విద్యుత్ కనె క్షన్, డోర్ నంబరు తీసుకున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

### భూమి ఆక్రమించి సాగుచేస్తున్నారు

పల్నాడు జిల్లా ఈపూరు మండలం ఇనుమెళ్ళ గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో వారసత్వంగా ఉన్న సర్వే నెం.427లో సుమారు రెండు న్నర ఎకరాలు 1971 పాత పత్రాల ఆధారంగా తమకు హక్కులు ఉన్నప్పటికీ ఇటీవల కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి పంటలు సాగు చేస్తున్నారు. ఈ విషయమై రెవెన్యూ అధికారులకు అనేకసార్లు వినతులు ఇచ్చినా సమస్య పరిష్కారం కాలేదు. స్థానిక వీఆర్వో రూ.10,000 లంచం అడుగుతున్నారు. వారిపై చర్యలు తీసుకుని భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### భూమిని తమ పేరుతో ఆన్‌లైన్‌లో ఎక్కించాలి

తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం కె.గోపాలపురం గ్రామానికి చెందిన సత్యనారాయణ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తిరుమలాయపాలెం గ్రామం సర్వే నం.427లో 0.93 సెంట్ల భూమి ఉన్నప్పటికీ ఆన్‌లైన్ రికార్డుల్లో పొరపాటున కేవలం 0.065 సెంట్లు మాత్రమే తన పేరుమీద నమోదైంది. తన వద్ద ఉన్న దస్తావేజులు, రెవెన్యూ పాస్‌బుక్ రికార్డులు, గ్రామ సర్వేయర్ ఇచ్చిన సర్వే రిపోర్టు ప్రకారం మొత్తం 0.93 సెంట్లు తన అను భవంలో ఉంది. ఆన్‌లైన్ రికార్డుల్లో ఉన్న పొరపాటును సరిదిద్ది తమ తండ్రి కర్రీ అప్పారావు పేరుతో ఉన్న భూమిని తమ పేరు మీదగా సరిగా నమోదు చేయాలని కోరాడు.

### భూమిని తగ్గించి చూపారు

ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడికి చెందిన శ్రీనివాసరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నంబర్ 248లో 2 ఎకరాలు 5 సెంట్ల భూమి కలిగి ఉంది. కానీ రికార్డుల్లో 1 ఎకరం 96 సెంట్లు మాత్రమే నమోదు అయింది. సర్వే నంబర్ 248లో మొత్తం 34 సెంట్లు అదనంగా ఉందని అధికారులు చెబుతున్నా రు. కానీ తమకు తమ హక్కులో ఉన్న 4 సెంట్లు తగ్గించబడ్డాయి. ఆ భూమిని తిరిగి తమ పేరుపై నమోదు చేయించి న్యాయం చేయాలని కోరాడు.

### భూమి రిజిస్ట్రేషన్ చేయకుండా డబ్బు డిమాండ్

అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి మండలం నూకనపెల్ల గ్రామానికి చెందిన రఫీ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామానికి చెందిన పీరాం బీ నుంచి 2018లో అగ్రిమెంట్ ఆధా రంగా రూ. 5 లక్షలకు య.1.98 సెంట్ల భూమి కొనుగోలు చేశా ను. అయితే పీరాం బీ భూమి రిజిస్ట్రేషన్ చేయకుండా అదనంగా మరో రూ.5 లక్షలు డిమాండ్ చేసింది. రైల్వే కోడూరు కోర్టులో కేసు వేసి ఇంజెక్షన్ ఆర్డర్ పొందాను. అయినప్పటికీ పీరాం బీ, ఆమె అనుచరులు కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి భూమిని బల వంతంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరాడు.

చైతన్యరథం





రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళగిరిలోని డీజీపీ కార్యాలయంలో రాష్ట్ర పోలీసు ప్రధానాధికారి హరీష్ కుమార్ గుప్తాని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా భద్రత, యువజన కార్యక్రమాల సమన్వయం వంటి పలు అంశాలపై ఇరువురు చర్చించారు.

## ఆలయాల్లో తొక్కిసలాటల నివారణపై దృష్టి

### - మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు

అమరావతి (చైతన్యరథం): దేవాలయాల్లో తొక్కిసలాట ఘటనల నివారణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. భవిష్యత్తులో ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా పర్యవేక్షించి, నివారణ చర్యలు తీసుకునేందుకు ముగ్గురు మంత్రులతో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. సభ్యులుగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, హోం మంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌లను నియమించింది. తదుపరి చర్యలు తీసుకోవాలని దేవాదాయశాఖను ఆదేశించింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో దేవాలయాలపై జరిగిన దాడులు, తీసుకున్న చర్యలను పున:సమీక్షించాలని ఉపసంఘాన్ని కోరింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

### అబుల్ కలాం స్ఫూర్తితో..

# మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట

భారత స్వాతంత్ర్యం కోసం పోరాడి.. కేంద్ర ప్రభుత్వంలో మొదటి విద్యా మంత్రిగా బాధ్యతలు నిర్వహించి, హిందూ ముస్లిం ఐక్యతకు, విద్యా సంస్కరణలకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎనలేని కృషి చేశారు. ఆయన పుట్టిన రోజును జాతీయ విద్యా దినోత్సవంతోపాటు మైనార్టీ సంక్షేమ దినోత్సవంగానూ నిర్వహిస్తున్నాం. మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలను స్ఫూర్తిగా తీసుకొని మైనారిటీల హక్కులను కాపాడుతూ వారి సంక్షేమానికి తెలుగు దేశం ప్రభుత్వం ఆరంభం నుంచీ అనేక కార్యక్రమాలు అమలు చేసింది. ప్రత్యేక ప్రోత్సాహకాలు అందజేసింది. అనేకమంది మైనార్టీ నాయకులను చట్ట సభలకు పంపించి వారి అభ్యున్నతికి కృషి చేసింది.

**ముస్లింల సంక్షేమమే ధ్యేయంగా..**

తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం నుంచీ నేటివరకు ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రూ.వేల కోట్లు ఖర్చు చేసి ఎంతోమంది పేద ముస్లిం మైనార్టీల ప్రజలకు చేయూతనందించింది. దేశంలోనే మొట్టమొదటిసారి ముస్లిం మైనారిటీల సంక్షేమానికి మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. ఈ సంస్థ ద్వారా ముస్లింలకు ఆర్థిక సహాయం, రుణాలు.. అలాగే వ్యాపార అవకాశాలు అందించింది. రూ.5 లక్షల వరకు వడ్డీలేని రుణాలు అందజేసి ముస్లింల స్వయం ఉపాధికి బాటలు వేసింది. 1996లో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో ఉర్దూను రాష్ట్రంలో రెండో అధికార భాషగా గుర్తించి ముస్లింలను గౌరవించారు. మైనార్టీల విద్యా, పరిపాలనా అవకాశాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకున్నారు. 1998లో ముస్లిం విద్యార్థుల కోసం విద్యా సౌకర్యాలను మెరుగుపరచడానికి హైదరాబాద్‌లో మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ స్థాపించారు. ముస్లింలు పవిత్రంగా భావించే హజ్ యాత్రకు సహకారం అందిస్తూనే... 2001లో టీడీపీ హయాంలోనే హైదరాబాద్‌లో హజ్ భవన్‌ను నిర్మించారు. హైదరాబాద్‌నుంచి హజ్ యాత్రకు నేరుగా విమాన సౌకర్యం కల్పించారు. హజ్ యాత్ర చేసే ముస్లిం యాత్రికులకు ఆర్థిక సహాయం అందించారు.

**నవ్యాంధ్రలోనూ మైనార్టీకే తొలి ప్రాధాన్యత..**

రాష్ట్ర విభజన అనంతరం ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు సీఎం చంద్రబాబు అమలు చేశారు. కర్నూల్‌లో ఉర్దూ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారు. విజయవాడలో హజ్ హౌస్ ఏర్పాటులో భాగంగా రూ.23 కోట్లతో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ముస్లిం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఐటీ రంగంలో పెట్టుబడులు, శిక్షణ కార్యక్రమాలను ప్రోత్సహించారు. హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా అభివృద్ధి చేయడం ద్వారా మైనార్టీలతో సహా యువతకు ఉద్యోగాలు లభించాయి.

**తొలిసారి రాజ్యసభ పదవులను ముస్లింలకు కేటాయించిన టీడీపీ**

మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూడకుండా వారి అభివృద్ధి, ఆర్థిక వికాసం, రాజకీయ చైతన్యం కల్పించేందుకు సీఎం చంద్రబాబు బాటలు వేశారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ముస్లిం రాజ్యసభ సభ్యుడిగా ఖలీల్ రెహ్మాన్, సైఫుల్లా, లాల్ జాన్ బాషాలకు టీడీపీ అవకాశం కల్పించింది. అలాగే ఎన్‌ఎండి ఫరూక్‌ను రెండుసార్లు మంత్రిని చేసింది. ఎండి షరీఫ్‌ను శాసనమండలి ఛైర్మన్‌ను చేసింది. రాజధాని పరిధిలో గుంటూరు జడ్పీటీసీ ఛైర్మన్‌గా జానీమూన్, అనంతపురం మున్సిపల్ ఛైర్మన్‌గా చమన్ సాబ్, ఏలూరు మేయర్‌గా నూర్జాహాన్, మార్కెట్ యార్డు ఛైర్మన్లకు అవకాశం ఇలా అనేకమంది మైనార్టీలను రాజకీయంగా తీర్చిదిద్ది.. మైనార్టీ సంక్షేమానికి కృషి చేసింది. 2024లో ముగ్గురు మైనార్టీ నాయకులకు ఎమ్మెల్యేలుగా అవకాశం కల్పించి ముస్లింలపై తనకున్న ప్రేమను సీఎం చంద్రబాబు చాటుకున్నారు.

**2014 -2019 పాలనలో:**

పేద ముస్లిం కుటుంబాలకు ఆసరాగా నిలవాలని రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షలమంది ముస్లింలకు చంద్రన్న "రంజాన్ తోఫా" పథకం అమలు చేశారు. ఒక్కో ఏడాది సుమారు రూ.60 కోట్ల చొప్పున ఐదేళ్లల్లో రూ.300 కోట్లకుపైగా ఖర్చు చేశారు. కర్నూల్ ఉర్దూ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు టీడీపీ ప్రభుత్వం రూ.100 కోట్ల నిధులు కేటాయించింది. దేశంలోనే మొదటిసారిగా ఇమామ్‌లు, మౌజమ్‌లకు వేతనాలు (నెలకు రూ. 5,000, 10,000పెంచి) పంపిణీ చేసింది. 2014-2019 మధ్య ఐదేళ్ల పాలనలో రూ.4,000 కోట్లకుపైగా మైనార్టీ సంక్షేమానికి ఖర్చు చేసింది. ఐదేళ్లల్లో 32,722మంది మైనారిటీ వధువులకు 'దుల్హాన్ పథకం' కింద రూ.163 కోట్ల విలువైన ఆర్థిక సహాయం అందించింది. ముస్లిం మైనారిటీ విద్యార్థులు విదేశాల్లో ఉన్నత చదువులు అభ్యసించేందుకు విదేశీ విద్య పథకాన్ని తీసుకొచ్చింది. ప్రతి ఏటా 500మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున ప్రభుత్వం సాయం అందించింది. ఈ పథకానికి రూ.5 కోట్ల వరకు ఖర్చు చేసింది. రాష్ట్రంలోని నిరుద్యోగ మైనార్టీలను ఆదుకునేందుకు జాబ్ మేళాలు నిర్వహించింది. సుమారుగా రూ.113 కోట్లతో 5,07,804 మంది విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్‌లను అందజేసింది. పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను రూ.31.64 కోట్లు 39,187 మంది మైనార్టీ విద్యార్థులకు, ఉర్దూ భాష పరిరక్షణకు రూ.5 కోట్లు, కడపలో హజ్ హౌస్ నిర్మాణానికి రూ.13 కోట్లు, ఎన్టీఆర్ విద్యోన్నతి ద్వారా 300మంది మైనార్టీ విద్యార్థులకు సివిల్ సర్వీసెస్ శిక్షణను అందజేసింది. అలాగే పవిత్రమైన హజ్ యాత్రకు 2014 -2019 మధ్య కాలంలో 12,143 మందిని పంపించడం జరిగింది. మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టిన రోజును రాష్ట్ర పండుగగా నిర్వహించింది. మదర్సా విద్యా వాలెంటీర్ల జీతం టీడీపీ ప్రభుత్వం రూ.7 వేలనుంచి రూ.10వేలకు పెంచింది.

**వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధికి దూరంగా మైనార్టీ సోదరలు:**

గత ఐదేళ్ల పాలనలో సంక్షేమంతోపాటు అభివృద్ధికి ముస్లిం మైనార్టీలు దూరమయ్యారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ హామీనీ గత ప్రభుత్వం అమలు చేయలేదు. ఇమామ్, మౌజమ్‌లు, మసీద్, మదర్సాలకు ఇవ్వాల్సిన నిధులు మంజూరు చేయకుండా కాలయాపన చేశారు. విజయవాడ, కడపల్లో ఏపీ స్టేట్ హజ్ భవన్‌లకు నిధులు కేటాయించకుండా ఆపేసింది. దుల్హన్ పథకం కింద పెళ్లి కానుకలను రూ.లక్షకు పెంచుతానని ప్రకటించి.. చివరకు అమలు చేయ్యలేదు. హజ్ యాత్రకు ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చాక పూర్తిగా నిలిపేశారు. మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించి... అన్ని రంగాల్లో మైనార్టీలకు ద్రోహం చేసి వారి అభివృద్ధిని అడ్డుకున్నాడు జగన్. రంజాన్ తోఫా, మైనార్టీ కార్పొరేషన్ నిధులు, దుకాన్ మకాన్, విదేశీ విద్యాధరణ పథకం, ఎన్టీఆర్ ఉన్నత విద్యవంటి 11 పథకాలను రద్దు చేశాడు. మసీదులకు మరమ్మత్తులు నిర్వహించలేదు. రంజాన్‌కు ప్రత్యేకంగా నిధులు కేటాయించలేదు. ఉర్దూ భాషాభివృద్ధికి నిధులు కేటాయించలేదు. షాదీఖానాల నిర్మాణాలను నిలిపివేశాడు. మైనార్టీ బాలురకు సంబంధించిన 78 గురుకులాలకు రాష్ట్ర వాటా ఇవ్వకుండా ఆ పనులను నిలిపివేశాడు. ఐదేళ్ల టీడీపీ పాలనలో మసీదుల మరమ్మత్తుల కోసం రూ.35.94 కోట్లు ఖర్చు చేశారు. జగన్ ప్రభుత్వం నిర్మాణాలన్నింటినీ కక్షపూరితంగా నిలిపివేశారు. ఐదేళ్లల్లో మసీదుల నిర్మాణాలు, మరమ్మత్తుల కోసం కేవలం రూ.87.82 లక్షలు మాత్రమే ఖర్చు చేశారు. మదర్సా విద్యా వలంటీర్లను జగన్ రెడ్డి పట్టించుకోలేదు. ఐదేళ్ల జగన్ పాలనలో 50కి పైగా ముస్లింలపై దాడులు జరిగాయి. దాదాపు 8మంది హత్యకు గురయ్యారు. హంతకులను అరెస్ట్ చేయలేదు. బాధిత కుటుంబాలకు భరోసా కల్పించలేదు. జగన్‌రెడ్డి జీఓ 43 తెచ్చి వక్ఫ్ బోర్డు వివాదాస్పదం చేశాడు. సుమారు 31,594.20 ఎకరాల వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతంలో ఉన్నా పట్టించుకోలేదు. ఇలా ఐదేళ్లపాటు మైనార్టీ సోదరులకు జగన్ దోకా ఇచ్చాడు.

**కూటమి ప్రభుత్వంతో మెరుగైన సంక్షేమం**

మైనార్టీల సంక్షేమ కోసం 18 నెలల్లో కూటమి ప్రభుత్వం రూ.5,434 కోట్లు కేటాయించి ఖర్చు చేస్తోంది. మైనార్టీ సబ్ ప్లాన్‌కు రూ.2,512 కోట్లు కేటాయిచింది. పీఎం జన్ వికాస్ కోసం రూ.560 కోట్లు, ముస్లిం మైనార్టీల స్వయం ఉపాధి, ఆర్థిక భరోసాకు రూ.173.57 కోట్లు కేటాయించింది. ఏపీజే కలాం ఓవర్సీస్ పథకానికి రూ.20 కోట్లు, ఇమామ్, మౌజమ్‌ల వేతనాలకు రూ.90 కోట్లు, హజ్ యాత్రికులకు రూ.14 కోట్లు, ఉర్దూ అకాడమికి రూ.10.8కోట్లు కేటాయిచింది. దాదాపు 5 వేలమంది ఇమామ్ మౌజమ్‌లకు రూ.45 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశారు. 72మంది హజ్ యాత్రికులకు తొలివిడతగా రూ.లక్ష చొప్పున రూ.72 లక్షలు అందజేశారు. నూర్ బాషా కార్పొరేషన్ ఏర్పాటుచేసి రూ.100 కోట్లు కేటాయించింది. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంది. జగన్‌రెడ్డి తెచ్చిన జీఓ 43ని రద్దు చేసి... నూతన వక్ఫ్ బోర్డును నియమించింది. రాష్ట్రంలో వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు జిల్లాలవారీగా డిజిటైజేషన్ చేసింది. 27 వేలమంది మైనార్టీ ఆటో డ్రైవర్లకు రూ.41.37 కోట్ల ఆర్థిక సాయం ఎన్డీయే ప్రభుత్వం అందచేసింది. అమ్మఒడి పథకం వైసీపీ పాలనలో 3.12 లక్షలమందికి రూ.468 కోట్లు మాత్రమే జమ చేస్తే... కూటమి ప్రభుత్వంలో 4.81 లక్షలమంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.718.95 కోట్లు జమ చేసింది. గత ప్రభుత్వం మైనార్టీ గురుకులాలకు రాష్ట్ర వాటా ఇవ్వకపోవడంతో 78 గురుకులాల పనులు రద్దు చేశారు. నేడు రూ.200 కోట్లతో నిలిచిపోయిన మైనార్టీ గురుకులాల పనులు ప్రారంభమయ్యాయి.

**నేడు 139మందికి అబుల్ కలాం అజాద్ అవార్డులు :**

ఉర్దూ బాషకు విశేషంగా కృషి చేసిన వారికి మౌలానా అజాద్ జాతీయ అవార్డును రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తోంది. గత ప్రభుత్వం రూ.1.5 లక్షలు అందించగా, కూటమి ప్రభుత్వం దాన్ని రూ.2.5 లక్షలకు పెంచింది. డాక్టర్ అబ్దుల్ హక్ అవార్డుకు ఇచ్చే ప్రోత్సాహకాన్ని రూ.లక్షనుంచి రూ.1.25 లక్షలకు పెంచారు. జీవనకాల సాఫల్య పురస్కారంకింద 8మందికి ఒక్కొక్కరికి రూ.25 వేలు అందిచనున్నారు. ఉత్తమ ఉర్దూ అధ్యాపకులుగా ఐదుగురు, ఉత్తమ ఉపాధ్యాయులుగా 66మంది ఎంపికయ్యారు. వీరికి రూ.10 వేల చొప్పున ప్రోత్సాహకాన్ని అందిస్తారు. 58మంది ఉత్తమ విద్యార్థులుగా ఎంపికయ్యారు. వీరికి రూ.5వేలు చొప్పున ఇస్తారు. మొత్తంగా వివిధ కేటగిరీల కింద ఇచ్చే 139మందికి అవార్డులు నేడు అందించబోతున్నారు. ఇలా అడుగడుగునా ముస్లిం మైనార్టీ సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు రూపొందించి అమలు చేసింది. ముస్లింలను కేవలం ఓటు బ్యాంక్‌గా కాకుండా వారిని సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వృద్ధిలోకి తీసుకొచ్చి వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలూ కృషి చేస్తున్నారు.

- ప్రవీణ్ బోయ
(అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్)

చైతన్యరథం

విశాఖ సీఐఐ భాగస్వామ్య సదస్సు..

# రాష్ట్ర యువత బంగారు భవితకు వేదిక

- **సదస్సు ద్వారా 410 ఒప్పందాలు, రూ. 9.76 లక్షల కోట్ల పెట్టుబడులు, 7.48 లక్షల ఉద్యోగాలు**
- **పెట్టుబడుల సాధనలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి అనిర్వచనీయం**
- **చిరస్థాయిగా నిలిచేలా సీఐఐ సదస్సు**
- **విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ అవిశ్రాంత కృషి చేస్తున్నారని విశాఖ జిల్లా ఇంఛార్జి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం వెలగపూడి సచివాలయంలో మీడియాతో మంత్రి మాట్లాడుతూ.....ఈ నెల 14,15 తేదీల్లో విశాఖలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు రాష్ట్ర యువత బంగారు భవితకు వేదిక కానుందన్నారు. ఈ సదస్సు ద్వారా 410 ఒప్పందాలు, రూ. 9.76 లక్షల కోట్ల పెట్టుబడులు, 7.48 లక్షల ఉద్యోగాలు వస్తాయి. ఈ సదస్సులో 112 పరిశ్రమలకు ప్రారంభోత్సవాలు చేయబోతున్నాం. సదస్సుకు 45 దేశాల నుంచి సుమారు 300 మంది ప్రతినిధులు, 200 మంది భారత అగ్రశ్రేణి సంస్థల సీఈవోలు, పలువురు కేంద్ర మంత్రులు హాజరవుతారు. ఈ సదస్సులో భాగంగా 48 కీలక సెషన్లతో పాటు ఆంధ్రప్రదేశ్ పెవిలియన్, హ్యాకథాన్, బిజినెస్ టూ గవర్నమెంట్ సమావేశాలు జరుగుతాయని మంత్రి తెలిపారు. విశాఖ సీఐఐ సదస్సు చిరస్థాయిగా చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ సదస్సును రాష్ట్రంలోని ప్రజలు, విద్యార్థులు వీక్షించేలా ఏర్పాట్లు చేయమని ముఖ్యమంత్రి ఆదేశించారని, అందుకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి డా. స్వామి తెలిపారు.

# మంత్రి డోలాతో యూనిసెఫ్ ప్రతినిధుల భేటీ



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామితో యూనిసెఫ్ ప్రతినిధులు సోమవారం వెలగపూడి సచివాలయంలో భేటీ అయ్యారు. రాష్ట్రంలోని డా. బీఆర్ అంబేద్కర్ గురుకులాల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, డిజిటల్ అక్షరాస్యతపై ఉపాధ్యాయులకు, పోషకాహారం తయారీపై వంట మనుషులకు శిక్షణ, నీరు శుద్ధి చేయడం, మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ తదితర వాటిపై యూనిసెఫ్ తరపున టెక్నికల్ సపోర్ట్ అందించే అంశంపై ఈ భేటీలో చర్చ జరిగింది. ఈ భేటీలో యూనిసెఫ్ ప్రతినిధులు డా.జిలాలెం, డా.సాలిమాతో పాటు APSWREIS కార్యదర్శి వి.ప్రసన్న వెంకటేష్, డా. రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డూ కల్తీ కుట్రదారుల పాపం పండుతోంది

- **వాస్తవాలను జీర్ణించుకోలేకే దొంగ సాక్షిలో అడ్డగోలు రాతలు**
- **కోట్లాది మంది భక్తుల సెంటిమెంటును దెబ్బతీసిన పాపాత్ములు**
- **అందుకు ఫలితం అనుభవించక తప్పదు**
- **సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి ధ్వజం**



నెల్లూరు (చైతన్యరథం): తిరుమల శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి వాడి ప్రసాదం పవిత్రతను భ్రష్టుపట్టించిన వారి పాపాలు పండుతున్నాయని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. నెల్లూరులో సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు నియమించిన సిట్ దర్యాప్తులో వెలుగు చూస్తున్న వాస్తవాలను జీర్ణించుకోలేక దొంగ సాక్షిలో అడ్డగోలుగా వార్తలు వండి వారుస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో లీటర్‌కు రూ.20 కమీషన్ తీసుకుని కల్తీ నెయ్యిని సరఫరా చేయించిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఒక్క లీటర్ పాలు కొనుగోలు చేయని బోలేబాబా డెయిరీ నుంచి నెయ్యి కొనుగోలు చేయడం అవినీతిలో భాగమే. జగన్ రెడ్డికి హిందూ దేవుళ్లంటే నమ్మకం లేదు. నాటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డిదీ అదే పరిస్థితి అని వింటుంటాం. ఈ క్రమంలోనే తిరుమల లడ్డూ తయారీలో వాడే నెయ్యిలో కల్తీ జరిగిపోయింది. సీబీఐ విచారణతో నిర్ఘాంతపోయే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. వాస్తవాలను జీర్ణించుకోలేక దొంగ సాక్షిలో రివర్స్ రాతలకు పనిపెట్టారు. దొంగసాక్షిలో మీకు అనుకూలంగా ఇష్టానుసారం వార్తలు రాసుకున్నంత మాత్రాన పాపాలు చెరిగిపోవని గుర్తుంచుకోవాలి. బ్యాంకు ఖాతాలు, లావాదేవీల వివరాలను సిట్ కోరితే వైవీ సుబ్బారెడ్డి కోర్టుకు ఎందుకెళ్లారు. కుట్రలు చేయకపోతే అంత భయమెందుకో. తిరుమల లడ్డూ అంటే కోట్లాది మంది భక్తుల సెంటిమెంట్. ఆ సెంటిమెంట్ ను దెబ్బతీసిన వారు ఫలితం అనుభవించక తప్పని పరిస్థితి వస్తుంది. ఏఆర్ డెయిరీకి అర్హత లేకపోయినా నెయ్యి సరఫరా ఆర్డర్లు ఇవ్వడం కుంభకోణంలో భాగమే. వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, రోజా, చెవిరెడ్డి తదితరులందరూ ధర్మారెడ్డి సహకారంతో వేల దర్శన టికెట్లు అడ్డగోలుగా పొంది తిరుమలను సంతలా మార్చేశారు. ప్రస్తుత టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆధ్వర్యంలో అంతా నిజాయితీతో జరుగుతోంది. కోటాకు మించి ఒక్క సిఫార్సు లేఖను కూడా అనుమతించే పరిస్థితి లేదు. వెంకటేశ్వర స్వామికి అంకితమై బీఆర్ నాయుడు సేవలు అందిస్తున్నారు. టీటీడీని అంకితభావంతో పనిచేసేలా తీర్చిదిద్దారు. రాష్ట్రానికి, ప్రజలకు సేవ చేయడం కోసమే అప్పట్లో అలిపిరి పేలుడు ఘటనలో చంద్రబాబు నాయుడిని వెంకటేశ్వరస్వామి బతికించారు. ఏడుకొండల వెంకన్న మహత్యానికి అదే నిదర్శనమని సోమిరెడ్డి ఉద్ఘాటించారు.

వ్యవసాయ శాఖ లెక్క పక్కా..

# జగన్‌రెడ్డి అబద్ధాల బండారం బద్దలు!

**1. పంటనష్టంపై తప్పుడు ప్రచారం: వాస్తవాలు**

మొంథా తుఫాన్ వల్ల పంట నష్టం జరిగింది నిజమే. కానీ జగన్‌రెడ్డి 15 లక్షల ఎకరాల్లో పంట నష్టపోయారని పచ్చి అబద్ధం చెప్పి ప్రజల్లో భయాన్ని పెంచే నీచ రాజకీయం!

వ్యవసాయ శాఖ లెక్కల్లో .. మొత్తం నష్టం జరిగింది కేవలం 1.63 లక్షల హెక్టార్లు (దాదాపు 4.02 లక్షల ఎకరాలు) మాత్రమే. 15 లక్షలకు, 4 లక్షలకు ఎంత తేడా ఉందో తెలుస్తోంది.

వరి పంట: ఖరీఫ్‌లో మొత్తం 15.59 లక్షల హెక్టార్లు సాగైతే నష్టం జరిగింది 1.34 లక్షల హెక్టార్లకే. ఇది ఎక్కువగా దెబ్బతిన్న పంట వాస్తవం.

**పత్తి: 4.56 లక్షల హెక్టార్లలో సాగైతే, నష్టం 14,513 హెక్టార్లు.**

మొక్కజొన్న: 1.87 లక్షల హెక్టార్లలో సాగైతే, నష్టం 6,629 హెక్టార్లు మాత్రమే.

రైతుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదునూ పరిశీలించి తుది జాబితా విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

కానీ వైసీపీ సైకో బ్యాచ్ విష ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించాలని కుటిలయత్నం చేస్తుంది.

**2. ఉచిత బీమాపై అబద్ధాలు: బకాయిలు పెట్టింది జగన్‌రెడ్డే**

కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పేరుతో మోసం చేసిందని, రైతు బీమా ఎత్తేసిందని జగన్‌రెడ్డి పనికిమాలిన ఆరోప ణలు చేస్తున్నారు.

అసలు ఉచిత బీమా ఎత్తేసిందెవరు? బీమా ప్రీమియం డబ్బులు ఎగ్గొట్టింది ఎవరు?

వైసీపీ ప్రభుత్వం కాలం నాటి రూ.1989.3 కోట్ల బీమా ప్రీమియం బకాయిలు ఇప్పటికీ మిగిలి ఉన్నాయి! ఇది రైతులకు చేసిన ద్రోహం కాదా?

ఈ బకాయిలను సమీక్షించడానికి వ్యవసాయ, ఆర్థిక, సివిల్ సప్లై మంత్రులతో కూడిన ఉప-కమిటీని ఏర్పాటు చేశాం.

ఆ కమిటీ సూచనల మేరకు ఖరీఫ్ 2024 వరకు ఉచిత బీమా కొనసాగించి, రబీ 2024-25 నుంచి స్వచ్ఛంద నమోదు (Voluntary Enrolment) విధానానికి మారాల్సి వచ్చింది.

ముఖ్యంగా మా మేనిఫెస్టో హామీ ప్రకారం కౌలు రైతులకు సీసీఆర్‌సీ కార్డులు వేగంగా ఇచ్చి వారికి కూడా పంటల బీమా వర్తింపజేసేలా చర్యలు తీసుకుంటున్నాం.

**కౌలు రైతులను గుర్తించింది కూటమి ప్రభుత్వమే.**

కేంద్ర ప్రభుత్వ నిరాకరణ: ఈ బకాయిలను మాఫీ చేయమని కేంద్ర ప్రభుత్వానికి (GoI) మేము ప్రతిపాదనలు పంపాం.

కానీ కేంద్రం మాఫీకి నిరాకరించి ఈ బకాయిలను రెండు సంవత్సరాలలో నాలుగు వాయిదాలలో చెల్లించమని సలహా ఇచ్చింది.

- రూ.1989.3 కోట్ల భారాన్ని ఈ ప్రభుత్వం మోయాల్సి వస్తోంది.

**గత ప్రభుత్వం పెట్టిన బీమా ప్రీమియం బకాయిలు (రూ. కోట్లలో):**

| క్ర.సం. | సీజన్ | స్కీమ్ | రైతు వాటా | రాష్ట్ర వాటా | మొత్తం రాష్ట్రం చెల్లించాల్సింది |
|---|---|---|---|---|---|
| 1 | రబీ 22-23 | PMFBY | 179.8 | 464.8 | రూ. 644.6 |
| 2 | ఖరీఫ్ 2023 | PMFBY + RWBCIS | 649.1 | 279.7 | రూ. 928.8 |
| 3 | రబీ 23-24 | PMFBY + RWBCIS | 237.5 | 178.4 | రూ. 415.8 |
| మొత్తం | | | 1066.4 | 922.8 | రూ. 1989.3 |

**3. ఎరువుల బ్లాక్ మార్కెట్ నిందలు అబద్ధం**

రాష్ట్రంలో ఎరువుల కొరత ఉందని, బ్లాక్ మార్కెట్ జరిగిం దని వైసీపీ పిచ్చి కూతలు కూస్తుంది.

యూరియా బ్లాక్ మార్కెట్‌లో రూ.600కు అమ్ముతున్నారని' జగన్‌రెడ్డి చెప్పడం పూర్తిగా పచ్చి అబద్ధం.

రైతుల అవసరం 6.22 మిలియన్ టన్నులైతే..మేం 8.70 మిలియన్ టన్నుల యూరియాను అందుబాటులో ఉంచాం.

అంచనా కంటే 1.18 మిలియన్ టన్నులు ఎక్కువ వినియోగించినా..అన్ని జిల్లాలకు సకాలంలో సరఫరా చేయగలిగాం.

బ్లాక్ మార్కెటింగ్ నిల్వలను అరికట్టడానికి ప్రత్యేక బృందా లు ప్రతిరోజూ నిఘాపెట్టాయి.

ఎమ్మార్పీ ఉల్లంఘనలు జరిగితే ఎరువుల నియంత్రణ ఉత్తర్వు (FCO) ప్రకారం వెంటనే చర్యలు తీసుకుంటాం.

అవసరానికి మించి యూరియా నిల్వ ఉంటే బ్లాక్ మార్కెట్ ఎలా జరుగుతుంది? రైతును మోసం చేసే అవకాశం ఏదీ ఇవ్వలేదు.

**4. ఈ-క్రాప్ వ్యవస్థను పటిష్టం చేశాం**

ఈ-క్రాప్ వ్యవస్థను పూర్తిగా వదిలేశారని జగన్‌రెడ్డి ఆరో పించడం అజ్ఞానం తప్ప మరొకటి కాదు. ఈ-క్రాప్ వ్యవస్థను మరింత బలోపేతం చేశాం.

ఈ-పంట (e-Crop) వ్యవస్థ ద్వారా పంటల డిజిటల్ రికార్డులను సేకరించే విప్లవాన్ని కూటమి ప్రభుత్వం తీసు కొచ్చింది.

వ్యవసాయ, ఉద్యాన, సెరీకల్చర్ శాఖల ఆర్.ఎస్.కె. సహాయకుల ద్వారా గ్రామీణ స్థాయిలో రైతు వారీగా, పంట వారీగా డిజిటల్ క్రాప్ సర్వే జరుగుతోంది.

ఖరీఫ్ 2025 నుంచి రాష్ట్రంలోని అన్ని భూభాగాలకూ (సాగు భూమి, బీడు, వ్యవసాయేతర భూములు) సర్వే చేస్తున్నాం.

ఇంతకుముందు కేవలం 1.50 కోట్ల భూభాగాలకు మాత్రమే సర్వే జరిగితే..ఈసారి మొత్తం 2.9 కోట్ల భూభాగాల్లో 2.6 కోట్లకు సర్వే పూర్తయింది.

భూ యజమాని కంటే ఆ భూమిలో నిజంగా పంట వేసిన కౌలు రైతుకే గుర్తింపునిచ్చేలా ప్రాధాన్యం ఇస్తున్నాం.

సమాచార గోప్యత, పారదర్శకత కోసం కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకే దీన్ని అమలు చేస్తున్నాం.

ఉపగ్రహ చిత్రాల (Satellite Imagery) ఆధా రంగా ఆరు ప్రధాన పంటలను గుర్తించే ప్రక్రియను కూడా ప్రారంభించాం. ఇది మరింత వేగంగా, కచ్చితంగా సర్వే చేయ డానికి ఉపయోగపడుతుంది.

మొంథా తుఫాన్ కారణంగా 10 రోజులు ఆలస్యమైనా.. ఖరీఫ్ 2025 నమోదు ప్రక్రియ నవంబరు 15వ తేదీకి 100 శాతం సర్వే పూర్తి చేసి నిజమైన రైతులకు మేలు చేస్తాం.

గత ప్రభుత్వంలో జరిగిన మాదిరిగా తప్పుడు లెక్కలకు, అక్రమాలకు కూటమి ప్రభుత్వంలో తావు లేదు.

| క్ర.సం. | సీజన్ | రైతుల సంఖ్య (లక్షల్లో) | ఈ-పంట నమోదు మొత్తం విస్తీర్ణం (లక్ష ఎకరాల్లో) |
|---|---|---|---|
| 1 | ఖరీఫ్ 2023 | 46.28 | 93.17 |
| 2 | ఖరీఫ్ 2024 | 41.90 | 96.79 |
| 3 | ఖరీఫ్ 2025 (నవంబర్ 5 నాటికి) | 51.20 | 112.97 |

**- టి.నిర్మలాజ్యోతి, అనలిస్ట్**

# సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్న కూటమి సర్కార్

**● రంపచోడవరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శిరీషదేవి శ్రీకారం**



రంపచోడవరం (చైతన్యరథం): అభివృద్ధి, సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం రెండు కళ్లుగా చూస్తూ పరిపాలనను పరుగులు పెట్టిస్తుందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్‌పర్సన్ మిరియాల శిరీషదేవి అన్నారు. మండలంలో సోమవారం ఆమె పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. స్థానిక మండల ప్రజా పరిషత్ ఎలిమెంటరీ పాఠశాలకు సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా టాయిలెట్ నిర్మాణం కొరకు రూ. 4.65లక్షలు మరియు ఎలక్ట్రికల్ పనులకు రూ. 1.75లక్షలు, త్రాగునీరు సదుపాయాలకు రూ3.4లక్షలు మంజూరు చేయడంతో సోమవారం ఆయా పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం భీముడుపాకలు పంచాయతీ కార్యాలయం నిర్మాణం కొరకు మంజూరైన రూ. 32 లక్షల నిధులతో చేపట్టబోయే పనులకు సైతం శంకుస్థాపన చేశారు. రాజానగరం గిరిజన ప్రాధమిక పాఠశాల (జిపిఎస్)కు నూతన భవనం కొరకు రూ. 14.65లక్షలు నిధులతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పాపంపేట నుండి పింజరికొండ గ్రామాలకు నూతనంగా 3.5 కిలోమీటర్‌ల రహదారి నిర్మాణం కొరకు రూ. 1.75లక్షల వ్యయంతో చేపట్టబోయే తారురోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... గత ప్రభుత్వం రాష్ట్రాన్ని చిన్నాభిన్నాం చేసిందని, ఆర్థిక సంక్షోభంలో నెట్టేసిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ ప్రజల మన్ననలు పొందుతుందని, పస్తుతం చేపట్టబోయే అభివృద్ధి పనులు పూర్తి నాణ్యతతో చేపడతామన్నారు. నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా చేపట్టాలన్నారు. ఆయా పనులపై కూటమి నాయకులు కూడా పూర్తి పర్యవేక్షణ చేయాలని కోరారు. కూటమి నాయకులు కార్యకర్తలు సమిష్టిగా ఐకమత్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధి వైసీపీకి ఇష్టం లేదు

**● మీడియా సమావేశంలో ఎంపీ శ్రీభరత్ మండిపాటు**



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖలో ఈ నెల 14, 15వ తేదీల్లో సీఐఐ సమ్మిట్ జరగనుందని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. ఈ సమ్మిట్లో 400 పైగా ఒప్పందాలు కుదురుతాయని.. సుమారు రూ.9 లక్షల కోట్ల మేర పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చేందుకు అవకాశం ఉందని ఎంపీ అన్నారు. సమ్మిట్ నేపథ్యంలో నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. రాబోయే వారం రోజుల్లో అనేక శంకుస్థాపనలు జరగనున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైకాపా నేతల తీరుపై ఎంపీ తీవ్రంగా మండిడ్డారు. రాష్ట్ర అభివృద్ధికి వ్యతిరేకంగా వైకాపా నేతల వ్యవహార శైలి ఉందని అసహనం వ్యక్తం చేశారు. ‘ఏపీ అభివృద్ధి చెందడం వైకాపాకు ఇష్టం లేదు. పెట్టుబడులు రావడం వారికి నచ్చడం లేదు. పేదలను పేదరికంలోనే ఉంచడం ఆ పార్టీ సిద్ధాంతం. పేదలకు మేలు చేసే పథకాలను రద్దు చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన సంస్థలను తిరిగి పంపించేశారు. ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పినప్పటికీ వైకాపా నేతల తీరులో మార్పు కనిపించడం లేదు. అభివృద్ధి అంటే వైకాపాకు తెలియదు. విరగ్గొట్టడం.. నాశనం చేయడంలో పీహెచ్డ్ చేసిన పార్టీ వైకాపా. విశాఖలో ప్రపంచస్థాయి పెట్టుబడుల సదస్సు జరుగుతున్న సమయంలో ఆ పార్టీ నేతలు ర్యాలీలు నిర్వహించడం దేనికి సంకేతం? ఆ పార్టీ తీరును ప్రజలు గుర్తించాలి” అని ఎంపీ భరత్ అన్నారు.

# రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డ్ డైరెక్టర్‌గా యేదుపాటి వెంకట రమణి నియామకం



అమరావతి (చైతన్యరథం): విజయవాడ తెలుగుదేశంపార్టీ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకురాలు రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డ్ డైరెక్టర్‌గా యేదుపాటి వెంకటరమణి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె సీఎం చంద్రబాబుకి, మంత్రి నారా లోకేష్‌కి, ఎంపీ కేశినేని చిన్నికి, ఎమ్మెల్యే సుజనా చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్మికులకు తాను అన్ని విధాలుగా అండగా ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

# విశాఖలో 30వ పార్టనర్ షిప్ సమ్మిట్‌కు సర్వం సిద్ధం

**● ఈనెల 14,15 తేదిల్లో పెట్టుబడుల సదస్సు...**

**● హాజరుకానున్న 45 దేశాల నుంచి 300 మంది ప్రతినిధులు**



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖలో ఈనెల 14, 15 తేదీలలో జరిగే 30వ పార్టనర్ షిప్ సమ్మిట్‌కు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేస్తోంది. పార్టనర్ షిప్ సమ్మిట్‌పై సోమవారం ఏపీ కేబినెట్ సమావేశంలోనూ చర్చకు వచ్చింది. ఈనెల 14న తొలిరోజు ఓపెనింగ్ ప్లీనరీతో సదస్సు ప్రారంభంకానుంది. ఓపెనింగ్ ప్లీనరీలో తీవ్రమైన ప్రతికూల పరిస్థితులు, ఆర్థిక మందగమనం ఉన్నప్పటికీ భారత్ 65 శాతం వృద్ధి రేటును సాధించిన అంశంపై చర్చ జరుగనుంది. రెండు రోజుల పాటు జరిగే సదస్సులో కేంద్రం ప్రభుత్వం నుంచి మంత్రులు నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, రామ్మోహన్ నాయుడు, అశ్వినీ వైష్ణవ్, అన్నపూర్ణాదేవి, జితేంద్ర సింగ్‌లు హాజరుకానున్నారు. అలాగే ఈ సదస్సుకు 45 దేశాల నుంచి 300 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. అంతర్జాతీయంగా ఖ్యాతి గడించిన 8 మంది స్పీకర్‌లు ఈ సదస్సులో పాల్గొంటారు. పార్టనర్ షిప్ సమ్మిట్‌లో ఒక ప్లీనరీ సెషన్, సీఐఐ ద్వారా జరిగే టెక్నికల్ సెషన్లు 27, రాష్ట్ర స్థాయిలో సీఐఐతో కలిసి సంయుక్తంగా 11 సెషన్‌లు జరుగనున్నాయి. దేశీయ అంశాలతో 5 సెషన్‌లు, ఒక వీడ్కోలు సెషన్‌లతో సదస్సుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సదస్సు ద్వారా 9 లక్షల 76 వేల 248 కోట్లు పెట్టుబడులు వస్తాయని అంచనా వేయగా.. దాదాపు 7 లక్షల 48వేల 427 మందికి ఉద్యోగావకాశాలు లభించే అవకాశం ఉంది. ఈ సదస్సులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 30 ప్రాజెక్టులు ప్రారంభించనుండగా, 82 ప్రాజెక్టులకు శంఖుస్థాపనకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది.

# అరకు చలి ఉత్సవాలపై కలెక్టర్ సమీక్ష... విజయవంతం చేయాలని పిలుపు



పాడేరు (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అరకులోయలో నిర్వహించనున్న చలి ఉత్సవాలపై జిల్లా కలెక్టర్ దినేశ్ కుమార్ సమీక్షించారు. 2026 ఏడాదికి సంబంధించి జనవరి 3, 4 తేదీల్లో చలి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఇందుకోసం కావాల్సిన ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గత సంవత్సరం ఉత్సవాలను విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన కలెక్టర్.. వచ్చే ఏడాది జరిగే చలి ఉత్సవాలను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# పేదలకు పెన్నిధి... ముఖ్యమంత్రి సహాయ నిధి



కురుపాం (చైతన్యరథం): పేద ప్రజలు ఆపదలో ఉంటే నేనున్నాను అని ఆదుకోవడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంచి మనసుకు నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరిఅన్నారు. గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గం పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు సోమవారం తోయక జగదీశ్వరి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ నిధులు అందించడం జరుగుతుందని అన్నారు. గుమ్మలక్ష్మీపురం మండలం, ఎల్విన్ పేట కు చెందిన పత్తిక అశ్విని కుమారికి 43,119 రూపాయల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. చెక్కు అందుకున్న వారు మాట్లాడుతూ... వైద్య సహాయం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు.

# కాసుల కక్కుర్తితో శ్రీవారి నెయ్యి కల్తీ ... బట్టబయలైన వైవీ సుబ్బారెడ్డి పాత్ర

**●సిట్ విడుదల చేసిన రిపోర్టుపై సమాధానం చెప్పే దమ్ము... వైసీపీ నేతలకు ఉందా?**

**●టీటీడీ లడ్డూ తయారీపై ఫిర్యాదులు రాలేదని నిసిగ్గుగా నీలి మీడియా పచ్చి అబద్ధాలు**

**●మీడియా సమావేశంలో మన్నవ మోహనకృష్ణ మండిపాటు**



గుంటూరు (చైతన్యరథం): తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదానికి ఉపయోగించిన కల్తీ నెయ్యి సరఫరా విషయంలో విస్తుపోయే నిజాలు బయటకు వచ్చాయని, ఈ వ్యవహారంలో నాటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి కీలక పాత్ర పోషించారనే విషయం బట్టబయలైందని... సిట్ విడుదల చేసిన రిపోర్ట్ పై సమాధానం చెప్పే దమ్ము వైసీపీ నేతలకు ఉందా? అని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ సవాల్ విసిరారు. నెయ్యి సరఫరాలో కల్తీ జరుగుతున్నా కాసుల కక్కుర్తి కోసం అనుమతులు ఇవ్వడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... 2019-24 మధ్య బోలేబాబా ఆర్గానిక్ డెయిరీ 68 లక్షల కేజీల నెయ్యి సరఫరా చేయడం జరిగిందని, బోలేబాబా ఆర్గానిక్ డెయిరీ పాలు, వెన్న ఎక్కడ నుంచి సేకరించలేదనే విషయం విచారణలో తెలిందన్నారు. అసలు పాలు, వెన్న లేకుండానే నెయ్యి సరఫరా చేయడం వింతగా ఉందని, నకిలీ నెయ్యి తయారీకి రసాయనాలు ఉపయోగించారనే విషయం బహిర్గతమైన, గత ఐదేళ్లలో టీటీడీ లడ్డూ తయారీపై ఎలాంటి ఫిర్యాదులు రాలేదని వైసీపీకి చెందిన నీలిమీడియా వార్తలు రాయడం దుర్మార్గమన్నారు. రసాయనాలతో తయారు చేసిన నెయ్యిని శ్రీవారి ప్రసాదంలో ఉపయోగించి ఇంకా సమర్థించుకోవడం నీచమన్నారు. ధన దాహంతో, కమీషన్లకు కక్కుర్తి కోసం ఎంతో పవిత్రమైన శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేశారని, కల్తీ నెయ్యి గురించి తెలిసి ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది భక్తులు బాధపడ్డారని, ప్రసాదాన్ని కల్తీ చేయడం మహాపాపమన్నారు. వైసీపీ హయాంలో టీటీడీ ఛైర్మన్లుగా పనిచేసిన జగన్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు శ్రీవారి సొమ్మును దోచుకోవటమే కాకుండా ప్రసాదాన్ని కల్తీ చేసి తిరుమల పవిత్రత దెబ్బ తీసి మహా పాపానికి ఒడిగట్టారని అన్నారు. 2019-2024 మధ్య టీటీడీ ఆధ్యాత్మిక విలువలను చెడగొట్టారని, తప్పుడు పనులు చేసిన వారికి శిక్ష తప్పదని మోహనకృష్ణ హెచ్చరించారు.

## వాటర్ షెడ్స్ పనులతో దీర్ఘకాలిక ప్రయోజనాలు

- గుంటూరులో వాటర్ షెడ్స్ అభివృద్ధిపై అవగాహన సదస్సు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్




గుంటూరు (చైతన్యరథం): వికసిత్ భారత్ లక్ష్య సాధనకు ఏపీ ముందు వరుసలో నిలుస్తోందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరులో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వాటర్ షెడ్స్ అభివృద్ధిపై సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి పెమ్మసాని హాజరై మాట్లాడారు. వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాలు పెంచడమే లక్ష్యమన్నారు. చాలా కారణాలతో నీటినిల్వ సామర్థ్యం రోజురోజుకూ తగ్గిపోతోందని చెప్పారు. వాటర్ షెడ్స్ అభివృద్ధి రెండు దశలతో మంచి ఫలితాలు వచ్చాయని చెప్పారు. మూడో దశ మరింత సమర్థంగా అమలు చేయాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు రెవెన్యూ, జల వనరులు, వ్యవసాయ శాఖల మధ్య సమన్వయం ముఖ్యమన్నారు. వాటర్ షెడ్స్ పనుల వల్ల దీర్ఘకాలికంగా ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు.

**వెంగలాయపాలెం చెరువును దేశానికి అంకితం చేస్తాం**

గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని వెంగలాయపాలెం చెరువు, వాటర్ షెడ్ పునరుద్ధాన కార్యక్రమంలో పైలెట్ ప్రాజెక్టుగా అభివృద్ధి అవుతోంది. నేడు జరగబోయే జాతీయ వాటర్ షెడ్ మహోత్సవంలో భాగంగా, ఈ చెరువును దేశానికి అంకితం చేయబోతున్నామని పెమ్మసాని తెలిపారు. వెంగలాయపాలెం చెరువులో జరుగుతున్న పనులను స్థానిక ఎమ్మెల్యే రామాంజనేయులుతో కలిసి ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామన్నారు. ఈ చెరువును పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని కేవలం 15 రోజుల్లో పనులు పూర్తి చేయడం జరిగింది. మన దేశ అభివృద్ధి నీటి నిర్వహణపై ఆధారపడింది. వర్షం వచ్చినప్పుడే ఆ నీటిని సేకరించి, నిల్వ చేయాలి, సద్వినియోగం చేయాలి. వాటర్ షెడ్ అంటే చెక్‌డ్యామ్ కాదు, ఇది గ్రామీణ భారత పునర్నిర్మాణానికి బలమైన వ్యవస్థ. ఇది భూగర్భజలాలను పెంచుతుంది, రైతుల పంట ఆదాయం పెరుగుతుంది, పాల ఉత్పత్తి పెరుగుతుందని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఏఎస్ జాయింట్ సెక్రటరీ ఆఫ్ ద డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాండ్ రిసోర్సెస్ నితిన్, మనోజ్ జోషి తదితరులు పాల్గొన్నారు.

## నూర్ బాషా దూదేకుల సంక్షేమానికి కృషి చేస్తాం

- విజయవాడలో ఘనంగా నాగుల్ మీరా ప్రమాణాస్వీకారోత్సవం... పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే గద్దె, మైనార్టీ సలహాదారు ఎం.ఎ షరీఫ్



తాడేపల్లి (చైతన్యరథం): టీడీపీలో క్రమశిక్షణ గల నాయకుడు, నూర్ బాషాదూదేకుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా ఆధ్వర్యంలో కార్పొరేషన్ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, ఈ సంఘానికి నిధులు అధికంగా వచ్చేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ సలహాదారులు ఎమ్.ఎ.షరీఫ్, నాగుల్ మీరాతో కలిసి సీఎం చంద్రబాబుతో మాట్లాడి కృషి చేస్తామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. నూర్ బాషాదూదేకుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్‌గా నాగుల్ మీరా ప్రమాణ స్వీకారంతో పాటు ఆ కార్పొరేషన్‌కి చెందిన 15 మంది డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం తాడేపల్లిలోని అన్నపూర్ణ కన్వెన్షన్‌లో సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ సలహాదారులు ఎమ్.ఎ. షరీఫ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగుల్ మీరాకు ఎంపీ కేశినేని శివనాథ్ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ సలహాదారులు ఎమ్.ఎ. షరీఫ్ పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అలాగే కార్పొరేషన్ డైరెక్టర్లకు కూడా ఎం.పీ కేశినేని శివనాథ్ అభినందనలు తెలుపుతూ సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణ గల నాయకుడికి నాగుల్ మీరా మారు పేరు అన్నారు. 1999లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన నాగుల్ మీరా ఆ తర్వాత ఎలాంటి పదవులు ఆశించకుండా పార్టీ అధినేత నారా చంద్రబాబు ఆదేశాలను తూ.చ తప్పకుండా పాటిస్తున్న నాయకుడంటూ కొనియాడారు. నాగుల్ మీరాకు పదవి ఒక అలంకారం మాత్రమే అంటూ, నూర్ బాషాదూదేకుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్‌గా 20 లక్షల మందికి సేవ చేసే అవకాశం లభించటం అదృష్టమన్నారు. రాబోయే మూడున్నరేళ్లలో నూర్ బాషా అభివృద్ధి నాగుల్ మీరా కృషి చేయాలని కోరుకున్నారు. ఆర్థికంగా ముస్లిం సమాజం వెనకబడిన సమాజం కాగా, ఇందులో ముఖ్యంగా వెనకబడిన నూర్ బాషా సంఘాన్ని ఆర్థికంగా సీఎం చంద్రబాబు సహకారంతో ముందుకు నడిపించాలని నాగుల్ మీరాను కోరారు. ఆంధ్రప్రదేశ్ మైనార్టీ సలహాదారులు ఎమ్.ఎ.షరీఫ్ అమరావతి రాజధాని కోసం శాసనమండలిలో ఆయన పోరాటాన్ని గుర్తుచేస్తూ...తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణతో పాటు విలువలు వున్న నాయకుడు షరీఫ్ అంటూ కొనియాడారు.

అనంతరం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ సలహాదారులు షరీఫ్ మాట్లాడుతూ... మంచి వాగ్దాటి గల వ్యక్తి నాగుల్ మీరా అంటూ కొనియాడారు. నిబద్ధతతో పనిచేసే నాగుల్ మీరా ఆధ్వర్యంలో నూర్ బాషాదూదేకుల సంక్షేమ కార్పొరేషన్ అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా నాగుల్ మీరా ఉన్నతమైన పదవులు అలకరించాలని ఆకాంక్షించారు.

## మైనారిటీల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం

- వినుకొండలో ఈద్గా ప్రహరీ నిర్మాణానికి ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు శంకుస్థాపన



వినుకొండ (చైతన్యరథం): పట్టణంలోని తిమ్మయపాలెం రోడ్డులో ఉన్న ఈద్గా వద్ద రూ.40 లక్షల నిధులతో నిర్మించనున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులకు సోమవారం నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... మైనారిటీల సంక్షేమానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణం గురించి తనను చర్చించినప్పుడు వెంటనే నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. స్థానిక మదర్‌సాకు రోడ్డు పనులు రెండు నెలల్లోపు పూర్తి చేస్తామన్నారు. పేదల సంక్షేమమే తమ లక్ష్యమని, వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్‌లు రాష్ట్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మసీదు మరమ్మతులకు ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందన్నారు. కడపలో రూ. 15కోట్లతో హజ్‌హౌస్ నిర్మాణం జరిగిందన్నారు. హైదరాబాదులో హజ్ హౌస్ మరియు రాజహౌస్ నిర్మాణం చంద్రబాబు పాలనలో జరిగిందన్నారు. మైనారిటీలకు విదేశీ విద్య పథకం, ఆడపిల్లల పెళ్లి సహాయం, వర్క్ బోర్డ్ రక్షణకు ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిగ్రీ / పీజీ / ఎంబిబిఎస్ చదువుతున్న ముస్లిం ఆడపిల్లలకు 5000 స్కాలర్‌షిప్ మసీదుల ద్వారా అందిస్తామని జీవీ ప్రకటించారు. మదర్సా అభివృద్ధి కొరకు ముస్లిం మత పెద్దలకు రూ.25,000 చొప్పున అందజేయడం జరిగిందన్నారు.

ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ.... "ఈ మసీదు 450 సంవత్సరాల చారిత్రక పుణ్యక్షేత్రం. ఇదే వినుకొండ సామరస్యానికి గుర్తు అని ఎంపీ పేర్కొన్నారు. మత పెద్దల పాత్ర సమాజ నిర్మాణంలో కీలకమని, తప్పులు జరిగితే కఠినంగా ఖండిస్తూ, దారి తప్పిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి మార్పు తీసుకురావడం అత్యవసరమన్నారు. మత పెద్దలు రాజకీయాలకు అతీతంగా కమ్యూనిటీలో మంచిని పెంపొందించే బాధ్యతను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, మత పెద్దలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్మనీలో వైభవంగా శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణం




మ్యూనిక్, కొలోన్, జర్మనీ (చైతన్యరథం): జర్మనీలోని మ్యూనిక్ మరియు కొలోన్ నగరాలలో తిరుమల వైభవాన్ని ప్రతిబింబిస్తూ, శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం మరియు ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ సహకారంతో, తెలుగు అసోసియేషన్ జర్మని ఇ.వి. (TAG) ఆధ్వర్యంలో నవంబర్ మొదటి వారాంతరంలో ఈ దివ్య మహోత్సవం జరిగింది. టీటీడీ డెప్యుటీ.ఇ.ఇ. శ్రీ మల్లయ్య పర్యవేక్షణలో టీటీడీ వేద పండితుల బృందం శాస్త్రోక్తంగా శ్రీవారి కళ్యాణ కృతువును నిర్వహించింది. వేద మంత్రోచ్చారణలు, సాంప్రదాయ సంగీతం, మంగళ వాయిద్యాలు, పుష్ప అలంకరణలతో వేదిక మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. విదేశీ నేలపై భారతీయ సంస్కృతికి లభించిన ఈ గౌరవం అందరినీ ఆనందభరితులను చేసింది. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ ఘట్టాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన భక్తులు పులకించిపోయారు. అర్చకులు తిరుమలలో జరిగే విధంగా కళ్యాణ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా తీర్చిదిద్దారు. ప్రాంగణం మొత్తం "గోవిందా... గోవిందా..." నినాదాలతో మారుమోగింది. కళ్యాణ మహోత్సవంతో పాటు వేద పారాయణం, సాంప్రదాయ అలంకరణలతో ఈ వేడుక ఒక ఆధ్యాత్మికంగా సుసంపన్నమైన పండుగ వాతావరణాన్ని సృష్టించింది. ఈ పవిత్ర వేడుకలో తెలుగు, తమిళ, కన్నడ మరియు ఇతర భారతీయ రాష్ట్రాల భక్తులతో పాటు అనేక విదేశీ భక్తులు కూడా పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని ఆస్వాదించారు.

అనంతరం భక్తులకు టీటీడీ లడ్డు ప్రసాదం మరియు కళ్యాణ ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ... "జర్మనీలో నివసిస్తున్న తెలుగు ప్రజలకు ఈ కళ్యాణోత్సవం ద్వారా ఆధ్యాత్మిక అనుభూతి కలిగించగలగడం మా భాగ్యం. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన పండితులు, స్వచ్ఛంద సేవకులు, భక్తులందరికీ మా హృదయపూర్వక ధన్యవాదాలు," అని పేర్కొన్నారు. TAG అధ్యక్షులు నరేష్ కోనేరు, జనరల్ సెక్రటరీ సుమంత్ కొర్రపాటి, ట్రెజరర్ డా. శ్రీకాంత్ కుడితిపూడి, మాట్లాడుతూ... "జర్మనీలో నివసిస్తున్న భక్తులకు తిరుమల వాతావరణాన్ని అందించడం మా అదృష్టం" అని పేర్కొన్నారు.

మ్యూనిక్‌లో జరిగిన శ్రీనివాస కళ్యాణానికి శర్మ ఆర్యసోమయాజుల, పవన్ భాస్కరలతో కూడిన శివాలయం బృందం మరియు TAG బవేరియా టీమ్, వెంకట్ కంద్ర, రామ్ బోళ్ళ, టిట్టు మద్దిపట్ల, శివ నక్కల, బాల అన్నమేటి, శ్రీనివాస్ దామ, విద్యాసాగర్ రెడ్డి, వికాస్ రామడుగు, రంజిత్, శ్రీనివాస రెడ్డి, కృష్ణ కాంత్, అశోక్ రెడ్డి, కళ్యాణ్ దుళ్ల, కిషోర్ నీలం, హరి, లీల మనోరంజన్, రవి పేరిచర్ల, బాబు రమేష్, శ్రీకాంత్, బాధ్యత తీసుకున్నారు.

కొలోన్‌లో జరిగిన కళ్యాణానికి TAG - NRW బృందం కిషోర్ నల్లపాటి, సందీప్ కొర్రపాటి, రవి తేజ కాజా, కృష్ణుడు, సతీష్, శివ బత్తుల, మరియు SVK- NRW సభ్యులు రవి శంకర్, ఆనంద్, వంశీ, సతీష్ రెడ్డి, రామ్, బాధ్యత తీసుకున్నారు. యూరప్ మరియు యు.కె. కళ్యాణాల ప్రధాన కోఆర్డినేటర్ డాక్టర్ కిషోర్ బాబు చలసాని, షెంగెన్ ఏరియా కోఆర్డినేటర్లు డాక్టర్ శ్రీకాంత్ కుడితిపూడి, సుమంత్ కొర్రపాటి, APNRTS చైర్మన్ డాక్టర్ రవి వేమూరి అండ్ టీమ్ ఈ కార్యక్రమం విజయవంతం అవటంలో ప్రధాన పాత్ర పోషించారు.





# సీఎంఆర్‌ఎఫ్‌తో పేదల ఆరోగ్యానికి భరోసా

### చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ముత్తుముల




గిద్దలూరు, (చైతన్యరథం): ఆనారోగ్య పరిస్థితులతో ఆర్థికంగా సతమతమవుతున్న పేద ప్రజలకు "ముఖ్యమంత్రి సహాయ నిధి" ఒక భరోసానిస్తుందని అని ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యుడు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్థిక సమస్యలతో ఆరోగ్య చికిత్సకు ఇబ్బంది పడుతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 10వ విడతలో 74 మందికి, రూ. 32,26,235లు మంజూరు చేయించారు. సోమవారం గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమస్య వచ్చిన ఎన్డియే ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు ఏ ఆరోగ్య సమస్య వచ్చిన తనకు తెలియచేస్తే, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానన్నారు. ఎన్డీయే ప్రభుత్వం చేసిన మంచిని ప్రతి ఒక్కరూ గుర్తు ఉంచుకోవాలన్నారు. ఇప్పటి వరకు గిద్దలూరు నియోజకవర్గంలో 645 మందికి రూ. 6 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందచేశామనాంన్నరు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పంచాయతీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



ప్రకాశం జిల్లా పీసీ పల్లి మండలం, లింగన్నపాలెంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రారంభించనున్న ఎమ్మెస్ఎంఈ పార్క్ కార్యక్రమ ఏర్పాట్లను కనిగిరి. కందుకూరు ఎమ్మెల్యేలు ఉగ్రనరసింహారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు తో కలిసి పర్యవేక్షించిన రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య

# రాష్ట్రపతి తిరుపతి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

### సన్నాహక సమావేశంలో అధికారులకు కలెక్టర్ వెంకటేశ్వర్ పిలుపు




తిరుపతి, (చైతన్యరథం): రెండు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ నెల 20వ తేదీన తిరుపతికి వస్తున్నారు. ఆమె పర్యటనలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని కలెక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్లో ఎస్పీ సుబ్బరాయుడుతో కలిసి ఆయన రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. రాష్ట్రపతి ఈ నెల 20న రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుంటారని, అక్కడ నుంచి నేరుగా తిరుచానూరు శ్రీపద్మావతీ అమ్మవారి ఆలయానికి రానున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 21న శ్రీవారాహస్వామిని దర్శించుకొని, తిరుమల శ్రీవారి ఆలయానికి చేరుకుంటారన్నారు. రాష్ట్రపతి రెండు రోజుల పర్యటన విజయవంతం చేసేందుకు అధికారులు అందరూ తమ బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో శిక్షణ కలెక్టర్ సందీప్ రఘువాన్షీ, అదనపు ఏఎస్పీ రవిమనోహరాచారి, డీఆర్వో నరసింహులు పాల్గొన్నారు.





ఒంగోలు నియోజకవర్గంలో మొంథా తుపాన్ ప్రభావంపై కేంద్ర బృందం సభ్యులు పర్యటన సందర్బంగా వారితో కలిసి నియోజకవర్గంలో పర్యటించి జరిగిన నష్ట తీవ్రతను వివరించి నివేదికను అందజేసిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు

# క్రీడల్లోనూ రాణిస్తున్న శ్రీకాళహస్తి విద్యార్థిని

శ్రీకాళహస్తి, (చైతన్యరథం): స్థానిక కళాశాలలో బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్న ఉమ 2024లో జూనియర్ విభాగంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టుకు ఎంపికైంది. 'విశాఖలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో తనదైన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి నాగ్‌పూర్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లోనూ పాల్గొంది. ఈ ఏడాది జనవరిలో ఎస్వీ విశ్వవిద్యాలయం బాల్ బాడ్మింటన్ జట్టు సభ్యురాలిగా ఎంపికయ్యారు. తమిళనాడులోని అలగప్ప యూనివర్శిటీలో అంతర్ విశ్వవిద్యాలయాలు, ప్రకాశం జిల్లా చేవూరులో అంతర్రాష్ట్ర పోటీల్లోనూ రాణించింది. జాతీయ స్థాయిలో అద్భుతమైన నైపుణ్యాన్ని ప్రదర్శించి క్రీడాకోటాలో ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ముందుకెళుతుంది.



# సిట్ విచారణతో వణుకుతున్న వైసీపీ మూకలు

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శ



అమరావతి, (చైతన్యరథం): కోట్లాది భక్తుల మనోభావాలకు సంబంధించిన శ్రీవారి లడ్డూ కల్తీ వ్యవహారం సుప్రీం కోర్టు వేసిన సిట్ కల్తీగాళ్లను అరెస్ట్ చేస్తుంటే అసలు కల్తీగాళ్లకు వణుకు మొదలయిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్లరమేష్ పేర్కొన్నారు. అమరావతిలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కల్తీ నెయ్యితో తిరుమల పవిత్రత భ్రష్టు పట్టించిన వైసీపీ ముఠా పాపం పండుతోందన్నారు. జగన్ హయాంలో కలియుగ దైవానికి జరిగిన ఈ అపచారంలో పుట్టలో పాముల్లాగా ఒక్కొక్కరూ బయటకొస్తున్నారన్నారు. అందుకే సాక్షిలో అబద్ధాల వార్తలు వండి వారుస్తున్నారని విమర్శించారు. సుప్రీం కోర్టు నిబంధలకు విరుద్ధంగా నడుచుకుంటున్నది ఎవరో అందరికీ తెలుసన్నారు. సిట్ విచారణ స్వాగతిస్తున్నామి బీరాలు పలికిన వైసీపీ పాపులు ఎందుకు వణుకుతున్నారని ఆయన నిలదీశారు. కలియుగ వేంకటేశ్వరుడి ప్రసాదాన్ని కల్తీ చేసిందే కాకుండా, తప్పుడు వార్తలతో భక్తుల మనోభావాలు దెబ్బతీస్తూ ఇంకా దిగజారుతున్నారని ఆయన విమర్శించారు. ఇప్పటికే సాక్షి అంటేనే టిష్యూ పేపర్ అని ప్రజలకు అర్థం అయిపోయిందన్నారు. నిజాలు చెప్పటం సాక్షికి చేత కాదు, తితిదేలో కల్తీ నెయ్యిపై దేశవ్యాప్తంగా భక్తుల మనోభావాలు దెబ్బతిని అందోళన చెందుతుంటే.. రాజకీయం చేస్తున్నామని అనడానికి వైకాపా నాయకులకు అసలు జ్ఞానం ఉందా? అంటే మీరు పాపాలు చేస్తే తప్పు లేదు కానీ, మేము నిలదీస్తే తప్పుగా ఉందా? అడిగితే డైవర్షన్ రాజకీయం అని ఎదురు దాడి చేస్తారా? అని ప్రశ్నించారు. సుబ్బారెడ్డి హయాంలో ప్రీమియర్ అగ్రిఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, వైష్ణవీ డెయిరీ స్పెషాల్టీస్, బోలే బాబా డైయిరీ లు సరఫరా చేసిన నెయ్యి నుంచి నమూనాలో వెజిటబుల్ ఆయిల్ కల్తీ జరిగినట్టు తేలినా ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. రసాయనలతో తయారుచేసిన నెయ్యిని శ్రీవారి ప్రసాదములో ఉపయోగించి ఇంకా సమర్థించుకుంటారా అని నిలదీశారు. వైసీపీ హయాంలో టీటీడీ చైర్మన్‌గా పనిచేసిన కరుణాకరరెడ్డి కుటుంబ సభ్యులు శ్రీవారి సొమ్మును దోచుకోవడమే కాకుండా ప్రసాదాన్ని కల్తీ చేసి తిరుమల పవిత్రతను దెబ్బతీసి మహాపాపానికి ఒడిగట్టారన్నారు. అజయ్ కుమార్ నడిపిస్తున్న సుగంధ ఆయిల్ అండ్ కెమికల్ సంస్థ నుంచి భోలే బాబా రూ. 8 కోట్ల కు పైగా విలువైన మోనోగ్లిసరైడ్ అసిటిక్ యాసిడ్ ఎస్టర్ రసాయనాలు 2022-2024కు మధ్య కొనుగోలు చేసిందని పాతర్ల వెల్లడించారు. ప్రమాదకర రసాయనలతో తయారుచేసిన 68.17 లక్షల కిలోల కల్తీ నెయ్యిని భోలేబాబా టీటీడీకి సరఫరా చేసి 250 కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. తిరుమల ప్రసాదాలను అపవిత్రం చేసి పారదర్శకంగా ఉన్నామని సిగ్గు లేకుండా చెప్పుకుంటారా అని నిలదీశారు. తమ హయాంలో కల్తీపై భక్తుల నుండి ఫిర్యాదులే రాలేదంటూ తప్పుడు రాతలు రాస్తున్నారని ఆయన ఆరోపించారు. వైవి సుబ్బారెడ్డి చైర్మన్‌గా ఉన్నపుడు నెయ్యిలో పామాయిల్ కలిసినట్టు నివేదికలు వచ్చినా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. భోలే బాబా డైరీ ఓనర్ హైదరాబాదులో మే నెలలోనే వైవి సుబ్బారెడ్డిని కలిసింది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. అడ్డగోలుగా టెండర్ నిబంధనలు మార్చి నాణ్యతకు తిలోదకాలిచ్చింది నిజం కాదా అని నిలదీశారు. వెంకటేశ్వర స్వామి మీద నమ్మకం లేని గ్యాంగ్‌ను తెచ్చి అందలమెక్కించి తిరుమల పవిత్రత మంట గలిపారని జగన్‌పై విరుచుకుపడ్డారు. కల్తీ నెయ్యిపై తప్పుడు రాతలు రాస్తున్న సాక్షి మీద చర్యలు తీసుకోవాలని పాతర్ల రమేష్ సిట్ అధికారులను కోరారు.

# కురవకుల ప్రతిష్టను దిగజార్చిన గోరంట్ల మాధవ్

**నోరు జారితే నాలుక కోస్తామని ఎంపీ పార్థసారథి హెచ్చరిక**



హిందూపురం, (చైతన్యరథం): ఇంకొక్కసారి కురవ కులస్తుల గురించి కానీ తమ నాయకుని గురించి మాట్లాడే ముందు నాలుక జాగ్రత్త అని హిందూపురం పార్లమెంటు సభ్యుడు బీకే పార్ధసారథి మాజీఎంపీ గోరంట్ల మాధవ్‌ను హెచ్చరించారు. కళ్యాణదుర్గంలో శ్రీ భక్త కనకదాస జయంతి వేడుకలను యువ నేత ఐటీ, విద్యాశాఖ మంత్రి, నారా లోకేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం చూసి మాధవ్‌కు మతి భ్రమించి మాట్లాడుతున్నాడని ధ్వజమెత్తారు. గత ఐదు సంవత్సరాల ప్రభుత్వంలో కురవ అభివృద్ధికి మీరు చేసింది శూన్యమన్నారు. పెనుగొండలో శంకర్ నారాయణ, కళ్యాణదుర్గంలో ఉషాశ్రీ చరణ్ హిందూపురం పార్లమెంటు సభ్యుడిగా గోరంట్ల మాధవ్ ఐదు సంవత్సరాల కాలంలో కురవలను అడ్డం పెట్టుకుని పదవులు అనుభవించారే తప్ప ఆ సామాజికవర్గానికి ఒరగబెట్టిందేమిటో చెప్పాలని నిలదీశారు. అనంతపురం పట్టణంలో గత మీ ప్రభుత్వ హయాంలో మూడు కోట్ల రూపాయలతో కళ్యాణమండపం నిర్మిస్తామని భూమి పూజ చేసి మూడు రూపాయల కూడా ఇవ్వకుండా గాలికి వదిలేసిన మీరు కురువకులం గురించి మాట్లాడుతున్నారా అని ప్రశ్నించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో కురవ లఅభివృద్ధి కోసం దాదాపు పది కళ్యాణ మండపాలు నిర్మించిన ఘనత టీడీపీదేనన్నారు. ఒక్క కురవ కులానికే కాదు బీసీ కులాల కోసం అహర్నిశలు కూటమి ప్రభుత్వం పాటుపడుతోందన్నారు. పరిగిలో వాల్మీకుల కోసం కోటి రూపాయలతో కళ్యాణ మండపం, ఉప్పర కులస్తుల కోసం సోమందేపల్లిలో కోటి రూపాయలతో మరో కళ్యాణమండపం, గోరంట్లలో యాదవుల కోసం 80 లక్షల రూపాయలతో ఒక కళ్యాణమండపం, వడ్డెర కులస్తుల కోసం 80 లక్షలతో ఒక కల్యాణ మండపం, మైనార్టీ సోదరుల కోసం 80 లక్షల రూపాయలతో ఒక కళ్యాణమండపం నిర్మాణాలు చేపట్టామని, ఈ ఐదు సంవత్సరాలలో అన్నింటినీ పూర్తి చేస్తామని వెల్లడించారు. గుడికట్ల పూజారుల కోసం నెలకు 5వేల రూపాయల గౌరవ వేతనం కోసం ఇటీవలే జీవో జారీ చేశామన్నారు. ఇకనైనా ఒళు ్ళ దగ్గర పెట్టుకొని మాట్లాడితే మంచిదని మాధవ్‌కు హితవు పలికారు. రాజకీయంగా ఏనాడో మునిగిపోయిన నావల తయారైన మాధవ్ ఇప్పటికైనా కళ్ళు తెరిచి వైసీపీ అధినేత మెప్పు కోసం కాకుండా హుందాగా మసులుకోవడం మంచిదన్నారు.



# గుంతకల్లు, బళ్లారి సెక్షన్లో

# రూ. 5 వేల కోట్లతో రెండు వరుసల రైల్వే లైను

గుంతకల్లు, (చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వం అత్యవసర పనుల జాబితాలో చేర్చి మరో రెండు వరుసల రైల్వేలైన్ల నిర్మాణానికి సంబంధించి సర్వేను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి పంపాలని ఆదేశించింది. దీంతో గుంతకల్లు డివిజన్ అధికారులు ఆయా సర్వే నివేదికను పూర్తి చేసి నాలుగు రోజుల కిందట రైల్వే బోర్డుకు పంపారు. లైన్ల నిర్మాణానికి రూ.5 వేల కోట్లు అవసరమవుతాయని అధికారులు సర్వే నివేదికలో పొందుపర్చారు.

రైల్వే లైన్ల పనులకు సంబంధించి గుంతకల్లులోని గేజ్కన్వర్షన్ (నిర్మాణాలు) డిప్యూటీ చీఫ్ ఇంజినీరు కార్యాలయానికి చెందిన ఇంజినీర్లు సర్వే చేశారు. గుంతకల్లు డివిజన్ పరిధిలోని గుంతకల్లు- వాడి, గుంతకల్లు రేణిగుంట, గుంతకల్లు బళ్లారి సెక్షన్లలో ప్రస్తుతం రెండు వసుల లైన్లు ఉన్నాయి. వీటికి సమాంతరంగా మరో రెండు నిర్మించాలన్న యోచనలో ఉన్నారు. తద్వారా ప్రయాణికుల రైళ్లు, సరకులు, ఖనిజాలను రవాణా చేసే గూడ్సుల రాకపోకల కోసం వేర్వేరుగా ఏర్పాట్లు సమకూరుతాయి.

**ప్రయాణికుల రైళ్లకు వెసులుబాటు**

డివిజన్లో గుంతకల్లు- వాడి మధ్య (228.32 కి.మీ.లు), గుంతకల్లు - రేణిగుంట (305.24 కి.మీ.లు), గుంతకల్లు-బళ్లారి మధ్య (48.66 కి.మీ.లు) పొడవునా ప్రస్తుతం రెండు వరుసల లైన్లు ఉన్నాయి. ఈ మార్గాల్లోనే మరో రెండు లైన్లను ఏర్పాటు చేయబోతున్నారు.

ప్రసుత్తం రెండు లైన్లు మాత్రమే ఉండడంతో ప్రయాణికుల రైళ్లు, గూడ్సులు సకాలంలో వెళ్లడానికి అవాంతరాలు ఎదురవుతున్నాయి. దీన్ని అధిగమించడానికే రైల్వే బోర్డు సమాయత్తమవుతోంది. ప్రభుత్వం ఆయా పనులను త్వరగా ప్రారంభించాలన్న ఉద్దేశంతో సర్వే పూర్తి చేయాలని సూచించడంతో అధికారులు నివేదిక పంపారు. అనుమతులు రాగానే టెండర్ల ప్రక్రియను ప్రారంభిస్తామని సంబంధిత అధికారులు తెలిపారు.

# పేదల సంక్షేమాన్ని విస్మరించిన దుర్మార్గుడు జగన్

**మడకశిరలో 58మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే రాజు**



మడకశిర, (చైతన్యరథం): పేదల సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు ఎమ్మెస్ రాజు అన్నారు. మడకశిరలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ప్రజలు 58మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. 58మందికి రూ.18,53,698 విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే అందించారు. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాడని రాజు పేర్కొన్నారు. తూతూమంత్రంగా అరకొర సంక్షేమ పథకాలు ఇచ్చి ప్రచారం మాత్రం ఊదరగొట్టారని మండిపడ్డారు. ఓ వైపు పేదల ప్రభుత్వం అని చెబుతూనే వారికి అందాల్సిన సంక్షేమ పథకాల మాటున దోపిడీకి తెరతీసిన దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. రాష్ట్ర ప్రజలంతా తమకు నిజమైన సంక్షేమాన్ని ఎవరు అందిస్తున్నారో తెలుసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం అవసరమైన సీఎంఆర్ఎఫ్ పథకాన్ని క్రమం తప్పకుండా అమలు చేస్తున్నారని వివరించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబుగారు సీఎంఆర్ఎఫ్ పథకాన్ని పేదలకు అందించడంలో ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో పనిచేయాలని చెబుతున్నారని, గతంలో జగన్మోహన్ రెడ్డి సీఎంఆర్ఎఫ్ ఇచ్చిన దాఖలాలు లేవని వివరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్లు, సింగిల్ విండో అధ్యక్షులు, జెడ్పీటీసీ సభ్యులు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## బడిని గుడిగా మార్చిన టీచర్‌కు మంత్రి లోకేశ్ కితాబు

కలసపాడు, (చైతన్యరథం): మండలంలోని కరణంవారి పల్లె ప్రాథమిక పాఠశాలను దాతలు, పూర్వ విద్యార్థులు, గ్రామస్థుల సాయం రూ. 4 లక్షలకు పైగా వ్యయంతో సుందరంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడు గానుగపెంట రమణారెడ్డిని మంత్రి నారా లోకేశ్ అభినందించారు. ఈ మేరకు లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఉపాధ్యాయుడు రమణారెడ్డి సింగిల్ టీచర్గా పాఠశాలలో అడుగుపెట్టిన నాటికి నలుగురు విద్యార్థులే ఉన్నారు. విద్యార్థుల సంఖ్య నేడు 26కు పెరిగింది. గ్రామస్థులు, దాతలు, పూర్వ విద్యార్థుల సాయంతో బడిని గుడిలా మార్చారు. ఉన్నత విలువలతో విద్యాబోధన



అందిస్తున్నారు. స్మార్ట్ టీవీ, ప్రింటర్, కంప్యూటర్, సౌండ్ సిస్టం, లక్ష రూపాయలతో లైబ్రరీ, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ సమకూర్చారు.

# సీఎం చంద్రబాబు హయాంలోనే శ్రీశైలం గిరిజనులకు మేలు

**జగన్‌రెడ్డి హయాంలో ఉన్న పథకాలను నిలిపేశారని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు డాక్టర్ కొండారెడ్డి నరహరి వరప్రసాద్ ఆవేదన**

శ్రీశైలం, (చైతన్యరథం): శ్రీశైలం దేవస్థాన పరిధిలోని అటవీ గ్రామాలు, తండాలు, గిరిజన గూడేలను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు డాక్టర్ కొండారెడ్డి నరహరి వరప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ, 2014 నుండి 2019 మధ్యకాలంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం గిరిజన సంక్షేమం పట్ల ( చిత్తశుద్ధితో పనిచేసిందన్నారు. శ్రీశైలం దేవస్థాన ఆదాయం నుంచి చెంచు తెగ విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం ద్వారా గిరిజన పిల్లలకు ఉన్నత విద్యకు మార్గం సుగమం చేశారని గుర్తు చేశారు. గిరిజనుల ఆరోగ్య పరిస్థితి మెరుగుపరిచేందుకు మొబైల్ మెడికల్ యూనిట్లు, ప్రత్యేక అంబులెన్స్ సేవలు, ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు తోపాటు పలు చర్యలు చేపట్టడం ద్వారా డోలి మరణాలు" అనే భయంకర సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన ప్రభుత్వం చంద్రబాబు నాయుడిదేనని ఆయన గుర్తు చేశారు. తాను కమిషన్ సభ్యుడిగా ఉన్న సమయంలో, ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్‌తో చర్చించి, దేవస్థానం పరిధిలో చిన్న వ్యాపారాలు నిర్వహిస్తున్న స్థానిక గిరిజనులకు తక్కువ అద్దెతో షాపులు కేటాయించే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.'ఇది కూడా చంద్రబాబు ప్రోత్సాహంతోనే సాధ్యమైందని అన్నారు. మంత్రి నారా లోకేష్ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు, గిరిజన బస్తీలకు రహదారి కనెక్టివిటీ మెరుగుపరిచేందుకు కోట్ల రూపాయల నిధులు కేటాయించారన్నారు. ఆ కాలంలో గిరిజన పల్లెలకు అభివృద్ధి సాధ్యమైందని నరహరి వరప్రసాద్ తెలిపారు. 2019లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత గిరిజన సంక్షేమం పూర్తిగా పతనమైందని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఒక్క కొత్త పథకం ప్రవేశపెట్టకపోగా పూర్వపు అభివృద్ధి కార్యక్రమాలను నిలిపివేసి గిరిజనులను నిరాశ్రయులను చేశారని ధ్వజమెత్తారు. జగన్ పాలనలో గిరిజనుల జీవితాలు చీకటిలో మగ్గిపోయాయని తీవ్రంగా విమర్శించారు. ఇటీవల



గిరిజన గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జూవ్ పథకం రాష్ట్రంలో త్వరలో అమలుకానుందని, ఆ పథకం ద్వారా గిరిజన ప్రాంతాల రూపురేఖలు మారనున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు ముడావత్ జీవుల నాయక్, రావుల కొండలు, తెలుగుదేశం పార్టీ ఎస్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను నాయక్, చెంచు సంఘ నాయకులు మండి బయన్న, మారెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విమానాల ఆలస్యంపై స్ఫూఫింగ్ అనుమానాలు

## దర్యాప్తునకు రంగంలోకి దిగిన అజిద్ దోవల్




ఢిల్లీ విమానాశ్రయంలో సాంకేతిక సమస్య కారణంగా గతవారం 300 విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. దానికి రెండురోజుల ముందు జీపీఎస్ స్ఫూపింగ్ జరిగి ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలోనే జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోబాల్ కార్యాలయం దర్యాప్తు ప్రారంభించింది. ఢిల్లీ బీజీఐ ఎయిర్పోర్టు దేశంలోనే అత్యంత రద్దీ విమానాశ్రయం. ఇక్కడ నుంచి నిత్యం దాదాపు 1500లకు పైగా విమానాలు రాకపోకలు సాగిస్తాయి. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ డేటాకు అనుసంధానంగా ఉండే ఆటోమేటిక్ మెసేజ్ స్విచింగ్ సిస్టమ్‌లో సాంకేతిక సమస్య వల్ల విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీనికి ముందు తమకు తప్పుడు నావిగేషన్ డేటా అందినట్లు కొందరు పైలట్లు వెల్లడించినట్లు తెలుస్తోంది. అది కూడా దేశ రాజధానికి 60 నాటికల్ మైళ్ల వ్యాసార్ధంలో ఇలాంటి పరిస్థితి తలెత్తినట్లు పేర్కొన్నారు. ఇక ఎన్ఎస్ఏ కార్యాలయంలోని నేషనల్ సైబర్ సెక్యూరిటీ కోఆర్డినేటర్, జాతీయ స్థాయిలో సైబర్ సెక్యూరిటీ అంశాలను సమన్వయపరుస్తుంది. ప్రస్తుతం ఎన్సీఎస్సీకి నవీన్ కుమార్ సింగ్ నాయకత్వం వహిస్తున్నారు. ఈ స్ఫూఫింగ్ జరిగిఉంటే.. ప్రస్తుత దర్యాప్తు ద్వారా దానికి గల కారణం, దానికి ఎంతవరకు అవకాశం ఉందనే అంశాలను పరిశీలించనున్నారు. అలాగే ఇటీవలి విమానాల అంతరాయం వెనక సాంకేతిక సమస్య, సైబర్ దాడి అంతర్జాతీయ జోక్యం వంటి కారణాలు ఏమైనా ఉన్నాయా..? అని దర్యాప్తు చేయనున్నారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్, ఎయిర్పోర్ట్స్ ఆథారిటీ ఆఫ్ ఇండియా ఈ దర్యాప్తులో భాగమయ్యాయి.

### జీపీఎస్ స్ఫూఫింగ్ అంటే...

నావిగేషన్ వ్యవస్థను ప్రభావితం చేసి నకిలీ జీపీఎస్ ద్వారా విమానాలను దారి మళ్లించే ప్రక్రియను జీపీఎస్ సిగ్నల్ స్ఫూపింగ్‌గా వ్యవహరిస్తారు. నిజమైన శాటిలైట్ సిగ్నల్స్ ను అడ్డుకొని ఆ స్థానంలో నకిలీ సంకేతాలను పంపి జీపీఎస్ రిసీవర్‌ను తప్పుదోవ పట్టిస్తాయి. ఫలితంగా... ప్రస్తుతమున్న ప్రదేశం, సమయాన్ని తప్పుగా చూపించేలా చేస్తాయి. పౌర విమానాలే లక్ష్యంగా అంతర్జాతీయ రూట్లలో ఈ తరహాలో జరిగిన సైబర్ దాడులు తరచూ వెలుగుచూస్తున్నాయి.

# అన్ని విద్యాసంస్థల్లోనూ వందేమాతరం తప్పనిసరి

## యూపీ సీఎం యోగీ ఆదిత్యనాథ్ ఆదేశాలు



అన్ని విద్యాసంస్థల్లో ఇకపై వందేమాతరం గేయాలాపనను తప్పనిసరి చేస్తున్నట్లు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలలో వందేమాతరం పాడటం తప్పనిసరి చేస్తున్నట్లు ప్రకటించారు. గోరఖ్‌పూర్‌లో 'ఏక్తా యాత్ర' పేరుతో నిర్వహించిన సామూహిక వందేమాతరం గేయాలాపన కార్యక్రమంలో ఆయన ఈ ప్రకటన చేశారు. విద్యాసంస్థల్లో జాతీయ గీతాలాపన చేయడం వల్ల విద్యార్థుల్లో చిన్నప్పటినుంచే ఆ గేయంపై గౌరవం, దేశభక్తి ఏర్పడతాయన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన 'వందేమాతరం' గేయానికి ఈ నెల 7వ తేదీతో 150 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ గేయాన్ని నవంబరు 7, 1875న బంకించంద్ర ఛటర్జీ రచించారు. ఈ గేయం, తొలిసారి ఛటర్జీ రాసిన 'ఆనంద్ మఠ్' నవలలో ప్రచురితమైంది. ఢిల్లీలో నిర్వహించిన వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, వందేమాతరం గేయం ఒక స్వప్నం, ఒక సంకల్పం, ఒక మంత్రమని అన్నారు. ఈ శబ్దం ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని, భవిష్యత్తుకు సరికొత్త భరోసానిస్తుందని పేర్కొన్నారు.

# ప్రమాణాలు పాటించకపోతే కంపెనీలు మూసేయాల్సిందే

## మందుల కంపెనీలకు కేంద్రప్రభుత్వం అల్టిమేటం



'కోల్డ్రిఫ్' దగ్గు మందు వల్ల ఆయా రాష్ట్రాల్లో చిన్నారులు మృతి చెందిన ఘటన కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం ఔషధ తయారీదారులకు కేంద్ర ప్రభుత్వం అల్టిమేటం ఇచ్చింది. జనవరి ఒకటో తేదీ నాటికి అంతర్జాతీయ ప్రమాణాలు పాటించాలని ఆదేశించింది. లేకపోతే కంపెనీలు మూసుకోవాల్సిందేనని హెచ్చరించింది. ఈ మేరకు సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ఆదేశాలు జారీచేసింది. జనవరి ఒకటి నాటికి ఔషధ తయారీ సంస్థలు గ్లోబల్ గుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాక్టీసెస్‌కు అనుగుణంగా ఉండాలని స్పష్టం చేసింది. ఈ తేదీలో ఎలాంటి పొడిగింపులు ఉండవని తేల్చిచెప్పింది.. భారత్‌లో తయారైన కొన్ని దగ్గుమందుల వల్ల స్వదేశంతో పాటు విదేశాల్లో పిల్లల మరణాలు సంభవించిన సంగతి తెలిసిందే. భారత్ నుంచి ఎగుమతి అయిన ఈ మందుల వల్ల గాంబియా, ఉజ్బెకిస్థాన్, కామెరూన్ వంటి దేశాల్లో చిన్నారులు మృతి చెందిన ఘటనలు వెలుగుచూశాయి. ప్రభుత్వ నిబంధనల అమలులో నిర్లక్ష్యం, పాత తయారీ విధానాలు అనుసరిస్తోందంటూ భారత్‌పై అంతర్జాతీయంగా ఒత్తిడి వస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్రం తీవ్రంగా స్పందించింది. ఔషధ తయారీసంస్థలు, ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలకు అనుగుణంగా కఠినమైన నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నట్లు నిర్ధరించుకోవాలి. 'కోల్డ్రిఫ్ దగ్గు మందు వల్ల మధ్యప్రదేశ్‌లో 20 మందికి పైగా చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ దగ్గు మందును తమిళనాడులోని కాంచీపురానికి చెందిన శ్రేసన్ ఫార్మా యూనిట్ తయారుచేసింది. మరణాల నేపథ్యంలో ఈ కంపెనీలో తనిఖీ చేయగా, సిరప్‌లో 48.6 శాతం అత్యంత విషపూరితమైన డైఇథైలిన్ గ్లైకాల్ ఉందని తేలినట్లు విచారణాధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. దగ్గుమందు తయారీ విషయంలో సరైన పర్యవేక్షణ లేదని, సకాలంలో చర్యలు తీసుకోకపోవడంతో విషపూరితమైన సిరప్ మార్కెట్లోకి ప్రవేశించిందని, ఆ నిర్లక్ష్యం పిల్లల మరణాలకు దారితీసిందని దర్యాప్తులో భాగంగా గుర్తించారు. సరైన తయారీ పద్ధతులు అవలంబించడం లేదని, 300కు పైగా ఉల్లంఘనలను రికార్డు చేసినట్లు చెప్పారు. శ్రేసన్ ఫార్మా అనుమతులను తమిళనాడు ప్రభుత్వం రద్దు చేసింది.

# కేరళలో కుప్పకూలిన భారీ వాటర్ ట్యాంకు

## ఓ గ్రామాన్ని ముంచేసిన 1.38 కోట్ల లీటర్ల నీరు

కేరళ వాటర్ అథారిటీ ఫీడర్ ట్యాంక్ సోమవారం తెల్లవారుజామున ఒక్కసారిగా కుప్పకూలింది. కేరళలోని తమ్మనం అనే ప్రాంతంలో ఉన్న కేడబ్ల్యూఏ నీటి ట్యాంక్ కూలడంతో 1.38 కోట్ల లీటర్ల నీరు ఒక్కసారిగా జనావాసాలపై గుమ్మరించినట్లు పడిపోయింది. దీంతో అనేక ఇళ్లు వరదలో చిక్కుకున్నాయి. ఈ హఠాత్పరిణామంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నీరు ఉధృతంగా రావడంతో పలు ఇళ్ల పైభాగాలు కూలిపోయాయి. అనేక వాహనాలు నీటిలో కొట్టుకుపోయాయని అధికారులు పేర్కొన్నారు. తెల్లవారుజామున 2 గంటలకు కేడబ్ల్యూఏ ఫీడర్ పంప్ హౌస్‌లోని వాటర్ ట్యాంక్‌లో కొంతభాగం కూలిపోవడంతో ఈ సంఘటన జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న ఇళ్లల్లోకి భారీగా నీరు చేరడంతో అనేక ఎలక్ట్రిక్ పరికరాలు, ఫర్నిచర్ దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. సమీపంలోని ఆరోగ్య కేంద్రంలోకి నీరు చేరడంతో పెద్ద మొత్తంలో మందులు, వైద్య పరికరాలు పాడైనట్లు అధికారులు తెలిపారు. ఈ ట్యాంకును 50 ఏళ్ల క్రితం నిర్మించారని, దీనినుంచి కొచ్చి, త్రిపునితుర ప్రాంతాలకు నీరు సరఫరా అవుతుందని ఎర్నాకుళం ఎమ్మెల్యే వినోద్ వెల్లడించారు. వరద వల్ల ప్రభావితమైన ప్రజలకు నష్టపరిహారం చెల్లించాలని కేడబ్ల్యూఏను కోరారు. కొచ్చి, ఇతర ప్రాంతాలకు నీటి సరఫరా కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు కేడబ్ల్యూఏ అధికారులు తెలిపారు.



# ఉగ్ర కుట్రను ఛేదించిన జమ్మూకశ్మీర్ పోలీసులు

జమ్మూకశ్మీర్ పోలీసులు భారీ ఉగ్ర కుట్రను ఛేదించారు. ఇటీవల అనంతనాగ్‌లో డాక్టర్ ఆదిల్ అహ్మద్‌ను అరెస్టు చేశారు. ఆ సమయంలో అతడి లాకర్ నుంచి ఏకే-47 రైఫిల్ స్వాధీనం చేసుకొన్నారు. అతడిని విచారించగా లభించిన సమాచారం ఆధారంగా సోమవారం ఫరీదాబాద్ వద్ద భారీగా ఆయుధాలు, మందుగుండును స్వాధీనం చేసుకొన్నారు. వీటిల్లో ఏకంగా 300 కిలోల పేలుడు పదార్థాలు, ఒక అసాల్ట్ రైఫిల్, ఇతర రసాయనాలు తదితరాలు ఉన్నాయి. ఫరీదాబాద్‌కు చెందిన ముజాహిల్ షకీల్ అనే మరో డాక్టర్ వద్ద ఈ పేలుడు పదార్థాలు నిల్వ చేసినట్లు గుర్తించామన్నారు. దీంతో అతడిని కూడా అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. వీరిద్దరికీ ఉగ్రవాద మద్దతు సంస్థలతో సంబంధాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. వీరు దేశంలోని పలు ప్రాంతాల్లో ఉగ్రకుట్రలకు ప్రణాళికలు రచిస్తున్నట్లు దర్యాప్తులో తేలిందన్నారు. వీరికి సహకరిస్తున్న మరికొందరి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయన్నారు. స్వాధీనం చేసుకున్న ఆయుధాలపై ఉన్న సీరియల్ నంబర్ల ఆధారంగా



వాటిని గతంలో ఏదైనా ఉగ్ర ఘటనల్లో ఉపయోగించారా అనే విషయంపై ఫోరెన్సిక్ బృందాలు పరీక్షలు నిర్వహిస్తున్నాయి. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోందన్నారు. తొలుత ఫరీదాబాద్ నుంచి 300 కిలోలకు పైగా ఆర్డీఎక్స్ స్వాధీనం చేసుకొన్నట్లు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఆ తర్వాత ఫరీదాబాద్ సీపీ సతేందర్ కుమార్ స్పందిస్తూ, అది ఆర్డీఎక్స్ కాదని తీవ్రంగా మండే స్వభావం ఉన్న పదార్థాలని వెల్లడించారు.. వీటితోపాటు రిమోట్లు, టైమర్లను కూడా స్వాధీనం చేసుకొన్నట్లు వెల్లడించారు.

## భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం

### ఉగ్ర సంస్థకు మద్దతుగా డాక్టర్ పోస్టర్లు అంటించడంతో వెలుగులోకి..

జమ్మూకశ్మీర్‌కు చెందిన వైద్యుడు ఆదిల్ అహ్మద్, జైషే మహమ్మద్ ఉగ్రసంస్థకు మద్దతుగా పోస్టర్లు అంటిస్తుండడాన్ని నిఘా సంస్థలు గుర్తించాయి. సమాచారం అందుకున్న జమ్మూకశ్మీర్ పోలీసులు ఇటీవల అనంతనాగ్ మెడికల్ కాలేజీలో అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆస్పత్రికి అనుబంధంగా ఉన్న హాస్టల్‌లో సోదాలు జరపగా అతడి లాకర్లో నుంచి ఏకే-47 రైఫిల్ బయటపడింది. దీంతో ఆదిల్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# భారత్ సరిహద్దుల్లో 'ఉగ్ర' శిక్షణ

## - కుట్రలు పన్నుతున్న దాయాది పాక్



భారత్ చుట్టూ ఉగ్రవాదాన్ని విస్తరించేందుకు పాక్ కుట్రలు పన్నుతుందని భారత నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఇందుకోసం భారత సరిహద్దు దేశాలైన నేపాల్, బంగ్లాదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఉగ్ర నివాసాలు, ట్రైనింగ్ సెంటర్లను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. భారత్- బంగ్లాదేశ్, భారత్- నేపాల్ సరిహద్దులకు కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉగ్ర స్థావరాల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్టు భారత ఇంటెలిజెన్స్‌ను ఉటంకిస్తూ ఆంగ్ల పత్రికల్లో కథనాలు వెలువడుతున్నాయి. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఇవి మరింత వేగవంతమైనట్టు సమాచారం. ఉగ్రవాద శిక్షణ పొందేవారి కోసం బంగ్లా, నేపాల్లోని పలు ప్రాంతాల్లో కొత్త శిక్షణ శిబిరాలు, నివాస సముదాయాలు ఏర్పాటు చేస్తున్నట్టు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. బంగ్లా, నేపాల్ సమీపంలోని భారత్‌కు చెందిన రాష్ట్రాల్లో ఇటీవల ఉగ్రవాద సంస్థలకు చెందిన పలువురు కార్యకర్తలను అరెస్టు చేసిన అనంతరం చేపట్టిన దర్యాప్తులో ఈ విషయాలు గుర్తించినట్టు నిఘా వర్గాలు వెల్లడించాయి. దీంతో సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను పెంచినట్టు తెలిపాయి. పొరుగు దేశాల్లో విదేశీ నిధులతో ఏర్పాటవుతున్న పలు ప్రాజెక్టులపైన కూడా నిఘా ఉంచినట్టు పేర్కొన్నాయి.

ఉగ్ర సంస్థలు లష్కరే తయ్యిబా, జైషే మహమ్మద్ నేపాల్లో తమ సంస్థలను విస్తరించడానికి చర్యలు తీసుకుంటున్నట్టు నిఘా వర్గాలు వెల్లడించాయి. అల్-ఖైదా, ఐసిస్ గత ఐదు నెలలుగా బంగ్లాదేశ్‌లో తమ కార్యకలాపాలను విస్తరించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్టు తెలిపాయి. ఇందులో భాగంగా పాక్‌లోని పలు ప్రాంతాలనుంచి బంగ్లాకు, నేపాల్‌కు నిరంతరం వలసలు కొనసాగుతున్నట్టు పేర్కొన్నాయి. ఆయా దేశాల్లో ఉగ్రవాద శిబిరాల నిర్మాణాలకు, నిర్వహణకు కావాల్సిన నిధులను తుర్కియే అందిస్తున్నట్టు సమాచారం. ఢాకాలోని జమాత్-ఇ-ఇస్లామీ కార్యాలయం పునరుద్ధరణకు తుర్కియే నిఘా సంస్థ నిధులు సమకూర్చినట్టు భారత ఇంటెలిజెన్స్ వర్గాలు పేర్కొన్నాయి. దీంతో సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసినట్టు తెలిపాయి.

# వీడిన 'షట్ డౌన్' మేఘాలు!

**- డెమోక్రాట్ల అనుకూల ఓటుతో సమస్య పరిష్కారం**

**- 40రోజుల తరువాత.. తిరిగి ప్రభుత్వ కార్యకలాపాలు**




అమెరికాలో నెలకొన్న ప్రభుత్వ షట్‌డౌన్ మేఘాలు వీడిపోనున్నాయి. దీనికి అనుకూలంగా నేడు ఆ దేశ సెనెట్ ఓటింగ్ జరిగింది. కొందరు డెమోక్రాట్లు కూడా అనుకూలంగా ఓటు వేయడంతో 40 రోజులపాటు నిలిచిపోయిన ప్రభుత్వ కార్యకలాపాలు తిరిగి ప్రారంభం కానున్నాయి. అమెరికా ప్రభుత్వానికి నిధులు విడుదలకు సంబంధించిన బిల్లులపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కాంగ్రెస్‌కు మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో మొదలైన షట్‌డౌన్ ఆదివారంనాటికి 40వ రోజుకు చేరుకుంది. దేశవ్యాప్తంగా విమాన సేవలకు అంతరాయం కలగడంతో ఈ ప్రతిష్టంభనను తొలగించడానికి సెనెటర్లు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా షట్‌డౌన్ ముగించే దిశగా తొలిఅడుగు పడింది. ట్రంప్, రిపబ్లికన్లు ప్రతిపాదించిన ఓ డీల్‌కు కొందరు డెమోక్రాట్లు సానుకూలంగా స్పందించారు. చివరి నిమిషంలో టెక్సాస్ సెనెటర్ జాన్ కార్నిన్ ఓటుతో తీర్మానానికి అనుకూలంగా 60 ఓట్లు వచ్చాయి. సెనెట్లో రిపబ్లికన్ సభ్యుల సంఖ్య 53 కాగా.. డెమోక్రాట్ల సంఖ్య 45. ఇద్దరు స్వతంత్రులున్నారు. అక్కడ బిల్లు ఆమోదం పొందాలంటే 60 ఓట్లు రావాలి. ఇప్పుడు కనీసం ఎనిమిది మంది డెమోక్రాట్లు మద్దతు ఇచ్చారు. అమెరికాలో షట్‌డౌన్ మొదలైతే ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేం. 1981నుంచి అక్కడి ప్రభుత్వం 15సార్లు మూతపడింది. 2018-19 మధ్య దాదాపు 35 రోజులపాటు మూతపడగా.. అప్పటికి అదే సుదీర్ఘ షట్‌డౌన్. ట్రంప్ హయాంలో ప్రభుత్వ సేవలు నిలిచిపోవడం ఇది మూడోసారి. ఇప్పుడు తాజా షట్‌డౌన్‌కు తెరపడే దిశగా అడుగులు పడ్డాయి.

# మాల్దీవుల్లో హనిమాధూ..

**- భారత్ రుణసాయంతో అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు**

**- ప్రారంభోత్సవానికి హాజరైన కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు**



భారత్ అందించిన రుణ సహాయంతో మాల్దీవుల్లో హనిమాధూ అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించారు. దానిని ఆ దేశ అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు, భారత పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు సంయుక్తంగా ప్రారంభించారు. ప్రపంచంతో అనుసంధానం అయ్యేందుకు, దేశ శ్రేయస్సుకు ఇదొక గేట్ వే అని ముయిజ్జు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఇది ఒక ఎయిర్‌పోర్టు మాత్రమే కాదని, ఆర్థిక పరివర్తనకు ఒక చిహ్నమని అభివర్ణించారు. ఇది ఆర్థిక వ్యవస్థకు, సామాజిక అభివృద్ధికి దోహదపడుతుందని అశాభావం వ్యక్తంచేశారు. భారత ప్రభుత్వం అందించిన లైన్ ఆఫ్ క్రెడిట్ సహకారంతో మాల్దీవుల్లో ఈ ఎయిర్‌పోర్టు నిర్మితమైంది. ఆదివారం రాత్రి జరిగిన ప్రారంభ కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం తరపున రామ్మోహన్ నాయుడు హాజరయ్యారు. భారత్- మాల్దీవుల సంబంధాలు 60 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా.. రెండు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం అవుతున్నాయనేందుకు ఈ ఎయిర్‌పోర్టు ఒక చిహ్నమని ముయిజ్జు పేర్కొన్నారు. దీనిపై మాల్దీవుల్లోని భారత హైకమిషన్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. "పురోగతి, శ్రేయస్సుకు ఇదొక చిహ్నం. పొరుగు వారికి తొలి ప్రాధాన్యం. మహాసాగర్ విజన్‌లో భారతదేశ నిబద్ధతకు నిదర్శనం" అని రాసుకొచ్చింది. భారత్‌కు మాల్దీవులు అత్యంత విశ్వసనీయ దేశమని ప్రధాని మోదీ గతంలో పేర్కొన్నారు. పొరుగుకే తొలి ప్రాధాన్యం కింద ఆ దేశానికి ప్రముఖ స్థానం ఉందన్న ఆయన.. లైన్ ఆఫ్ క్రెడిట్ కింద ఆర్థికసాయం కొనసాగిస్తామన్నారు. భారత్- మాల్దీవుల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు కూడా జరుగుతున్నాయి.

# షాంఘై టు ఢిల్లీ..!

**మొదలైన విమాన సర్వీసులు**

**95శాతం ఆక్యుపెన్సీతో దిగిన తొలి విమానం**




చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్ సంస్థ ఆదివారం షాంఘై- దిల్లీ సర్వీసును 95శాతం ఆక్యుపెన్సీతో నడిపింది. ఐదేళ్ల విరామం తర్వాత భారత్‌కు నేరుగా విమాన సర్వీసులను నడుపుతున్న చైనా తొలి విమానయాన సంస్థగా ఇది నిలిచింది. ఎంయూ563 అనే విమానం.. 248మంది ప్రయాణికులతో షాంఘైలోని పుడాంగ్ అంతర్జాతీయ విమానాశ్రయంనుంచి బయల్దేరింది. భారత్‌కు చెందిన ఇండిగో సంస్థ సోమవారం నుంచి దిల్లీ- గువాంగ్ ఝౌకు విమాన సర్వీసులను నడపనుంది. షాంఘై- దిల్లీ మార్గం అత్యంత కీలకమైంది. తాజా విమాన సర్వీసువల్ల రెండు దేశాల మధ్య వాణిజ్య, ఆర్థిక, సాంస్కృతిక సంబంధ రాకపోకలు పెరుగుతాయని చైనా అధికారిక 'గ్లోబల్ టైమ్స్' పత్రిక పేర్కొంది. కొవిడ్-19 మహమ్మారి కారణంగా 2020లో రెండు దేశాల మధ్య విమాన సర్వీసులు నిలిచిపోయాయి. ఆ తర్వాత తూర్పు లద్దాఖ్‌లో ఉద్రిక్తతలవల్ల వీటి పునరుద్ధరణ సాధ్యం కాలేదు. గత నెల 26న రెండు దేశాల మధ్య విమాన రాకపోకలు తిరిగి ప్రారంభమయ్యాయి. నాడు కోల్‌కతా నుంచి బయల్దేరిన ఇండిగో విమానం గువాంగ్‌లో దిగింది.

# రాకెట్‌లాంటి యుద్ధ విమానం.. ఎక్స్-బ్యాట్

**- నిట్టనిలువునా టేకాఫ్, ల్యాండింగ్ దీని ప్రత్యేకత**

**- 'హైవ్‌మైండ్ ఏఐ' సాయంతో ప్రయాణం**

**- అమెరికన్ డిఫెన్స్ టెక్నాలజీ దిగ్గజం షీల్డ్ ఏఐ అద్భుత ఆవిష్కరణ**



వైమానికరంగ చరిత్రలో సరికొత్త అధ్యాయం మొదలైంది! చోదకుడు, రన్‌వేల అవసరం లేకుండా.. ఏఐ సాయంతో నిట్టనిలువునా రాకెట్‌లాగా గాల్లోకి లేచి లక్ష్యం దిశగా దూసుకుపోయే ఫైటర్‌జెట్‌ను అమెరికన్ డిఫెన్స్ టెక్నాలజీ దిగ్గజం షీల్డ్ ఏఐ అభివృద్ధి చేసింది. టేకాఫే కాదు.. ఈ విమానం ల్యాండింగ్ కూడా నిలువుగానే అవుతుంది. ప్రపంచంలోనే మొట్టమొదటి ఫుల్లీ అటానమస్ వర్టికల్ టేకాఫ్ అండ్ ల్యాండింగ్ (వీటీవోఎల్) యుద్ధవిమానం ఇది. షీల్డ్ ఏఐ సంస్థ ఈ విమానానికి 'ఎక్స్-బ్యాట్' అని పేరు పెట్టింది. ఈ విమానం తయారీలో ఆ సంస్థ తాను సొంతంగా అభివృద్ధి చేసుకున్న 'హైవ్‌మైండ్' అనే కృత్రిమ మేధ వ్యవస్థను ఉపయోగించింది. దీనివల్ల.. జీపీఎస్, ఇతర సమాచార వ్యవస్థలేవీ పనిచేయని చోటకూడా ఎక్స్-బ్యాట్లు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుని పనిచేయగలుగుతాయి. 2028నాటికి ఇది అందుబాటులోకి వస్తుందని అంచనా. ఈ విమానం భారత వాయుసేనకు అందుబాటులోకి వస్తే.. పొడుగాటి రన్‌వేలు ఉండని లద్దాఖ్, అరుణాచల్‌వంటి ఎత్తైన ప్రదేశాల్లో మిషన్లు చేపట్టడానికి ఎంతగానో ఉపకరిస్తాయని రక్షణ రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. షీల్డ్ ఏఐ భారతదేశ విభాగానికి ఎండీగా వ్యవహరిస్తున్న సర్జన్ షా కూడా ఈ మేరకు సంకేతాలిచ్చారు. ఈ విమానాలు భారత వాయుసేన అమ్ములపొదిలో చేరే అవకాశం ఉందని ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

# సమయం లేదు మిత్రమా..



ఈ నేపథ్యంలో ఫిట్‌నెస్ ప్రాముఖ్యాన్ని ఆటగాళ్లంతా అర్థం చేసుకుంటారనుకుంటున్నా..

ప్రతిష్టాత్మకమైన టీ20 వరల్డ్‌కప్‌-2026 దగ్గర పడుతున్న నేపథ్యంలో ఆటగాళ్లందరూ పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని జట్టు ప్రధాన కోచ్ గౌతం గంభీర్ అప్రమత్తం చేశాడు. టీ20 వరల్డ్‌కప్‌నకు ఇంకా మూడు నెలల సమయమే ఉంది. దీంతో టీమ్ ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ .. ఆటగాళ్లకు పలు కీలకమైన సూచనలు చేశాడు. ప్రపంచకప్ కోసం పూర్తిగా సన్నద్ధమవ్వాలని, ఫిట్‌నెస్ పరంగా కూడా సిద్ధంగా ఉండాలని సూచించాడు. అతడు మాట్లాడిన వీడియో క్లిప్‌ను బీసీసీఐ సోషల్ మీడియాలో పంచుకుంది. మా డ్రెస్సింగ్ రూం.. పారదర్శకంగా ఉంటుంది. మేం దాన్ని కొనసాగించాలనే లక్ష్యంతో ముందుకుసాగుతున్నాం. టీ20 వరల్డ్ కప్ కోసం మేం పూర్తిగా సన్నద్ధం కావాల్సిఉంది. మన చేతిలో ఇంకా మూడు నెలల సమయం మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో ఫిట్‌నెస్ ప్రాముఖ్యాన్ని ఆటగాళ్లంతా అర్థం చేసుకుంటారనుకుంటున్నా.. అని గంభీర్ తన అభిప్రాయాన్ని వెల్లడించాడు.

టీ20 వరల్డ్ కప్- 2026 భారత్, శ్రీలంకలో జరగనుంది. ఈ మ్యాచ్‌లు ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరగనున్నాయని సమాచారం. వీటికి భారత్‌లోని ముంబయి, ఢిల్లీ, చెన్నై, అహ్మదాబాద్, కోల్‌కతా వేదిక కానున్నాయి. పాకిస్థాన్ ఆడే మ్యాచ్‌లు మాత్రం శ్రీలంకలోని కొలంబో, క్యాండీ వేదికగా జరగనున్నాయి. పాకిస్థాన్ ఒకవేళ ఫైనల్‌కు చేరుకుంటే మాత్రం తుదిపోరు కొలంబోలో జరగనుంది. ఆ జట్టు మధ్యలోనే నిష్క్రమిస్తే తుదిపోరు అహ్మదాబాద్‌లో జరుగుతుంది. అయితే దీనికి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడాల్సిఉంది. ఈ మెగా టోర్నీకి ముందు టీమ్ ఇండియా.. దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్‌తో అయిదేసి టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. ఇవన్నీ భారత్‌లోనే జరగనున్నాయి.

# వాగ్దానాలు చేసి విస్మరిస్తారు.. బాధపడకండి

**- మహిళా ప్రపంచ కప్ విజేతలకు గవాస్కర్ సందేశం**



వన్‌డే వరల్డ్ కప్ సాధించిన సందర్భంగా వివిధ సంస్థలు ఇస్తామని ప్రకటించిన నగదు బహుమతులు లభించకపోతే నిరాశకు గురికావొద్దని భారత మహిళల జట్టు సభ్యులకు టీమ్ ఇండియా దిగ్గజ బ్యాటర్ సునీల్ గవాస్కర్ ఓ సందేశం పంపారు. ఉచిత ప్రచారం పొందడానికి అనేక బ్రాండ్లు, కొంతమంది వ్యక్తులు తప్పుడు ప్రకటనలు చేస్తారని గవాస్కర్ అన్నారు. 1983లో భారత పురుషుల జట్టు వరల్డ్ కప్ సాధించినప్పుడు తమకు ఇలాంటి అనుభవం ఎదురైందని గుర్తుచేసుకున్నారు. ఇటీవల జరిగిన మహిళల వన్డే ప్రపంచ కప్ ఫైనల్లో హర్మన్ ప్రీత్ సేన దక్షిణాఫ్రికాను ఓడించి విశ్వవిజేతగా నిలిచింది.

ఛాంపియన్ గా నిలిచిన టీమిండియాకు ఐసీసీ నుంచి దాదాపు రూ.40 కోట్ల ప్రైజ్ మనీ అందనుంది. బీసీసీఐ రూ.51 కోట్ల నగదు బహుమతి ప్రకటించింది. వన్డే ప్రపంచ కప్ గెలిచిన జట్టులో ఉన్న తమ రాష్ట్రాల క్రికెటర్లకు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా నగదు బహుమతి అందిస్తామని హామీ ఇచ్చాయి. జట్టులోని స్టార్ ఆటగాళ్లతో కొన్ని బ్రాండ్స్ స్పాన్సర్‌షిప్ ఒప్పందాలు చేసుకున్నాయి.

ఈ నేపథ్యంలో కొన్ని సంస్థలు వాగ్దానం చేసినట్లుగా నగదు బహుమతులు అందకపోతే నిరుత్సాహానికి గురికావొద్దని భారత మహిళల జట్టుకు గవాస్కర్ సూచించారు. విజేతలకు ప్రకటించిన నజరానాల గురించి వారు పెద్ద పెద్ద హెడింగ్‌లు పెడతారంతే. తమ ప్రచారం కోసం మీ పేరును వాడుకుంటారు. భారత్‌లో కొంతమంది. ప్రకటనదారులు, బ్రాండ్లు, వ్యక్తులు ఉచితంగా ప్రచారం పొందడానికి మిమ్మల్ని వాడుకుంటారు. జట్టును అభినందిస్తూ పూర్తి పేజీ ప్రకటనలు ఇస్తారు. హోర్డింగ్‌లు పెడతారు. 1983లో ప్రపంచ కప్ సాధించిన జట్టుకు కూడా చాలా వాగ్దానాలు చేశారు. అప్పట్లో మీడియాలో చాలా కవరేజ్ వచ్చింది. దాదాపుగా అవన్నీ ఎప్పుడూ కార్యరూపం దాల్చలేదు. ఈ విషయంలో మీడియాను నిందించలేం. ఎందుకంటే వారు ఈ సిగ్గులేని వ్యక్తులు తమను కూడా ఉపయోగించుకుంటున్నారని గ్రహించకుండా వారి ప్రకటనలను ప్రచారం చేస్తారు. కాబట్టి అమ్మాయిలారా ఈ సిగ్గులేని వారు తమను తాము ప్రమోట్ చేసుకోవడానికి మీ విజయాన్ని ఉపయోగించుకుంటున్నందుకు బాధపడకండి. ప్రపంచ కప్ సాధించిన మీకు మరోసారి హృదయపూర్వక అభినందనలు. దేశం మిమ్మల్ని చూసి గర్విస్తోంది. జై హింద్' అని గవాస్కర్ పేర్కొన్నారు.

కాగా మహిళల వరల్డ్ కప్‌లో భారత్ గెలవగానే గుజరాత్‌కు చెందిన ఓ వజ్రాల వ్యాపారి..మహిళా జట్టుకు డైమండ్ నెక్లెస్‌లు ఇస్తానని ప్రకటించాడు. మరో కార్ల కంపెనీ ఇంకా లాంచ్ చేయని వర్షన్‌ను విజేతలకు కానుకగా ఇస్తా మని చెప్పింది.ఈ నేపథ్యంలో గవాస్కర్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

# షమీ అంతర్జాతీయ కెరీర్ ముగిసినట్లేనా?



టీమిండియా సీనియర్ పేసర్ మొహమ్మద్ షమీ అంతర్జాతీయ కెరీర్‌కు శుభం కార్డు పడినట్లే అనకోవాల్సి వస్తోంది. షమీ పేరు గత కొన్ని రోజులుగా వార్తల్లో నిలుస్తోంది. టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా వన్డే జట్టును ప్రకటించే సమయంలో చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ చేసిన వ్యాఖ్యలు.. అందుకు షమీ ఘాటుగా కౌంటర్ ఇవ్వడమే ఇందుకు కారణం. షమీ ఫిట్నెస్ గురించి అప్డేట్ లేదని అగార్కర్ తెలపగా.. రంజీలు ఆడే తాను వన్డేలు ఆడలేనా? అంటూ షమీ గట్టిగానే బదులిచ్చాడు. తాను పూర్తి ఫిట్‌గా ఉన్నానని.. అయితే, జట్టు ఎంపిక సమయంలో సెలక్టర్లు ఎవరూ తనను సంప్రదించలేదని షమీ కుండబద్దలు కొట్టాడు.

దీనిపై అగార్కర్ స్పందిస్తూ దులిస్తూ.. షమీ ఫిట్‌గా లేనందువల్లే అతడిని ఆసీస్ టూర్‌కు ఎంపిక చేయలేదని పునరుద్ఘాటించాడు. ఈ క్రమంలో బెంగాల్ తరఫున రంజీ ట్రోఫీ తాజా సీజన్లో ఒకే మ్యాచ్‌లో ఎనిమిది వికెట్లు కూల్చిన బంతితోనే షమీ బదులిచ్చాడు. ఈ క్రమంలో సౌతాఫ్రికాతో నవంబరులో సొంతగడ్డపై టెస్టు సిరీస్‌కు షమీని ఎంపిక చేస్తారనే విశ్లేషణలు రాగా.. మరోసారి సెలక్టర్లు అతడికి మొండిచేయి చూపారు.

ఈ నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సీనియర్ అధికారి ఒకరు షమీ గురించి తాజాగా సంచలన విషయాలు వెల్లడించారు. ఇంగ్లండ్ పర్యటనకు రావాల్సిందిగా షమీని సెలక్టర్లు కోరినా.. అతడు మాత్రం రాలేనని చెప్పాడంటూ ఆరోపించారు. ఈ మేరకు ఒక వార్తాసంస్థతో మాట్లాడుతూ.. జాతీయ జట్టు సెలక్టర్లు.. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సుకు చెందిన సహాయక సిబ్బంది. చాలాసార్లు షమీ ఫిట్‌నెస్ చెక్ చేయాలని ఫోన్ చేశారు. ఇంగ్లండ్‌లో జస్‌ప్రీత్ బుమ్రాకు పనిభారం తగ్గించేందుకు షమీ సేవలను ఉపయోగించుకోవాలని ఆలోచించారు. ఫిట్‌నెస్ పరీక్ష కోసం ఎన్ని సార్లు ఫోన్ చేసినా షమీ స్పందించలేదు. ఇంగ్లండ్ పిచ్ ల పరిస్థితులకు తగ్గట్లుగా బౌలింగ్ చేయగల సత్తా ఉన్న షమీ వంటి బౌలర్‌ను ఎవరు మాత్రం ఎందుకు కాదనుకుంటారు. సెలక్టర్లు ఎవరూ సంప్రదించలేదంటూ షమీ గురించి వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని సదరు అధికారి పేర్కొన్నారు. చివరగా ఈ ఏడాది మార్చిలో జరిగిన ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 టోర్నీలో ఆడిన షమీ తొమ్మిది వికెట్లు తీశాడు. ఆ తర్వాత ఇంత వరకు మళ్లీ జాతీయ జట్టుకు ఆడలేదు. ఇలాంటి తరుణంలో ఇప్పటికే టీ 20లు, టెస్ట్‌లకు దూరం పెట్టిన 35 ఏళ్ల షమీకి ఇకపై వన్డేలలోనైనా అవకాశం ఇవ్వడం దాదాపు అసాధ్యమని ప్రస్తుత పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. ఫలితంగా షమీ అంతర్జాతీయ కెరీర్ ఇక ముగిసినట్లేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## జడేజాను చెన్నై వదులుకోకూడదు..



ఈ సారి ఐపీఎల్‌లో రవీంద్ర జడేజాను చెన్నై సూపర్ కింగ్స్ తప్పకుండా రిటైన్ చేసుకోవాలని సీఎస్‌కే మాజీ ఆటగాడు, టీమిండియా మాజీ క్రికెటర్ సురేష్ రైనా అభిప్రాయపడ్డాడు. రవీంద్ర జడేజా.. రాజస్థాన్ రాయల్స్ (ఆర్‌ఆర్)కు వెళతాడు, అటు నుంచి సంజుశాంసన్.. చెన్నై సూపర్ కింగ్స్‌కు వస్తాడు అనే వార్తలు వివవస్తున్న వేళ.. సురేష్ రైనా చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇవి సీఎస్కే అభిమానుల్లో చర్చనీయాంశంగా మారాయి. ఐపీఎల్ లోని 10 ఫ్రాంచైజీలు తమ ఆటగాళ్ల రిటైన్ జాబితాను నవంబర్ 15లోగా ప్రకటించాల్సి ఉంది.

ఈ నేపథ్యంలో సీఎస్‌కే మాజీ బ్యాటర్, మిస్టర్ ఐపీఎల్ సురేష్ రైనా కీలక వ్యాఖ్యలు చేశాడు. సీఎస్కే కచ్చితంగా జడేజాను తమతో పాటు అట్టిపెట్టుకోవాలని రైనా సూచించాడు. జడేజా ఐపీఎల్-2011 సీజన్ నుంచి సీఎస్కే జట్టులో కొనసాగుతున్నాడు. ఐపీఎల్-2023 సీజన్ విజేతగా సీఎస్కే నిలవడంలో అతడిది కీలక పాత్ర. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ఇన్నింగ్స్ ఆడి జట్టుకు ఐదో టైటిల్‌ను అందించాడు. అంతకుముందు 2019, 2017 సీజన్లో సీఎస్‌కే ఛాంపియన్ గా నిలవడంలో జడేజా తన వంతు పాత్ర పోషించాడు. అటువంటి ప్లేయర్‌ను వదులుకోవడానికి సీఎస్ కే సిద్ధమైందంటే ఎవరూ నమ్మలేకపోతున్నారు. రవీంద్ర జడేజాను సీఎస్ కే రిటైన్ చేసుకోవాలి. గత కొన్ని సీజన్లగా సీఎస్‌కేకు ఎన్నో విజయాలను అందించాడు. జడేజా జట్టులో కచ్చితంగా ఉండాలి అని రైనా పేర్కొన్నాడు. అదేవిధంగా సీఎస్కే జట్టులో చేయాల్సిన మార్పులు కూడా అతడు సూచించాడు. డెవాన్ కాన్వేను చెన్నై జట్టు నుంచి విడుదల చేయాలి. సీఎస్కే కచ్చితంగా మినీ వేలంలో ఒక లోకల్ ఓపెనర్ కొనుగోలు చేసుకోవాలి. ఇక విజయ్ శంకర్, దీపక్ హుడాను కూడా రిలీజ్ చేయాలి. వీరిద్దరికి ఇప్పటికే చాలా అవకాశాలు లభించాయి. కానీ వాటిని వారు అందిపుచ్చుకోలేకపోయారు. ఈసారి కొత్త ఆటగాళ్లకు అవకాశమివ్వాలన్నాడు,

ఎంఎస్ ధోని ఐపీఎల్ 2026 సీజన్‌లో ఆడతాడని చెన్నైసూపర్ కింగ్స్ సీఈఓ కాశీ విశ్వనాథన్ ఇటీవలే ధ్రువీకరించిన విషయం తెలిసిందే. దీంతో ధోనీ రానున్న ఐపీఎల్లో ఆడతాడా.. లేదా అనే చర్చకు తెరపడింది. 44 ఏళ్ల ధోనీ ఈ టోర్నీలో అతి పెద్ద వయసున్న ఆటగాడిగా కొనసాగుతున్నాడు. అలాగే గత సీజన్లో.. 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును గెలుచుకున్న అత్యంత పెద్ద వయస్కుడిగా కూడా రికార్డు నెలకొల్పిన విషయం తెలిసిందే.

**భారత మహిళా క్రికెట్ జట్టుకు..**

## తొలిసారి విదేశీ ఎస్ అండ్ సీ కోచ్

మహిళల సీనియర్ క్రికెట్ జట్టుకు స్ట్రెంగ్త్ అండ్ కండిషనింగ్ (ఎస్ అండ్ సీ) కోచ్‌గా తొలిసారి విదేశీయుడిని బీసీసీఐ నియమించబోతున్నట్లు తెలిసింది. ఈ విషయంలో బీసీసీఐ చారిత్రక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం ప్రస్తుతం బంగ్లాదేశ్ పురుషుల జట్టుకు ఎస్ అండ్ సీ కోచ్‌గా వ్యవహరిస్తున్న నాథన్ కైలీతో బీసీసీఐ చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఇవి ఫలిస్తే భారత మహిళల క్రికెట్ జట్టు చరిత్రలో తొలిసారి ఓ విదేశీ వ్యక్తి ఎస్ అండ్ సీ కోచ్‌గా ఎంపికైనట్లవుతుంది. ఇప్పటివరకు బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు చెందిన వారు మాత్రమే మహిళల జట్టుకు ఎస్ అండ్ సీ కోచ్‌లుగా పనిచేశారు.

ప్రస్తుతం భారత మహిళల జట్టుకు అల్ హర్షా స్ట్రెంగ్త్ అండ్ కండిషనింగ్ కోచ్‌గా ఉన్నారు. గత కొన్నేళ్లుగా ఆయన అద్భుతంగా పనిచేస్తున్నారు. కానీ త్వరలో ఆయనికి కొత్త బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. హర్షా స్థానాన్ని కైలీ భర్తీ చేస్తాడని బీసీసీఐకి చెందిన ఓ కీలక వ్యక్తి సమాచారం ఇచ్చారు.


జట్టు ఆటగాళ్లలో శారీరక సామర్థ్యం, ఫిట్నెస్, గాయాల నివారణ, మానసిక స్థైర్యం వంటి అంశాలను ఎస్ అండ్ సీ కోచ్‌లె పర్యవేక్షిస్తారు. జట్టులోని ప్రతి ఆటగాడికి ఎవరికి తగ్గ ప్రణాళికలు వారికి రూపొందిస్తుంటారు. భారత పురుషుల జట్టుకు ఇటీవలే దక్షిణాఫ్రికాకు చెందిన అడ్రియన్ లె రూక్స్‌ను స్ట్రెంగ్త్ అండ్ కండిషనింగ్ కోచ్ గా నియమించారు.

# నా కల తీరింది!




"'నాటు నాటు' పాట ఆస్కార్ గెలవడం మనందరికీ గర్వకారణమ"న్నారు ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్. 'బాహుబలి', 'పుష్ప', 'ఆర్ఆర్ఆర్' చిత్రాలతో తెలుగు సినిమా -ప్రపంచాన్ని ఆకట్టుకుందని కొనియాడారు. శనివారం రాత్రి రామోజీ ఫిల్మ్ సిటీ వేదికగా హైదరాబాద్ టాకీస్ నిర్వహించిన మ్యూజిక్ లైవ్ షోతో సినీ సంగీత ప్రియుల్ని ఉర్రూతలూగించారు. 'యువ' సినిమాలోని "జనగణమన" పాటతో ఆరంభమైన సంగీత విభావరి.. 'రంగ్ దే బసంతి', 'ఫనా', 'దిల్ సే', 'రోజా', 'ప్రేమదేశం', 'ఏ మాయ చేశావే' తదితర చిత్రాల్లోని ఎవర్‌గ్రీన్ హిట్ గీతాలతో ఆద్యంతం హుషారుగా సాగింది. 'పెద్ది' ప్రచారంలో భాగంగా రామ్‌చరణ్, జాన్వీకపూర్, దర్శకుడు బుచ్చిబాబు సందడి చేయడం.. సినిమాలోని 'చికిరి చికిరి' పాటను రెహమాన్ తనయుడు అమీన్ స్వయంగా ఆలపించడం ఆకర్షణ. ఈ సందర్భంగా రామ్‌చరణ్ మాట్లాడుతూ.. రెహమాన్ సంగీతంలో భాగమవ్వాలనేది నా చిన్ననాటి కల. అది 'పెద్ది'తో నెరవేరినందుకు ఆనందంగా ఉందన్నారు. వేడుకలో రెహమాన్ తెలుగు సంగీతంపట్ల తన గౌరవాన్ని చాటుకున్నారు. తన సంగీత ప్రయాణం తెలుగుతోనే మొదలైందని చెబుతూ.. తొలినాళ్లలో ఏవీఎం స్టూడియోస్‌లో ఇళయరాజా, ఎంఎస్ విశ్వనాథన్‌లాంటి సంగీత దిగ్గజాలతో కలిసి పనిచేసిన రోజుల్ని గుర్తు చేసుకున్నారు. ఈ వేడుకలో ఆయన తొలిసారి ఓ పంజాబీ భంగ్రా పాటను ఆలపించి అందర్నీ ఆశ్చర్యపరిచారు. ఈ సంగీత విభావరిలో ఎవెలిన్ సోటో, శ్వేతామోహన్, రక్షిత సురేశ్, నితీష్, ఆదిత్య, రంజిత్ బరోట్, అలీఫ్ హమ్దన్ తదితరులు రెహమాన్‌తో కలిసి తమ ప్రదర్శనలతో అలరించారు.

## రవితేజ కొత్త ప్రాజెక్టు గ్లింప్స్



ఇటీవల 'మాస్ జాతర'తో ప్రేక్షకులను పలకరించిన రవితేజ.. ప్రస్తుతం మరో సినిమాతో బిజీ అయ్యారు. ఆయన హీరోగా దర్శకుడు కిశోర్ తిరుమల ఆర్‌టి76 వర్కింగ్ టైటిల్‌తో ఓ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఆ మూవీ పేరును చిత్ర బృందం అధికారికంగా ప్రకటిస్తూ తాజాగా గ్లింప్స్ విడుదల చేసింది. ఈ సినిమా పేరు.. భర్త మహాశయులకు విజ్ఞప్తి, ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతి హీరోయిన్లు. 2026 సంక్రాంతికి ఈ సినిమా విడుదల కానుంది.

## శర్వాకు లైన్ సెట్టైనట్టే!



దర్శకుడు శ్రీను వైట్ల -హీరో శర్వానంద్ కాంబినేషన్‌లో సినిమా రాబోతుందన్న వార్తలు వస్తున్నాయి. గోపీచంద్ హీరోగా శ్రీను వైట్ల దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ కామెడీ 'విశ్వం' యావరేజ్‌గా నిలిచింది. దీంతో ఎలాగైనా మళ్లీ టాలీవుడ్‌లో బిజీ అయ్యేందుకు శ్రీనువైట్ల కష్టపడుతున్నాడట. ఈ క్రమంలోనే శర్వాకి చెప్పిన కథ గురించి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ బయటికొచ్చింది. తెలియని వయసులో ఆవేశంలో చేసిన ఓ పని కారణంగా హీరో లైఫ్‌లో జరిగే డ్రామాయే స్టోరీ ప్లాట్‌లైన్ అంటున్నారు. అలాగే, హీరో జీవితంలో చోటుచేసుకునే సంఘటనలు సైతం కామెడీగా సాగుతాయని.. సినిమాలో లవ్ ట్రాక్ ఫుల్ ఎంటర్‌టైన్‌గా ఉంటుందని అంటున్నారు. శర్వానంద్‌కి ఈ కథ బాగా నచ్చిందట. ఈ ఏడాది చివరిలో వీరిద్దరి కలయికలో సినిమా మొదలు కావొచ్చన్న టాక్ ఉంది. ఈ సినిమాలో మరో సీనియర్ హీరో కూడా కనిపిస్తాడని సమాచారం. మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మించనుంది.

## రివాల్వర్ రీటాగా కీర్తి




కీర్తి సురేష్ కొంతకాలంగా సరైన హిట్ కోసం చూస్తోంది. ఇటీవల తెలుగు, తమిళ్, హిందీ.. ఇంకా డైరెక్ట్ ఓటీటీలో వచ్చిన సినిమాలూ ఆమెకు బ్రేక్‌నివ్వలేదు. ఇక తననుంచి రాబోతున్న మరో చిత్రమే "రివాల్వర్ రీటా". దర్శకుడు జేకే చంద్రు తెరకెక్కించిన సినిమా ఎపుడో రిలీజ్ కావాల్సివున్నా.. మధ్యలో కొన్ని డేట్స్ ఫిక్స్ చేసుకునీ వాయిదా పడింది. ఫైనల్‌గా -నవంబర్ 28న థియేటర్స్‌లో సందడి చేసేందుకు సిద్ధమైంది. సినిమాకి సియన్ రోల్డన్ సంగీతం సమకూర్చగా.. ఫ్యాషన్ స్టూడియోస్ నిర్మించింది.

## టీజర్‌కు సన్నద్ధమైన మోగ్లీ



టాలీవుడ్‌లో తెరకెక్కుతున్న చిత్రాల్లో దర్శకుడు సందీప్ రాజ్ తెరకెక్కిస్తున్న 'మోగ్లీ' ఒకటి. ఈ సినిమాను ఫారెస్ట్ అడ్వెంచర్ చిత్రంగా మేకర్స్ రూపొందిస్తున్నారు. ఇక ఇందులోని రొమాంటిక్ ట్రీట్‌మెంట్ కూడా ప్రేక్షకులను కట్టిపడేయడం ఖాయమని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ సినిమానుంచి మేకర్స్ తాజాగా ఓ సాలిడ్ అప్డేట్ ఇచ్చారు. మోగ్లీ చిత్ర టీజర్‌ను రిలీజ్ చేయబోతున్నట్లు.. నవంబర్ 12న టీజర్ రానుందని ప్రకటించారు. దీనికి సంబంధించి ఓ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. సినిమాలో రోషన్ కనకాల హీరోగా తనదైన పెర్ఫార్మెన్స్‌తో దుమ్ములేపేందుకు రెడీ అవుతున్నాడు. సాక్షి మదోల్కర్ హీరోయిన్‌గా నటిస్తున్న సినిమాలో బండి సరోజ్ కుమార్ విలన్ పాత్రలో నటిస్తున్నాడు. కాల భైరవ సంగీతం అందిస్తున్న సినిమాను డిసెంబర్ 12న గ్రాండ్ రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు.

## ఒటీటీకి వస్తోన్న తెలుసుకదా!



సిద్దు జొన్నలగడ్డ నటించిన రీసెంట్ మూవీ 'తెలుసు కదా'. తాజాగా ఈ చిత్రం ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. ఈ రొమాంటిక్ డ్రామా తెలుగు వెర్షన్ నవంబర్ 14 నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. అయితే, ఇతర భాషా వెర్షన్‌లు తర్వాత విడుదలయ్యే అవకాశముంది. ఈ సినిమాను నీరజ కోన డైరెక్ట్ చేయగా.. సినిమాలోని కంటెంట్‌కు ప్రేక్షకులనుంచి మిక్సిడ్ రెస్పాన్స్ దక్కింది. సినిమాలో రాశి ఖన్నా, శ్రీనిధిశెట్టి హీరోయిన్లుగా నటించారు. సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ప్రొడ్యూస్ చేసింది. దీపావళి పండుగ బరిలో ఇతర సినిమాలతో పోటీగా చిత్రం రావడం కొంతవరకు సినిమాకు ఎఫెక్ట్ అయింది. దీంతో ఈ సినిమా టోటల్ రన్‌లో మిగతా చిత్రాలతో వెనుకబడింది. మొత్తానికి థియేటర్స్‌లో ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఆడలేదు. మరి ఇప్పుడు ఓటీటీలో ఏ రేంజ్ హిట్‌ను సాధిస్తోందో చూడాలి.

## ఈవెంట్‌కు.. ప్రియాంక ఇన్విటేషన్



రామోజీ ఫిల్మ్ సిటీ వేదికగా 'ఎస్ఎస్ఎంబీ 29' ఈవెంట్‌ను భారీస్థాయిలో నిర్వహించనున్న సంగతి తెలిసిందే. శనివారం సాయంత్రం వేడుక ప్రారంభం కానున్న నేపథ్యంలో.. ప్రియాంకా చోప్రా ఆ వివరాలను వీడియో ద్వారా అభిమానులతో పంచుకున్నారు. 'నేనెందుకు ఎప్పుడూ హైదరాబాద్‌లో ఉంటున్నానో నవంబరు 15న తెలుస్తుంది. మాతో జాయిన్ అవ్వండి. ఈవెంట్ ఓటీటీ 'జియో హాట్ స్టార్' (భారత్‌లో) స్ట్రీమింగ్ అవుతుంది" అని తెలిపారు. మహేశ్ బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కిస్తున్న భారీ చిత్రంలో ప్రియాంక కీలక పాత్ర పోషిస్తున్నారు. వేడుకలో టైటిల్ని ప్రకటిస్తూ గ్లింప్స్ విడుదల చేయనున్నారని సమాచారం.

ఇదిలావుంటే -ఈ 'గ్లోబ్ ట్రాటర్' చిత్రం కోసం ప్రేక్షకులు ఎంత ఆసక్తిగా ఉన్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ సినిమాకు సంబంధించిన బిగ్ అనౌన్స్‌మెంట్ నవంబర్ 15న ఉండనుండటంతో.. ఈ లోగానే సినిమా నుంచి సర్‌ప్రైజ్ ట్రీట్ ఇచ్చారు మేకర్స్. ఫస్ట్ సౌండ్ ఆఫ్ గ్లోబ్‌ట్రాటర్ అంటూ ఓ పాట సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఈ పాటకు చైతన్య ప్రసాద్ లిరిక్స్ అందించగా కీరవాణి బాణీలు అందించారు. ఇక శ్రుతి హాసన్ ఈ పాట పాడినట్టు తెలుస్తోంది. ఈ పాటలో హీరో పాత్రను ఎలివేట్ చేస్తూ సాగే లిరిక్స్ అదిరిపోయాయి. ఈ సినిమాలో పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్ పాత్రలో నటిస్తున్నాడు. కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ సినిమా ఎలాంటి వండర్స్ చేయనుందో చూడాలి.

## నాకు ఆ రెండూ ఇష్టమే



*హీరోయిన్ కంగనా రనౌత్ సోషల్ మీడియాలో ఎప్పుడూ ఫ్యాన్స్‌తో టచ్‌లో ఉంటారు. ఇదే క్రమంలో తాజాగా కంగనా రనౌత్ తన ఫాలోవర్స్‌తో ముచ్చటిస్తూ.. కొన్ని ప్రశ్నలకు ఆసక్తికర సమాధానమిచ్చారు. ఓ నెటిజన్ కంగనా రనౌత్‌ను ప్రశ్నిస్తూ.. 'మీకు రాజకీయాలు ఇష్టమా? లేక, సినిమాలు ఇష్టమా?' అని అడిగారు. ఈ ప్రశ్నకు కంగనా రనౌత్ సమాధానమిస్తూ.. 'మనకు ఒకటే నచ్చాలని లేదు కదా. కాలం మారేకొద్దీ ఇష్టాలు మారతాయి. ప్రతి కొత్త విషయం మనకు ఓ పాఠం నేర్పుతుంది. నాకు రెండు ఇష్టమే' అని కంగనా తెలిపింది. మరో నెటిజన్ ప్రస్తుతం మీరు చేస్తున్న తదుపరి ప్రాజెక్ట్ ఏంటి? అని అడిగినపుడు.. 'ఓ' కథపై వర్క్ జరుగుతుంది. వచ్చే ఏడాదిలో ఆ సినిమా షూటింగ్ ప్రారంభమవుతుంది' అని కంగనా క్లారిటీ ఇచ్చారు. పెళ్లిపై మీ అభిప్రాయం ఏమిటి? అన్న ప్రశ్నకు 'నా పెళ్లిపై ఇప్పటికే ఎన్నో వార్తలు రాశారు. వాటిల్లో ఒక్కటీ నిజం లేదు. పెళ్లి, పిల్లలు అనేవి నాకు సూట్ కావు' అంటూ కంగనా రనౌత్ మరోసారి స్పష్టం చేశారు.*